నవశక్తి

Vol. 1, no. 46

(Nov. 23, 1938)

బెజవాడ, 1938

Navaśakti

Vol. 1, no. 46

(Nov. 23, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

జయప్రదమైన బొంబాయి సమ్మె

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రిక

సంపాదకవర్గం: మద్దూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు), కంభంపాటి సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, తుమ్మల వెంకట రామయ్య.

సంపుటం 1 } బుధవారము 23—11—38 బెజవాడ {సంచిక 46



నవంబర్ 7 వ తేదీన రష్యాలో లెనిన్ మ్యూజియం వద్ద జరిగిన ప్రజా ప్రదర్శనం.

నవశక్తి

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3—0—0
అర్ధ సంవత్సర చందా	1—10—0
విడిప్రతి	0—1—0

* * *

చందాదారులను చేర్పించాలి:

నవంబరులో ఈ క్రింది విధంగా చేర్పించాలని క్రొత్తగా మరో లిస్టు ఇచ్చినాం. ఈ "కోటా"ను పూర్తి అయేటట్లు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజా సామ్యము పని చేస్తారని ఆశిస్తున్నాం.

ముఖ్యంగా పార్టీ సభ్యులు తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తిచేస్తారని నమ్ముతున్నాం.

నవంబరు నెల రెండు వారాలలో	కోటా	చేర్పించినది.
విశాఖపట్టణం	7	0
తూ. గోదావరి	30	1
ప. గోదావరి	50	4
కృష్ణా జిల్లా	50	25
గుంటూరు	30	13
నెల్లూరు	20	2
రాయలసీమ	8	2
[illegible] జిల్లాలు	5	3
	200	50

7 రూపాయలకు

కథలు — కావ్యములు — కళలు

★ నవలలు — నాటకములు ★

రాజకీయములు (జాతీయ అంతర్జాతీయ)

విజ్ఞాన విషయములు — నానాదేశ చరిత్రలు — వింతలు విశేషములు — గురించిన పుస్తకములు నెల 1 కి రెండుగాని, రెండు నెలలకు నాలుగుగాని ప్రకటింపబడును.

అన్ని గ్రంథములు ఆధునికములే!

సమ్యూత్వాప్లన్స ★ పోస్టుబాక్సు 351 ★ మద్రాసు

పుస్తకములు 24

ప్రొఫెసర్సు అశోక అండ్ మైలేజు

అశోక:—ప్రాచ్యపాశ్చాత్య మహానుభావులచే నిర్ణయ చేయబడిన ఈ ఔషధము స్త్రీలకు గలుగు సర్వవ్యాధులను నిర్మూలింప జేయుటయేగాక వంధ్యలను సంతానవతులుగ జేయుటలో ప్రసిద్ధి చెందినది. సీసా రు 2—1—0.

మైలేజు:—శక్తి ఉడిగిపోయిన లోపలి మూల వ్యాధులు పైనను మా మైలేజు పంపి కుదుర్చగలదు 20 రోజులకు సరిపోవు మందు పైపూతకు మాత్ర కలిసి రు 2—8—0.

ఆయుర్వేద కుటీరము, గుంటూరు.

చదువ వలసిన హిందీ వార పత్రికలు

నయా హిందూస్థాన్ జీరో రోడ్డు, అల్లాహాబాదు. సం॥ చందా 2—0—0.

జనతా బంకీపూరు, పాట్నా. సం॥ చందా రు 3—0—0.

హెచ్చరిక

నేటి మా తండ్రి గారగు కాలేమర్తి లక్ష్మీ నరసింహాంగారు రచియించిన పుస్తకములను గురించి, నాకును, మా తల్లిగారికిన్ని జరిగిన వ్యాజ్యములో గుంటూరు జిల్లా కోర్టు వారు O.S నెంబరు ... ది 1-10-38 న. ఇచ్చియున్న తీర్పు ప్రకారం పై పుస్తకముల భాగమును అమ్ముకొనుటకు హక్కు కలిగియున్నాను. ఇతర పుస్తకములు కావలసినవారు నా పేరు తెలిపి జాబు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ఇట్లు:—

కాలేమర్తి నాగభూషణరావు.
అరండల్ పేట, గుంటూరు.

ఉమామహేశ్వర ఫార్మసీ

గుంటూరు

1. పసుపు మకరధ్వజం తులం రు. 40/-
2. సిద్ధ మకరధ్వజం .. రు. 40/-
3. షడ్గుణ బలిజారిత మకరధ్వజం .. రు. 10/-
4. అభ్రక భస్మం 100 పుటం రు. 5/-
5. రాయల్ కస్తూరి బిళ్ళలు 50 కి రు 0-8-0
6. వంగభస్మము రాంపాలము బిళ్ళలు 25 కి రు 1-4-0

ప్రొప్రయిటరు

యం. ఆహోబయ్య అయ్యవారు.

లక్ష్మీ ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్టణము.

కార్మికులకు, కర్షకులకు సులభముగా నుండు భీమా ప్రణాళికలు గలవు

1. రు 50 లు మొదలు, రు 500 లు వరకు భీమాచేయుటకు వీలగునట్లు, ప్రావిడెంటు ఇన్సూరెన్సు ప్రణాళికలు గలవు.
2. వైద్య పరీక్షతోను, లేకుండగను, భీమాచేయుట కవకాశము కల్పించబడినది.
3. ఏజంట్లకు సంతృప్తికరమైన కమీషను పద్ధతులు గలవు.

ప్రావిడెంటు శాఖలో
రు 250 లకు
నెలసరి ప్రీమియము రు 1—0—0మాత్రమే.
వైద్యపరీక్ష లేదు.

కమీషను పద్ధతి మీదగాని, జీతముమీదగాని పనిచేయుటకు అన్ని ప్రాంతములకు ఏజంట్లు ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు—మేనేజింగు డైరెక్టరు మే కంపెనీకి వ్రాయుడు.

ఆంధ్రవాణికొక అపూర్వాలంకారము.

శ్రీ భక్తత్యాగరాజ

రచయిత:—బాలకవి దేవరకొండ చిన్ని కృష్ణశర్మ.

పెదపాడు శ్రీ రామకృష్ణ జితేంద్రనాథ గ్రంథాలయము వారి ప్రథమ పుష్పము. ఉత్తమోత్తమ నాటకరాజము. రచన సమాప్తమయి కొంతకాలమునుపే మదరాసు హార్చిన్సు రికార్డింగు కంపెనీ వారిచే నాకర్షింపబడి సెట్ తీయబడిన రసవత్తర కావ్యము. జగమెరిగిన బ్రాహ్మణునకు జందెమేల యన్నట్లు విఖ్యాత గాయకుడు కవిశ్రేష్ఠుడునగు శ్రీ త్యాగరాజ స్వామివారి నెఱుక సేయవలసిన యగత్యములేదు. ప్రదర్శన యోగ్యమని నటకవతంసుల చేతను ఉత్తమ కావ్యమని పండిత ప్రకాండులచేతను గొనియాడబడిన మహత్తర దృశ్య ప్రబంధము. కొలది ప్రతులు మిగులుచున్నవి. వెల 0—12—0 మాత్రమే. కాగితపు సొగసు అందమైన చిత్రములు. స్వల్ప వ్యయమునకే అమూల్య ఫలము. అలసించిన లభింపదు. వర్తకులకు రేట్లు ప్రత్యేకము.

వివరములకు:—

మేనేజరు శ్రీ రామకృష్ణ జితేంద్రనాథ గ్రంథాలయము,
పెదపాడు (Via.) నూజివీడు.
ఏలూరు తాలూకా పశ్చిమ గోదావరి జిల్లా.

ఏ శాసనాలైనా ఇచ్చే గ్యారంటీకన్న ఎక్కువ నమ్మకమైన భీమా కావాలంటే, మదరాసు ప్రభుత్వ ట్రస్టీతో, ట్రస్టీ అరేంజ్మెంటున్న యునైటెడ్ ఇండియా లో భీమాచేయండి.

యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ

లిమిటెడ్
[1906 లో స్థాపితము]

హెడ్ ఆఫీసు, మద్రాసు.

మన రాజకీయాలు

రాజకీయ ఖైదీలు.
దీనికికూడా ప్రెస్ ఆక్టే!
మహాత్ముడు: పఠాన్ నాయకుడు.
ఈజిప్టులో జవహర్లాల్.

రాజకీయ ఖైదీల సమస్య విషమించు తున్నది

దీనికికూడా ప్రెస్ ఆక్టే!

బెజవాడనుంచి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ తరఫున వారానికొకసారి **News-letter** (వార్తా లేఖ) అనే శీర్షికతో 10 లేక 15 ప్రతులు ఇతర రాష్ట్రాలకు పంపబడుతున్నాయి. ఆ. భా. కాం. సోషలిస్టు పార్టీకి, రాష్ట్ర పార్టీ శాఖలకు ఆంధ్ర దేశములో జరిగే ప్రజా ఉద్యమాలను గురించి వివరంగా తెలియజేస్తూ ఒక రిపోర్టుగా వ్రాయబడి ఉంటుంది. ఈ **News-letter** (వార్తా లేఖ) ప్రెస్ ఆక్టు (పత్రికా శాసనం) క్రింద మరరాకు ప్రభుత్వం నిషేధిస్తున్నదనీ. యివి ప్రకటిస్తే జిల్లా కలెక్టరుయొక్క అనుమతి కావాలనీ, యీ నెల 14 వ తేదీని కృష్ణా జిల్లా కలెక్టరుగారు తమ ఆఫీసులో పార్టీ కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్యాగారికి తెలియజేశారు.

ఒక అఖిల భారత సంస్థతో కలిసి పని చేసే రాష్ట్ర శాఖల యొక్క సాధారణ దైనిక కార్యక్రమంలో ఈ విధంగా ప్రభుత్వం జోక్యం కలుగ చేసుకోవడం వల్ల, అతివాదుల మీద కాంగ్రెసు మంత్రులకి సవతి తల్లి ప్రేమా అని అనుమానం కలుగుతోంది. లేకపోతే, బహు కొద్ది ప్రతులు టైపు చేసి, పోస్టులో పంపే రిపోర్టులకు కూడా ప్రెస్ ఆక్టేనా? ఈ ఉత్తరువును మదరాసు మంత్రివర్గము వెంటనే ఉపసంహరించుకోవాలి.

రాజకీయ ఖైదీలు.

"బెంగాల్ జైళ్లలో రాజకీయ ఖైదీలున్నంత కాలం బెంగాల్ ప్రజలకు శాంతి ఉండదు." అని సుభాష్ బోసుగారు కలకత్తాలో ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వారి ఆ దేశాను సారం, మొన్న 20 వ తేదీని బెంగాల్ అంతటా ప్రజలు రాజకీయ ఖైదీల విడుదలకై సభలు, ఊరేగింపులు చేశారు.

పంజాబులోకూడా, రాజకీయ ఖైదీల సమస్య రోజు రోజుకూ విషమించి పోతూంది. హయత్ ఖాన్ మంత్రివర్గం అధికారానికి వచ్చాక, జైలు శిక్షలు, రాజద్రోహ నేరాలు, ఇంటర్న్మెంట్లు, మితిమీరి పోతున్నాయి. అనేక కుట్ర కేసులలో శిక్షలనుభవిస్తున్న వారెంతమందో జైళ్లలో ఉన్నారు. 1918 వ సంవత్సరం నుంచి మూలవ్యాధితో కృశించి పోతూన్న గురుముఖసింగు, ఎపెండి సైటీస్ (కడుపులో పుండు) వల్ల బాధపడుతూన్న ఇంద్రపాల్, కండ్ల జబ్బుతోను-బలహీనత వల్లను చిక్కి శల్యమైయున్న శివవర్మ, మహాత్ముని సలహాపై తనంతటతానే పోలీసులకు చిక్కిన పృథ్విసింగు—యీ విధంగా ఇంకా ఎందరో పంజాబు జైళ్లలో క్రుగ్గు తున్నారు.

ఐతే, కాంగ్రెసు మంత్రులు అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాలలో కూడా రాజకీయ ఖయిదీ లున్నారు. బొంబాయిలో షోలాపూర్ ఖయిదీలు యింకా జైళ్ళలోనే ఉన్నారు. ఫలాపూర్ రైతు సత్యాగ్రహ సందర్భంలో ఫకీర్ చంద్ అనే సోషలిస్టు నాయకుని సరి



కామ్రేడ్ గురుముఖ్‌సింగ్

హద్దు ప్రభుత్వం కొత్తగా ఎరస్టు చేయించింది. కమ్యూనిస్టు కేసులో శిక్షించబడ్డ సిన్హా, భట్టాచార్య గారలను యు. పి. మంత్రివర్గం ఇంతవరకు విడుదల చేయనే లేదు. బీహార్ జైళ్ళలో శిక్ష లనుభవిస్తూన్న అనేక మంది రైతు ప్రచారకులు రాజకీయ ఖయిదీలుగా కూడ పరిగణించబడ్డం లేదు. కార్మిక హక్కులకై పోరాడినందుకు మధురలో ఒక కాంగ్రెస్ శాసన సభ్యుడూ (ముత్తు రామలింగత్తేవర్), ఒక సోషలిస్టు ప్రముఖుడూ (పి. జీవానందం) ఎరస్టు చేయబడ్డారు. కోర్టులో విచారణ సాగుతోంది.

ఈ విధంగా కాంగ్రెసు రాష్ట్రాలలో కూడా రాజకీయ ఖయిదీ లుండడం వల్ల యిదొక అఖిల భారత సమస్యగా పరిణమించింది. కాంగ్రెసు రాష్ట్రాలలో రాజకీయ ఖయిదీ లందర్నీ విడుదల చేస్తేనే గాని ఇతర రాష్ట్రాలలో ప్రజాందోళనకు సరియైన బలం ఏర్పడదు. కాబట్టి దేశం అంతటా యీ సమస్యపై తీవ్రమైన ఆందోళన జరగాలి.

మహాత్ముడు: పఠాన్ నాయకుడు.

సరిహద్దు రాష్ట్రంలో మహాత్ముడు సుమారు అయిదు వారాలు సంచారముచేసి, వార్ధా చేరుకున్నాడు. అహింసా సందేశాన్ని పఠాన్ ప్రజలలో విరివిగా ప్రచారము చేశారు. ఒక పఠాన్ నాయకుడు ఆ సందేశాన్ని ఏవిధంగా అర్థం చేసుకున్నాడో ఈ క్రింది వాక్యాలవల్ల బోధపడుతుంది: "మీరు చాలా తెలివైనవారు సుమండీ! నా ప్రజల్ని యిప్పటికంటెకూడా ధైర్యవంతుల్ని చేయాలని మీ కోరిక. కొంతవరకు వారు హింసా రాహిత్య పద్ధతుల్ని అవలంబించాలి.... ఒకరిని చంపకుండా తాను చనిపోవడం నేర్చుకొంటారు. ఒక త్రాడయొక్క అవసరము వచ్చినప్పుడు, పఠాన్లు పూర్వముకంటె తీవ్రముగాను, ఇతరులకంటె ఉపయోగకరముగాను, దాన్ని ప్రయోగించ గలరు."

ఈజిప్టులో జవహర్లాల్.

సుమారు ఐదు నెలలు పండిత జవహర్లాల్ గారు ఐరోపా ఖండములోను, ఈజిప్టులోను సంచారముచేసి ఇండియా చేరుకున్నారు. అంతర్జాతీయ విషయాలను గురించి సభలలోను, సంభాషణలలోను, ఎంతో చక్కగా తెలియజెప్పారు. [illegible] వాఫ్డు పార్టీని గురించి ఆయన చెప్పిన [illegible] దగినవి. వాఫ్డు పార్టీ నాయకులు [illegible]తో ప్రజల హక్కులకై చేసిన [illegible] ఎన్నో త్యాగాలుచేసి నప్పటికీ, క్రిందటి ఎన్నికలలో ఆ పార్టీ పరాజయము పొందడానికి కారణము, ప్రజా సామాన్యముతో ప్రత్యక్ష సంబంధము లేకపోవడమేననీ, రైతు ఉద్యమముగాని-కార్మికోద్యమముగాని ఆ దేశములో లేదనీ, కనుకనే జాతీయ విద్రోహ పార్టీలు వోట్లు తారుమారు చేయుట, పెద్దపెద్ద బ్రద్దలు కొట్టుట మొదలయిన అక్రమాలు చేయగలిగారనీ, ఈజిప్టు జాతీయోద్యమంలో యిదొక లోపము అనీ, జవహర్లాల్ గారు తెలియజేశారు. కాంగ్రెసు సంస్థకు ప్రజా సామాన్యముతో ప్రత్యక్ష సంబంధం ఉండడము వల్లనే ఎన్నికలలో కాంగ్రెసుకు విజయము కలిగిందని కూడా ఆయన చెప్పాడు.

ఇండియాతో జాతీయోద్యమానికి గల బలం చూచే సామ్రాజ్య వాదులు మనకు సామాన్య పౌరసత్వపు హక్కులు కూడా ఈయడం లేదు. కాంగ్రెసుకు నేడు గల యీ ప్రజా బలాన్ని నాయకులు ఇంకా యెక్కువ చేసుకొని, స్వరాజ్య పోరాటాన్ని వృద్ధి చేయవలసి యుంటుంది. ప్రజలు కూడా తమ తమ వర్గ సంస్థల ద్వారా జాతీయోద్యమానికి బలం చేకూర్చాలి.

సవరణ

10–11–38 తేదీ సంచిక 3 వ పేజీ౽బుచ్చిపోరులు వ్రాసిన లేఖలో 'గడెక్కె తిమ్మన' అనునది పేరనుకొని ప్రకటించాము. కాని పేరు కాదని తెలిసింది. పై పొరపాటుకు మా విచారాన్ని తెలుపుతున్నాము.

లేఖకులు యిలాంటి వ్యక్తిగత దూషణలకు దిగకుందురు గాక యని కోరుచున్నాము.

—సంపాదకుడు

23—11—38 బుధవారం

నెహ్రూకు స్వాగతం!

విదేశాలలో ఐదు నెలల పాటు పర్యటన మొనర్చి జహ్వర్‌లాల్ నెహ్రూ మాతృ దేశానికి మ...వచ్చాడు. భారత స్వాతంత్ర్య పోరాటానికి, అంతర్జాతీయ పీడిత ప్రజాసామాన్య పోరాటానికి సమన్వయం కూర్చిన మొదటి కాంగ్రెస్ నాయకుడు నెహ్రూయే. మ్యూనిక్ ఒడంబడిక ద్వారా ఫాసిస్టులు, సామ్రాజ్య వాదులు, ఆ యా దేశాలలో ప్రజాభీష్టానికి విరుద్ధంగా, ఐక్యమయి ప్రపంచ కష్ట జీవుల ఆశా జ్యోతి సోవియట్ రష్యాను ఒంటరిగా చేయు ప్రయత్నాలను స్వయంగా వీక్షించాడు. అచటి ప్రజా హక్కులకై పోరాడుచూ, ఫాసిజానికి యుద్ధానికి వ్యతిరేకంగా సంయుక్త ప్రజా సంఘటనను కోరుచున్న కమ్యూనిస్టుల కార్యక్రమాన్ని బలపరచాడు. అందుచే జహ్వరు భారత దేశంలోని వివిధ సామ్రాజ్య వ్యతిరేక పార్టీల మధ్యను, జాతీయ మహాసభ, కార్మిక, కర్షక, ప్రజా సంఘాలమధ్యను సామరస్యము సహకారము సమకూర్చుటకు ఎంతయు అర్హుడు.

దేశములో "ప్రజా సామాన్యంలో విప్లవ చైతన్యం నానాట వృద్ధి పొందుతోంది. నాయకులలో ఆ చైతన్యంలేదు. కాని ప్రజాసామాన్యము, వారి సమస్యలే పోరాటగతిని నిర్ణయించుతాయి....కాంగ్రెసులోపల సంఘర్షణ వృద్ధి పొందుతూంది. ఐనా చీలికకు అవకాశము తక్కువ" అని నెహ్రూజీ లేబరు మాన పత్రికలో వ్రాశాడు.

అయితే, జాతీయ ఐక్యతకు భంగకరంగా ఎవరు ప్రయత్నిస్తున్నారు? జాతీయ విద్రోహులతో రాజీ పడుటకు ప్రయత్నించు మంత్రి వర్గాలు, కాంగ్రెసు మహా నాయకులే అందుకు కారకులు. కాంగ్రెసుకు అండగా నిలచిన రైతులకు తా మిచ్చిన వాగ్దానాలకు విరుద్ధంగా జమీందారులతో రాజీ పడువారే అందుకు కారకులు. కార్మికులకు పెట్టుబడిదారీ సమాజంలో వున్న ఒకే సమ్మె ఆయుధాన్ని, ఎన్నికల ప్రణాళికకు విరుద్ధంగా, నాశనము చేయబూనిన మంత్రి వర్గాలే కారణం. తామే ఆచరణలో అనుసరించని 'అహింస సత్యాల'ను మిషతో అతివాదులను కాంగ్రెసు నుండి తరిమివేయుటకు ప్రయత్నించు గాంధీ వాదులే ఐక్యతా నిరోధకులు.

లక్నో కాంగ్రెసులో జవహర్‌లాల్ సూచించిన సంయుక్త ప్రజా సంఘటన కార్యక్రమముపై బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమము నిర్మింప బడింది. కాని నేడు పరిహద్దు రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రి వర్గమే, కిసాన్ సత్యాగ్రహులను జైలు కంపుతూన్నది. బొంబాయి మంత్రి వర్గము, కార్మిక లోకమంతా నిరసించిన కార్మిక తగాదాబిల్లుసుతెచ్చి, అసమ్మతి ప్రదర్శనాలుచేసిన కార్మికులపై 'అహింసాత్మకముగానే' తుపాకులు కాల్పించింది. బీహారులో కాంగ్రెసు మంత్రులు జమీందారులతో కిసానుల హక్కులకు విరుద్ధముగా రాజీ పడ్డారు. మద్రాసు రాష్ట్రంలో 124 ఎ. ప్రెస్సు ఆక్టు యింకా ప్రయోగింపబడుతున్నాయి. ప్రజల పోరాటాలకు సంబంధించిన కరపత్రాలను, వార్తా లేఖలను ఎమర్జెన్సీ ఆక్టుక్రింద నిషేధించింది మంత్రి వర్గం. ఆంధ్ర కాంగ్రెసు నాయకులు కొందరు జమీందారులవైపు మ్రొగ్గుటచే మునగాల, కాళిపట్నం రైతులపై నిర్బంధ విధానం హెచ్చింది.

దీని కంతకు కారణం ఏమిటి? మంత్రివర్గాలు, మితవాద నాయకులు, జమీందారులతో, ప్రభుత్వ అధికారులు, పెట్టుబడిదారులతో రాజీకి దిగుటయే. దినదినాభి వృద్ధి గాంచుచున్న ప్రజాపోరాటాన్ని ఆపి, అణచివేయడానికి ప్రయత్నించుటయే. ఈ వినాశకరమైన విధానము ఆపుచేయడానికి, అతివాదు లందరూ ఐక్యమవ్వాలి. కాంగ్రెసు అతివాదులు, కార్మిక, కర్షక సేవకులు, సోషలిస్టులు, కమ్యూనిస్టులు కలసి ఒక అతివాద కూటమిగా ఏర్పడాలి. అతివాదుల ఐక్యతయే మితవాదుల రాజీ విధానాన్ని నాశనం గావించ గలదు. దీని ఆధారంపైనే యావద్భారత ప్రజా పోరాటం, ఫెడరేషనుకు వ్యతిరేకంగా, సాగించ కలుగుతాము.

నెహ్రూజీ యూరపులో లేబరు, సోషలిస్టు పార్టీలు రాజీ విధానం అవలంబించుటచే, ప్రజా సంఘటనలో చీలిక లేర్పడి, జకోస్లొవేకియా స్వాతంత్ర్యం బలియగుట, ఫాసిజం జయించుట గమనించాడు. బ్రిటిష్ కార్మిక పార్టీ, ఫ్రెంచి సోషలిస్టు పార్టీ అవలంబించిన రాజీ విధానాన్ని తీవ్రంగా నిరసించాడు. ఇక మన దేశంలో రాజీకై ప్రాకులాడు విధానాన్ని ఎదిరించుటకు ఆయన నాయకత్వం వహించాలి.

నేడు స్వదేశ సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వం కొరకు, పౌరసత్వ హక్కులకు ప్రజలుతీవ్రంగా పోరాటం సాగించుచున్నారు. రాబోవు సంస్థాన ప్రజల మహా సభకు అధ్యక్షుడు జహ్వర్‌లాలే. బ్రిటిష సామ్రాజ్యవాదులు మన స్వాతంత్ర్య పోరాటాన్ని సంస్థానాధీశుల ప్రతినిధుల సాయంతో ఫెడరల్ ప్రభుత్వం ద్వారా అణచవచ్చునని యెంచారు. కాని ఫెడరల్ ప్లాను తరతరాలనుండి నిరంకుశత్వానికి తల యొగ్గి పడి యున్న సంస్థాన ప్రజలలో చైతన్యం కలిగించే కారణమయింది. నేడు అచట విజృంభించుచున్న ప్రజా ఉద్యమం వల్లభాయి పటేలు వంటి మితవాదులను కూడ రంగంలోకి దింప కలిగింది. సంస్థాన పోరాటాల నుండి వేరుగా ఉండాలని చేసిన హరిపుర కాంగ్రెసు తీర్మానం పునరాలోచించాలిసిన సమయం వచ్చింది. రాబోవు సంస్థాన ప్రజల మహాసభకు అధ్యక్షత వహింపనున్న జహ్వర్‌లాల్, వర్కింగు కమిటీ ఆ విషయాన్ని పునరాలోచించునట్లు చేస్తాడని ఆశిస్తాము.

బ్రిటిష సామ్రాజ్యవాదుల సైన్య రక్షణతో స్వదేశీ సంస్థానాలు నిలువ గలిగాయి. లేనిచో ఎన్నడో ప్రజా విప్లవాలు వానిని అంతరింపచేసి వుండేవి. బ్రిటిష సామ్రాజ్య వాదముతో పోరాటం విభజింప విలులేనిది. బ్రిటిష యిండియా లోని ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని, సంస్థాన ప్రజల పోరాటముతో జోడించినపుడే జయప్రదమౌతుంది. అంతేగాదు; బ్రిటిష సామ్రాజ్య వాదంచే పీడింపబడు చున్న అన్ని బానిస దేశాల పోరాటాలనుకూడ సమన్వయ పరచి సామ్రాజ్యవాదాన్ని తుది దెబ్బ కొట్టాలి. నెహ్రూ, పాలస్టయిన్, ఈజిప్టు నాయకులతో మాట్లాడాడు. కాంగ్రెసు, అరబ్బు, ఈజిప్టు తదితర దేశాల సామ్రాజ్య వ్యతిరేక పార్టీలతో కలసి సామ్రాజ్య వాదాన్ని నాశనం గావించుటకు ఒక కార్య విధానాన్ని యేర్పరచడానికి నెహ్రూ ప్రయత్నించుతాడని ఆశించుతాము.

సంపూర్ణ స్వాతంత్ర్య పోరాటం జయప్రదంగా సాగించడానికి, అత్యంత అవసరమైన ఐక్యతను సాధించుటకు జహ్వర్‌లాల్ ప్రధాన పాత్ర వహించుతాడని ఆశించుతూ, వారికి దేశీయుల తరపున స్వాగత మొసంగుచున్నాము.

మనస్వదేశ సంస్థానాల వంటివి ప్రపంచంలో మరెచటా లేవు.

అఖిల భారత సంస్థాన ప్రజల కార్యనిర్వాహక వర్గము

అఖిల భారత సంస్థాన ప్రజల కార్య నిర్వాహక వర్గము బొంబాయిలో 17-11-38 వ తేదీ మధ్యాహ్నము సమావేశమై ఈ దిగువ విషయాలను గురించి తీర్మానించినది.

దేశమందలి వేర్వేరు సంస్థానాలలోని ప్రజలలో వ్యాపించి విజృంభిస్తూన్న రాజకీయ చైతన్యాన్ని గుర్తించి, సంస్థానాలలో ప్రభువులు బాధ్యతాయుత ప్రభుత్వమును ఏర్పాటు చేసినచో ఉభయపక్షాలవారికీ లాభకరంగా వుంటుందనియు, ఆవిధముగా చేయవలసిన దనియు హెచ్చరిస్తూ ఒక తీర్మానము చేశారు.

వేర్వేరు సంస్థానాలలో వృద్ధినందుచున్న ప్రజా పోరాటాన్ని మతద్వేషమనియు, వినాశకరమగు ఉద్యమమనియు పేరులు పెట్టి ప్రజాభిప్రాయాన్ని అణచి వేయుటకు సంస్థాన ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలను ఈ సభవారు పూర్తిగా నిరసిస్తున్నారు.

బాధ్యతాయుత ప్రభుత్వముకొరకు సర్దార్ వల్లభాయి పటేలు గారి నాయకత్వము క్రింద రాజకోట సంస్థాన ప్రజలు శౌర్యముతో సాగిస్తూ వున్న పోరాటాన్ని అభినందిస్తూ వారి పోరాటానికి బలమును సానుభూతిని అందచేయుచున్నారు. ఒకవంక సంస్థానాధీశులు ఎంత రెచ్చకొట్టుతూ వున్నా అహింసాత్మకముగా నిలచి పోరాడుచున్నందులకు రాజకోట సంస్థాన ప్రజల నీసభ వారు అభినందిస్తున్నారు.

రాజకోట ప్రభుత్వము సాగిస్తూ వున్న హింసా విధానాన్ని ఖండిస్తూ ప్రజలందరు బాధ్యతాయుత ప్రభుత్వాన్ని కోరుతూ వున్నప్పటికీ దర్బారు చర్యలనే బలపరుచు తున్న బ్రిటిష్ ప్రభుత్వపు వైఖరిని ఖండిస్తున్నారు.

టెల్చార్, ఢేంకానల్ సంస్థానాలలో భారతీయ సైనికుల సహాయముతో, సంస్థానాధీశులు సాగింపా తున్న నిర్బంధ విధానాన్ని ఈ సభవారు ఖండిస్తూ యిందు కూడా బ్రిటిష ప్రభుత్వము అవలంబించుతున్న వైఖరిని ఖండిస్తూ తీర్మానించారు.

మీవార్ ప్రజామండలి ప్రారంభించిన సత్యాగ్రహాన్ని అభినందిస్తున్నారు.

ఓండ్ మహారాజా, బాధ్యతాయుత ప్రభుత్వము ఏర్పాటు చేయుటకు అంగీకరించినందులకు ఆయనను అభినందించారు.

హైదరాబాదులో స్టేట్ కాంగ్రెసు ఏర్పడుటకు వీలు లేదని నిషేధించగా, ఆ ఆజ్ఞను ఉల్లంఘిస్తూ సత్యాగ్రహాన్ని సాగిస్తున్న ప్రజలను ప్రశంసిస్తున్నారు. ఇందు విషయమై ప్రభుత్వము అవలంబిస్తున్న విధానము సమంజసము కాదనియు; దానిని పునరాలోచించవలసిన దనియు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. మత ద్వేషాన్ని పురికొల్పే ఏవిధమగు ప్రోత్సాహాలకు మోసపోవలదని ప్రజలను హెచ్చరించుతూ తీర్మానించారు.

"సంస్థాన పరిపాలనా విధానములో పూర్తియైన మార్పులు కోరుటకు సంస్థాన ప్రజలకు సర్వాధికారాలున్నవి. అందుకై శాంతియుతయు ధర్మ సమ్మతమైనట్టియు పద్ధతుల ద్వారా పనిచేయుటకు వారికి సర్వ హక్కులును గలవు, అని తీర్మానించారు.

అఖిల భారత కాంగ్రెసు వర్కింగు కమిటీ రాబోయే సమావేశములో సంస్థానాలలోని ప్రజా వుద్యమముపట్ల తన ప్రస్తుత వైఖరిని మార్చుకొనునట్లున్నదని వార్తలు తెలియుచున్నవి.

జవహ్వర్లాల్ గారి అభిప్రాయము.

విదేశాల నుండి తిరిగివచ్చి, పత్రికా ప్రతినిధుల సభలో జహ్వర్లాలు గారు ఇట్లు చెప్పారు.

"యీనాడు సంస్థాన ప్రజా మహా సభ సంస్థానాల్లో కావాలని కోరేది, అ. భా. కాంగ్రెసు కోరేది ఒకే ఆశయము. సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని కోరుతున్నాము. నిరంకుశత్వము, జమీందారీ పరిస్థితులు, సహించడము దుర్లభము, మా ఆశయంయొక్క విలువను సంస్థానాదీశులుకూడా గుర్తించాలి.

ఈ ఆశయాన్ని సఫలము చేసుకొని, సంస్థాన ప్రజలనుకూడ ఇతర భారతీయులతో సమాన హోదాలోకి తీసుకురావాలంటే సంస్థానాలలో బాధ్యతయుత ప్రభుత్వము ఏర్పాటుచేసి తీరాలి. మార్గము ఇంకొకటి లేదు.

ఈ స్వదేశ సంస్థానాల వంటివి ప్రపంచములో ఇంకెక్కడాలేవు. నూతన భావాలకు ఇవి విరుద్ధమైనవి.

అసలు వీటిపేరు చెప్పితేనే ప్రజలు అసహ్యించుకొంటారు. పరిపాలకులలో మంచివారుండవచ్చును. పెద్దవారూ ఉండ వచ్చును. ఆర్థికముగా నిలబడే శక్తి లేని సంస్థానాలు ఉండేటందుకు ఏమీ వీలులేదు. మిగతా వాటిలోకూడ ప్రభువులు నామ మాత్ర పరిపాలకులు (Constitutional heads) గా వుంటే వుండ వచ్చును. ఈ విధముగా చిన్న, పెద్ద క్రింద విడదీయడము నా స్వంత అభిప్రాయముమీదనే. గాని కాంగ్రెస్ యీ తారతమ్యాన్ని గావించి యుండలేదు. అన్నిటికి ఒకే షరతు పెట్టింది.

18 వ తేది బొంబాయిలో యిట్లు చెప్పాడు. "సంస్థానాలలో నూతన వికాసము ప్రజ్వరిల్లుతోంది. హైదరాబాదు, తిరువాన్కూరు, రాజకోట, మొదలగు ప్రాంతాలలో అట్టుడికి పోతోంది. ఇది పై నుండి ఆందోళనచేసే పదిమందివల్ల జరగటములేదు. కాలం మారింది. దేశములో వికాసమే లేకపోతే గాంధీగారయినా ఏమీ చేయలేకపోయి వుండేవాడు. స్వాతంత్ర్య సందేశము సంస్థానాలలోకి కూడా వ్యాపించి నందుకు ఎంతో సంతసిస్తున్నాను. సంస్థానాలలోని ఈ ఆందోళనను అణచుటకు ఎవరితరమూ కాదు. సంస్థాన ప్రజలు కార్య క్రమమును ఏకమత్యముతో నెరవేర్చాలి. కాన్ఫరెన్సులు, మీటింగులతో ఇది సమయముగాదు. కార్యాచరణకు దిగాలి.

అఖిల భారత సంస్థాన ప్రజల మహాసభ.

ఈసర్యాయము అఖిల భారత సంస్థాన ప్రజల మహాసభను పంజాబ్ రాష్ట్రములో లూధియానాలో జరుపుటకు అఖిల భారత సంస్థాన ప్రజల మహాసభ కార్యనిర్వాహక వర్గము నిశ్చయించినది. పండిత జవహర్లాల్ నెహ్రూ గారు మహాసభకు అధ్యక్షత వహించుటకు అంగీకరించారు.

ఉదయపూర్

ఉదయపుర సంస్థానములో ప్రజామండలిని నిషేదిస్తూ ప్రభుత్వము ఉత్తరువులు జారీ చేసినది. యీ ఆజ్ఞను ఉల్లంఘించి ప్రజామండలి సత్యాగ్రహాన్ని ప్రారంభించినది.

ఢేంకానల్

కాల్పులు నిత్య కృత్య మయ్యాయి.

15 వ తేదీ కాండరసింఘా అనే గ్రామాన్ని మిలిటరీ వారు చుట్టవేశారు. [illegible] రావాలు చేస్తూ కర్రలతో మిలిటరీని ఎదిరించారు. మిలిటరీ తుపాకులు కాల్చారు. "ఒకడు మరణించాడు, ఒకడు గాయపడ్డాడు" అని ప్రభుత్వ ప్రచురణ అధికారి ప్రకటించాడు. కాని నిజ మేమిటో! దీనితో ఢేంకానల్‌లో 7 వ పర్యాయము కాల్పులు పూర్తి అయినవి.

రాజనందగోన్

రూయికరుగారి ఉపవాసం.

రాజనందగోన్ బట్టల మిల్లు కార్మికుల సమ్మెలను యజమానులు చేశారు. ఆ కార్మిక సంఘములో రూయికరుగారు ఒక సభ్యుడు. కార్మికుల విషయాన్ని విచారించుటకు రూయికరుగారు రాజనందగోన్ ప్రయాణమయారు. వారి రాకను సంస్థాన ప్రభుత్వము నిషేధించింది. యిందుపై కార్మికుల హక్కులను సఫలమొనర్చవలసినదని రూయికరుగారు సంస్థాన ప్రభుత్వాన్ని కోరుతూ 29 వ తేదీని నిరాహార దీక్షను ప్రారంభించారు. వీరి పట్ల సానుభూతిని చూపుతు రాజనందగోన్‌లో పెద్ద హర్తాళు జరిగింది. సభలు జరిగాయి. సంస్థాన ప్రభుత్వము సాగించుచున్న నిరంకుశ పాలనను ఎదిరించి పోరాడుటకు సంస్థాన కాంగ్రెస్సును ఏర్పాటుచేయుటకు రాజనందగోన్ ప్రజలు తీర్మానించారు. రాజనందగోన్‌లో సభలు జరుగరాదని నిషేధపు ఉత్తరువును ప్రభుత్వము జారీ చేసింది, అవసరము కలిగితే వుపయోగపడేటందుకు ప్రక్క సంస్థానాలనుండి పోలీసు సిబ్బందిని అధికారులు తెప్పించారు.

సుభాష్‌చంద్రబోసు, గాంధీగార్ల సలహాపై రూయికరుగారు ఉపవాసమును మానివేశారు.

(మిగతా 20 వ పేజీలో)

జర్మను ఆర్థిక పతనమే యూదులను పీడించడానికి కారణం

యూదుల బాధల అంతరార్థం?

"హెర్‌షెల్" హత్య వంకగా తీసుకొన్నారు నాజీలు, ఒక్క రాయబారిని చంపినందుకు, యూదులపై ప్రపంచ చరిత్రలో కనీ వినీ ఎరుగని ఘోరాతి ఘోరకృత్యాలు గావించారు. ఇదంతా యూదులపై పగ సాధించటకేనా? ఇదింతా జర్మనీ యూదులపై జర్మన్ ప్రజలకుగల అసంతృప్తియేనా? కాదు. దీని అంతరార్థము వేరు. అది జర్మనీ ఆర్థిక పరిస్థితులు విషమావస్థలో ఉన్నాయి. ఈ ఆర్థిక విషమస్థితి నుండి తప్పించుకోడానికి మార్గం ఏమిటి? ప్రజల మనస్సులను త్రిప్పడానికి ఉపాయం ఏమిటి? ఈ విషమ పరిస్థితియే గత సెప్టెంబరులో హిట్లరును యుద్ధానికి తొందర పెట్టింది. ఎలాగో అదిరించి బెదిరించి మ్యూనిక్ ఒడంబడిక ద్వారా జకోస్లొవేకియాను కాజేసినాడు. కాని ఆర్థిక స్థితి ఇంకా బాగుపడలేదు.

ఆస్ట్రియాను కబళించినపుడు ప్రజల ఆకలిని తాత్కాలికంగా నాపగలిగాడు. కాని ఆస్ట్రియా ఆక్రమణమైన కొద్ది దినాలకే జకోస్లొవేకియా వైపుకు దృష్టి మరల్చవలసి వచ్చి[illegible]నైతే.

ఆర్థిక విషమస్థితికి కేపిటలిస్టు విధానమే కారణం. ఫాసిజం సామ్రాజ్యవాదం యొక్క అంతిమ దశ. ఇది పరిపక్వదశకు వచ్చింది. అందుచేతనే ఇంత క్రూరవిధానం.

ఒక హెర్‌షెల్‌ను చంపినందులకు జర్మనీలోని జర్మన్ సామ్రాజ్యములోని యూదులందరికి శిక్ష విధింపబడింది. ప్రచారశాఖా మంత్రి డాక్టర్ గోబెల్సు అధ్యక్షత క్రింద జరిగిన సభలో ఒక "బిలియర్డ్ మార్కులు" యూదులు చెల్లించాలి అని తీర్మానించింది. అంటే యూదుల ఆస్తిలో పదవ వంతన్నమాట. అంటే ప్రతి యూదుడు 136 పౌనులు లేక 2040 రూపాయలు చెల్లించాలి; ఒక్క జర్మనీలోనే 4,00,000 యూదులున్నారు.

నేడు జర్మనీలో యూదు లందరూ పెద్ద ధనికులు కారు. చిన్న చిన్న వర్తకులున్నారు.

యూదులపైన ఈ పన్నే గాక వర్తకులైన యూదు షాపులను, ఇండ్లను పోలీసుల సహాయంతో దోపిడి చేశారు నాజీ వీరులు. ఎందరో ఈ క్రూరకృత్యాలు సహించలేక ఆత్మహత్యలు గావించుకొన్నారు. ఆస్ట్రియాలో 5 వేల మంది యూదులను అరెస్టు చేశారు. మొత్తం కాన్‌సెంట్రేషన్ క్యాంపులకు అరెస్టు చేసి పంపిన యూదుల సంఖ్య 35 వేలకు పెరిగింది.

యూదులకు పన్ను కేయటం, కొల్లగొట్టడము, అరెస్టు చేయుటయే గాక మరి కొన్ని శాసనాలు ప్యాసైనాయి. ఇకనుండి యూదులు చిన్న చిన్న వర్తకం చేయరాదు. హోటళ్ళు, సినిమాలు, నాటకశాలలు, పాఠశాలలు, కళాశాలలు అన్నింటిలోనూ యూదు అడుగుపెట్ట రాదు. దీని అర్థం ఏమిటి? వట్టి ద్వేషమేనా? డాక్టర్ గోబెల్సు మాటల్లోనే విందాం.

"మేము సహించుకోజాలం లేము. మా కడుపు ఎండగట్టి మాకు పతనం ఎప్పుడు చేస్తున్నాం." అలావుంటే ఏమిటి? ఆర్థిక పతనం; అందుకనే యూదుల దుడ్డు స్థానికి కొంత సహాయము చూపించుచున్న దేశాలను "యూదులను మా దేశాన్నుండి తీసుకపోండి" అని అడుగుతున్నారు నాజీ నాయకులు.



హిట్లర్

ఇంతే గాదు. "యూదులకు పెద్ద పెద్ద ఇండ్లున్నాయి. ఆర్యులకు తగిన స్థలం లేదు." అని వాపోతున్నారు. ఇవి వాటి జర్మనీ ఆర్థికపరిస్థితి తెలియ చేయటానికి. ఇలా యూదులను



జర్మనీనుండి వెడలగొట్టి, వారి ఆస్తిని లాక్కొని పతనమందిన ఆర్థిక స్థితిని నిలబెట్టుకోవాలని చూస్తున్నది జర్మనీ. కాని ఎన్నాళ్ళీ ఇసుక మేడలు?

జర్మనుల హింసాకృత్యాలు ప్రపంచాన్నంతా కలవర పెట్టినాయి. సుభాష్‌బోస్ తీవ్రంగా ఖండించారు. లండన్‌లో హైడ్ పార్కులో జర్మనీ చర్యల ఖండిస్తూ, వేలకొలది కమ్యూనిస్టులు ప్రదర్శనం గావించారు. బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాలు జర్మనీకి అసమ్మతి తెల్పినాయి. లండన్‌లో ఆర్చిబిషప్ [illegible]లు చేసారు; కొందరు ప్రముఖులు రాయబారాల ద్వారా చేంబర్లేన్‌కు తగిన ఏర్పా టీసుకోవాలని విజ్ఞప్తి గావించారు. అమెరికన్ అధ్యక్షుడు "20 వ శతాబ్దంలో ఇలాంటివి జరుగుతవని నేను తలచలేదు" అన్నాడు. ఛాంబర్లేను ఆఫ్రికా వలస దేశాలలో యూదులను పంపటమనుగూర్చి గవర్నర్లతో సంప్రదించుచున్నానని తెల్పాడు. ఐర్లండ్ ప్రభుత్వం కూడ ఒక ఉపన్యాసంలో తీవ్రంగా ఖండించారు.

ఇలా ఒకప్రక్క ప్రపంచ మంతా ఆందోళన చేస్తున్నా లెక్క చేయటంలేదు నాజీ ముష్కరులు. దానికి మ్యూనిక్ ఒడంబడికే కారణం. దానితో ఫ్రాంసు బ్రిటనులు దుర్బలమయ్యాయి. యూదులకు ఆయుధ ధారణాన్ని రద్దుచేయటమే గాక, బలవంతంగా కాగితాలపై దస్కతులు వేయించుకొంటున్నది. జరిమానా చెల్లించేదాకా యూదులను జర్మనీ దాటి వెళ్లుటకు అవసరమైన సర్టిఫికెట్లను ఇచ్చుటకు నిరాకరించుతోంది.

రోజురోజుకూ యూదుసమస్యా పరిష్కారానికై ప్రపంచము ఆందోళన పడుతోంది. సహాయమూ కొంత లభిస్తోంది. డచ్చి ప్రభుత్వము రెండు క్యాంపుల గట్టించింది. బెల్జియం కూడా కొంత మంది యూదులను స్వీకరించింది. అమెరికా ఇదివరకున్న యూదులు అమెరికా విడిచిపెట్ట నక్కరలేదని మరి ఆరు నెల లుండవచ్చునని తెల్పింది. ఫ్రాంసు యూదులను రానీయక పోయినా, అచట "కో ఆర్డినేషన్ గ్రూప్" ఒకటి యూదుల సహాయార్థం ఏర్పడింది. హాలండ్‌లోని యూదు సహాయ సంఘానికి, ఫ్రాంసు స్విట్జర్లండుల నుండి 30 వేల పౌనులు లభించాయి. స్పెయిన్ ప్రభుత్వం ఈ దారుణచర్యల ఖండించింది. ఎందుకు ఖండించదు. నాగరికుడైన ప్రతి మానవుడు ఈ నాజీ దురహంకారాన్ని, అధికారాంధతను గర్హించక తప్పదు.

అసమ్మతి తెల్పడంకూడా తప్పే అయినది జర్మనీకి. పాలెస్టయిన్, ఇండియాలలో చేయుచున్న దారుణాలకంటెను మించలేదని బ్రిటనును ఆస్ట్రేలియా అమెరికా ఫ్రాంసులను దెప్పింది. ఇది అమాయక మూర్ఖ స్త్రీ బిడ్డను తగవులాడి "నీవు లంజవు నీవు లంజ"వని అనుకొన్నట్లున్నది.

అమెరికా జర్మనీల ఘర్షణ

మ్యూనిక్ ఒడంబడికతో అసంతృప్తి పొందియున్న అమెరికాలో జర్మనీయొక్క ఈ దారుణ కృత్యాలు మరికొంత వైషమ్యానికి దారి తీసినాయి. అమెరికాలో ప్రజాభిప్రాయము జర్మనీకి వ్యతిరేకంగా తీవ్రకోపముతో ప్రజ్వరిల్లింది. జర్మన్ నౌకలముందు వేలకొలది ప్రజల ప్రదర్శనాలు జరిగినాయి. జర్మనులకు సిగ్గు తెప్పించడానికి న్యూయార్కు మేయర్ జర్మన్ రాయబారికి యూదు పోలీసులను గార్డుగా వేశారు. దీనికి జర్మనులు అవమానించారు. మేయర్‌కు ఇంకా పోలీసులవసరమైతే జర్మనీ యూదుల పంపింతుమని గేలిచేశారు. జర్మనీ నుండి అమెరికన్ రాయబారిని పిలిపించారు. రాయబారి హగ్‌విల్సన్ బెర్లిన్ వదలివెళ్లారు. అట్లే జర్మన్ రాయబారిని కూడ అమెరికా నుండి జర్మన్ ప్రభుత్వం పిలిపించింది. రోజ రోజుకు ఈ వైషమ్యాలు ఇలా వృద్ధి అవుతున్నాయి. దీనికి ఆంగ్లో-అమెరికన్ వర్తకపు ఒడంబడిక జర్మనీకి విషాదం కల్గించింది. ఈ ఒడంబడిక ప్రజాస్వామ్య దేశాల విజయముగాకూడ కొన్ని పత్రికలు పొగడుతున్నాయి. యదార్థానికి అంత గాకపోయినా, వర్తకపు ఒడంబడిక రాజకీయాలలోకి దిగి, తనను బలహీన పరుస్తారేమోనని జర్మనీ భయం.

కాలనీలను తిరిగి ఇవ్వరా?

మ్యూనిక్ ఒడంబడిక అనంతరం కాలనీల (వలసదేశాల) సమస్య రచ్చ కెక్కింది. వలస దేశ సమస్య అంటే వలస దేశ స్వాతంత్ర్య సమస్య కాదు. సామ్రాజ్యవాదులు దోచుకొన్న వలస దేశాలను తిరిగి ఎలా పంచుకోవటమా అనేదే నేటి సమస్య. ప్రపంచ యుద్ధానికి పూర్వం జర్మన్ వలసదేశాలు జర్మనీ ఓటమి వల్ల ఫ్రాంసు ఇంగ్లండులకు చెందాయి. అలా చెందిన వాటిలో, బ్రిటిష్‌వారి క్రింద టాంగనీకా, సౌత్‌వెస్టు (నైరుతి) ఆఫ్రికాలున్నాయి. ఫ్రెంచి వారి క్రింద, కామరూన్, నిగేరియా, టోగోలాండ్, ఫ్రెంచిదహోమీ లున్నాయి.

మ్యూనిక్ ఒడంబడికప్పుడు ఈ వలసదేశాల సంగతి హిట్లర్ ఛాంబర్లేనుతో నామ మాత్రంగానే అన్నాడు. కాని ఈనాడు అది తగిన ప్రచారంలోకి వచ్చింది. జర్మన్ పత్రికలు ప్రచారం సాగించాయి. జర్మన్ నాజీ నాయకులు ఉపన్యాసాలు సాగించారు. దక్షిణ ఆఫ్రికాలో నాజీ ఏజంట్లు ఆందోళన మొదలెట్టారు. ఈ ఆందోళనతో ఫ్రాంసు, ఇంగ్లండులలోను, వలసదేశాలలోను కాలనీలను తిరిగి ఇవ్వరాదని ఆందోళన బయలుదేరింది. మ్యూనిక్ ఒడంబడిక ద్వారా ద్రోహమొనర్చిన దలదీర్‌ను సమర్థించిన ఫ్రెంచిరాడికల్ సోషలిస్టులు సైతం "కాలనీలను వదలుకోరాదు" అని తీర్మానించారు.

దక్షిణాఫ్రికా మంత్రి ఆస్వాల్డ్‌పిరా ఈమధ్య బెర్లిన్—లండన్ ప్రయాణాలు అనుమానానికి తావిచ్చినాయి. ఇతడు హిట్లర్ పక్షపాతి. హిట్లరునుకూడా సందర్శించుతాడని ప్రకటించటంవల్ల బ్రిటన్ రహస్యంగా ఏమైనా రాయబారాలు సాగించుచున్నదా యని అనుమానం కలిగి అసంతృప్తి కాంబడమైంది. కాని వలసదేశ మంత్రి కాలనీలు పంచి పెట్టబడవని తెల్పాడు. ఛాంబర్లేను కూడ పార్లమెంటులో 1935 లోని బాల్డ్విన్ కాలనీల గురించి చెప్పిన సమాధానికే అంటిపెట్టుక ఉంటానని—

(మిగతా 19 వ పేజీలో)

బీహార్ రైతు సత్యాగ్రహ విజయం



పంజాబ్ రైతు మహా సభ.

మొదటి పంజాబ్ రాష్ట్ర రైతు మహా సభ, అక్టోబర్ మూడవ వారంలో, సోషలిస్టు నాయకులైన సజ్జన్ జహీర్ గారి అధ్యక్షత క్రింద, లయల్పూరులో జరిగింది. సుమారు 20,000 మంది రైతులు సభకు వచ్చారు. మహాసభలో 28 తీర్మానాలు ఆమోదింపబడ్డాయి. రాష్ట మందలి రైతుల ఋణభారాన్ని పూర్తిగా రద్దుచేయాలనీ; నీటి పన్ను, భూమి పన్ను తక్షణమే సగానికి తగ్గించడానికి రైతులు తీవ్రమైన ఆందోళన ప్రారంభించాలనీ; యిందుకై 5,000 మంది రైతు వాలంటీర్లను తయారు చేయాలనీ; బందోబస్తు కమిటీలు రైతు సంఘాలతో కలిసిపోయి పని చేయవలసిందనీ మొదలైన తీర్మానాలు మహాసభలో ప్యాసు చేయబడ్డాయి. సుమారు 17 జిల్లాల నుంచీ, కొన్ని సంస్థానాల నుంచీ వచ్చిన ప్రతినిధులు వచ్చే సంవత్సరానికి కొత్త కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు. బాబా కేసరిసింగ్ అధ్యక్షుడు గాను, బాబా రూర్‌సింగ్, ఎం. ఎల్. ఏ. ఉపాధ్యక్షుడు గాను, కామ్రేడ్ భగత్‌సింగ్‌బిల్గా ప్రధాన కార్యదర్శి గాను ఎన్నుకోబడ్డారు. ఈఎన్నికలు కాగానే, భగత్సింగ్‌బిల్గా గారిని పంజాబ్ ప్రభుత్వం క్రిమినల్ లా అమెండ్‌మెంటు చట్టం ప్రకారం, స్వగ్రామం విడిచిపెట్టి వెళ్ళకూడదని ఉత్తరువు జారీ చేసింది.

అస్సాంలో పేద రైతులకు రెమిషన్.

అస్సాం రాష్ట్రంలో కాంగ్రెస్ మిశ్రమ మంత్రివర్గం అధికారానికి వచ్చాక రైతులకు యీ క్రింది విధంగా ఉపకారం చేయడానికి నిర్ణయించబడింది. 1938—30 వ సంవత్సరంలో, ఖర్చుకు తగిన రాబడి లేకుండా, దరిద్రము అనుభవిస్తూన్న పేద రైతు లందరికీ మూడవ వంతు పన్ను రెమిషన్ ఈయ బడింది. అంతకన్న మంచి స్థితిలో ఉండేవారికి, చెల్లించే పన్నును బట్టి ఎక్కువగాని, తక్కువగాని, రెమిషన్ ఈయ బడుతుంది. రాష్ట్రం యొక్క ఆదాయ వ్యయపట్టిక ప్రకారం, ప్రభుత్వానికి 10 లక్షల రూపాయలు తరుగు కనబడుతూన్నప్పటికీ రైతులకు పై సదుపాయాలు చేయడానికి ప్రభుత్వము నిశ్చయించింది.

గుజరాతులో రైతు—కూలీ ఉద్యమం

సూరత్ జిల్లాలో, మాండ్వీ తాలూకా రైతులు ప్రారంభించిన శిస్తు నిరాకరణోద్యమం నానాటికీ వృద్ధి చెందుతోంది. నగదులో కాని, ధాన్యంలో కాని, రైతులు జమీందార్లకు శిస్తు చెల్లించడం లేదు. అనేక మార్గాల భయపెట్టి చూచారు. కాని, రైతులు లొంగక ఉద్యమాన్ని వృద్ధి చేస్తున్నారు. శిస్తులు చెల్లించివేయవలసిందని జిల్లా కలెక్టరు కూడా సలహా చెప్పాడు, కాని, రైతులు వినలేదు. జమీందార్ల సొంత కమతాలలో పని చేసే కూలీలు ఈ రైతు ఉద్యమానికి బలం యిస్తున్నారు. అక్టోబర్ 29 వ తేదీనాడు ఇందూలాల్ యాగ్నిక్ గారి అధ్యక్షత క్రింద జరిగిన రైతు సమావేశానికి అనేక వందల మంది కూలీలు కూడా వచ్చి పాల్గొన్నారు. చాలా గ్రామాల్లో కూలీలు సమ్మె ప్రారంభించారు. వెట్టి చేయడం నిరాకరిస్తున్నారు. వచ్చే నెలలో, జిల్లా (సూరత్) రైతు—కూలీ మహా సభను శ్రీ సహజానంద సరస్వతి గారి అధ్యక్షతను జరుపుటకు ఏర్పాట్లు చేస్తున్నారు

మలబార్‌లో రైతుయాత్రలు.

అక్టోబర్ 25వ తేదీని కాలికట్‌లో రాష్ట్రీ రైతు సంఘం సమావేశమైంది. మలబార్‌లో ఉన్న రైతు సంఘాల ప్రతినిధులు అనేకమంది వచ్చారు. సమావేశానికి కామ్రేడ్ తిరుమున్ను గారు అధ్యక్షత వహించారు. టెనెన్సీ చట్టంలో రైతుల కనుకూలమైన విధముగా సవరణలు గావించవలసిందని కోరుటకు మలబార్ జిల్లా కలెక్టరు వద్దకు డిసెంబరు రెండోవారంలో అన్ని ప్రదేశాల నుంచీ రైతు యాత్రలు జరపవలసిందని తీర్మానించారు. మొన్న నవంబరు 16 వ తేదీని రాష్ట్రంలో అనేక గ్రామాలలో టెనెన్సీ ఆక్టు సవరణ దినం జరపబడింది. జిల్లాలో, 10 గ్రామాల నుంచి సుమారు 3,000 మంది రైతులు కలిసి, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి నాయకత్వాన తమ జమీందారు వద్దకు ఊరేగింపుగా వెళ్లి, అక్రమ వసూళ్లు, వెట్టి రద్దు చేయవలసిందని కోరారు. ఈ ఆందోళన చూచి, జమీందారు వెంటనే అంగీకరించాడు. 4,000 మంది రైతులతో కూడిన మరొక రైతు దళం కూడలి జమీందారు వద్దకు యీ విధంగానే వెళ్లి, అక్రమ వసూళ్లు రద్దు చేయాలని, నజరానాలు వసూలు చేయవద్దని అడిగారు. జమీందారు అంగీకరించాడు.

కరిమత్తూర్ తాలూకాలో, 8 గ్రామాలకు చెందిన సుమారు 2000 మంది రైతులు యిదే విధంగా అక్రమ వసూళ్లు రద్దు చేయించవలసిందని తమ జమీందారును కోరగా, అతడు నిరాకరించాడు. రద్దు చేసేవరకూ శిస్తులు చెల్లించడానికి రైతులు నిరాకరించారు. రాష్ట్ర రైతు సంఘ నాయకులు ఉద్యమాన్ని నడుపుతున్నారు.

బీహార్‌లో జమీందార్ల రాక్షస కృత్యాలు

బీహార్ రాష్ట్ర రైతు సంఘాధ్యక్షులైన జదునందన్ శర్మగారి నాయకత్వాన్ని గయా జిల్లా, సాంబె అనే గ్రామంలో రైతులు సత్యాగ్రహం ప్రారంభించారు. సుమారు 1000 యకరాల భూమిని ఆ జమీందారు తనదేనని దబాయించి, రైతుల్ని భూములనుంచి వెళ్లగొట్టుతున్నాడు. దీన్ని ప్రతిఘటిస్తూ రైతులు సత్యాగ్రహం చేస్తున్నారు. జిల్లా కలెక్టరు యీ తగాదాలో కలుగ జేసుకొని ఉభయ పక్షాల వారూ భూమిని దున్నకూడదని ఉత్తరువు యిచ్చాడు. ఈ ఉత్తరువు అమలులో ఉంచడానికి మిలిటరీ దళం ఒకటి ఆ గ్రామానికి పంపబడింది. ఇది కాలక, జదునందన్ శర్మ గారూ మరి ముగ్గురు రైతు ప్రచారకులూ ఆ తాలూకాలో అడుగుపెట్టకూడదని 144వ సెక్షన్ [illegible]

మూంఘీర్ జిల్లాలో ఖూనీ.

మూంఘీర్ జిల్లాలో హలిదీహ అనే గ్రామం ఉంది. అక్కడి రైతులు భూమి దున్నుకొంటూంటే, [illegible] దారు మనుష్యులు కర్రలతోనూ, కత్తులతోనూ [illegible] రైతుల మీద పడి కొట్టారు. ఒకడు చని[illegible] ఇద్దరికి బలమైన గాయాలు తగిలాయి. ఆ [illegible] గగోర్ అనే గ్రామంలో, ఎనిమండుగురు రై[illegible] 107 వ సెక్షన్ (సెక్యూరిటీ) క్రింద పోలీసులు అరెస్టు చేసి, కేసు పెట్టగా, అందరికి [illegible] విధించబడింది. ఆ కేసుకే సంబంధించిన 21 మంది రైతులు ఒక్కొక్కడు రు. 25 ల చొ॥ డిపాజిట్ చేయవలసివచ్చింది,

కాంగ్రెస్ జమీందారు [illegible]

చంపారన్ జిల్లాలో బాబూ [illegible] అనే జమీందారు ఉన్నాడు. ఆయన కాంగ్రెస్ తరఫున బీహార్ శాసన సభకు వెళ్ళిన ఎం.ఎల్.సి. ఒక రోజున ఒక చిన్న గ్రామంలో స్థానిక రైతు సంఘ సమావేశం జరుగుతోంది. ఇందుకై ఒక రైతు [illegible] యిచ్చాడు. కాంగ్రెస్ జమీందారుకు యిది తెలిసింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శితో జమీందారు ఆ గ్రామానికి వచ్చి, "ఈ యిల్లు నాది; యిక్కడ సమావేశం జరపడానికి వీల్లే"దని జబర్దస్తీగా మాట్లాడాడు. రెండవ రోజున జమీందారు గారి గుమాస్తా లక్కడికి వచ్చి, ఇంటిని పూర్తిగా లూటీ చేసి, ఇంటి యజమానిని చితుకకొట్టి, జమీందారు యింటికి అతన్ని లాక్కు వెళ్లారు. అక్కడ, అతని జేబులో ఉన్న మనీపర్సు, ఫౌంటెన్ కలమూ లాక్కుని పోయున్నారట.

ఏమిటి మా అపరాధం?

ముజఫర్ జిల్లాలో, సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకుడు, రైతు సేవకుడు అయిన ప్రదీప నారాయణ గారు కాంగ్రెసు ప్రభుత్వంలో ఒక సంవత్సరం జయిలు శిక్ష పూర్తి గావించి విముక్తి అయి, తిరిగి రైతు ఉద్యమంలోచేరి పని ప్రారంభించారు. విడుదల కాగానే ఆయన ఒక స్టేట్‌మెంటు యిచ్చారు: "మా అపరాధం యేదో గవర్నమెంటు తెలియజేయాలి" అని ఆ స్టేట్‌మెంటులో ప్రశ్నించారు. ప్రభుత్వం మాత్రం జవాబీయలేదు.

సత్యాగ్రహ విజయం.

మూంఘీర్ జిల్లా, [illegible] గ్రామంలో, రైతులు అనేక కారణాలకు సత్యాగ్రహం ప్రారంభించి, ముఖ్యమైన షరతులు అంగీకరించబడినందున సత్యాగ్రహం నిలిపివేశారు.

[illegible]

రాష్ట్రీ [illegible] సమావేశం

యు. పి. కాంగ్రెస్ మంత్రి[illegible] ప్రవేశపెట్ట[illegible] [illegible]

మహా సభ జరిగింది. అనేక వేల మంది రైతులు గ్రామాలనుంచి నడిచి వచ్చారు. సోషలిస్టు నాయకు లైన ఆచార్య నరేంద్రదేవ్ గారు మహాసభకు అధ్య క్షులు. జమీందారీ పద్ధతి నశించి తీరాలనీ; స్వరాజ్యం రాక ముందే యిది జరగాలనీ; [illegible] తీవ్రంగా ఆందోళన జరపాలని [illegible] హెచ్చరించారు. సభలో అనేక తీర్మానాలు ఆమోదించ బడ్డాయి. [illegible] అంతవరకూ జమీందార్లు [illegible] [illegible] జమీందార్లు [illegible] [illegible] స్వాధీనపరచుకొంటూ, రైతుల్ని భూమి [illegible] తొలగించేయడం ఏమాత్రం న్యాయం కాదని, జమీందార్ల యీ అక్రమాలను ఎదుర్కొనడానికి కాంగ్రెసు మంత్రి వర్గం యింతవరకూ ఏమి చేయదలచుకొనుటకు [illegible] గము తెలియజేస్తూ మరొక తీర్మానం; జమీందార్లతో కాంగ్రెస్ నాయకులు ఏవిధమైన ఒడంబడికలూ చేసు కోరాదని యింకొక తీర్మానం మహాసభలో ఆమోదించ బడ్డాయి.

రైతాంగపు బిల్లుపై చర్చ.

ఈ నెల 10 న [illegible] యు.పి. [illegible] గపు బిల్లుపై చర్చ ప్రారంభమయింది. [illegible] వారిచే సూచింపబడిన మార్పుల ప్రభుత్వం [illegible] బిల్లును ప్రతిపాదించారు. ఈ మార్పుల ప్రకారం వ్యక్తులకు రు. 250 ల కంటె ఎక్కువ పేష్కష్ చెల్లించే ప్రతి జమీందారు యొక్క సొంత కమతాలు [illegible] [illegible] ఉంది. అట్టి జమీందార్లు 50 యకరాల కంటె [illegible] సొంత కమతాలు ఉంచుకోవచ్చు:

[illegible] సాగుకు [illegible] [illegible].

రైతు ఆంటావుగా శిస్తు చెల్లించకపోతేనే [illegible] దాను ఆతన్ని తొలగించగలడు.

యు. పి. రాష్ట్రంలో, రు 250 ల కంటె [illegible] పేష్కష్ చెల్లించే చిన్న జమీందార్లు మొత్తం 1.183 వేల మంది ఉన్నారట. బిల్లు వీరికి యేవిధంగానూ బాధించదు. రు. 250 ల కంటె ఎక్కువ పేష్కష్ చెల్లించే 44,000 మంది పెద్ద జమీందార్లకే యిది వర్తిస్తుంది.

కాంగ్రెస్ నాయకులతో యు.పి. జమీందార్లు ఒడం బడిక చేసుకొని, బిల్లులో యింకా మార్పులు చేయించు కుందాం అని ఎన్నో ప్రయత్నాలు చేశారు. కాని పార్ల మెంటరీ బోర్డువారి తుది నిర్ణయానికి తాము బద్ధులై ఉంటాం అని వాగ్దానం చేయనందున, రాజీ సంభాష ణలు విఫలమయాయి. కాంగ్రెసు మంత్రివర్గం బిల్లును అసెంబ్లీలో చర్చకు తీసుకు వచ్చారు. చర్చలో జమీం దార్ల ప్రతినిధులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. చర్చలో పాల్గొన్న షెహ్. జి. వాల్డు అనే ఆంగ్లో ఇండియన్ సభ్యుడు ఒక జమీందారు ప్రతినిధిక వాదు చెప్పుతూ, "జమీందారీ విధానం ఎంత త్వరగా నశిస్తే అంత మంచిది... రైతుల కోరికల కంటె యీ బిల్లు చాలా వెల్లు క్రిందికి దిగిపోయింది" అని ఉపన్యసిం చారు. కాంగ్రెస్ సోషలిస్టు నాయకు డయిన ఆచార్య నరేంద్రదేవ మాట్లాడుతూ, ఈ విధంగా ఉపన్యసిం చారు: "నేడు జమీందార్లు దేశానికి ఆర్థికంగా ఎట్టి మేలు చేస్తున్నారు? దేశం యొక్క ధనవనరు ఏవిధ ముగా వృద్ధి చేస్తున్నారు? జమీందార్లంటే రైతులకూ, ప్రభుత్వానికీ మధ్య ఉండే దళారీలు. శిస్తు వసూలు చేయడమే వీరి పాత్ర. భూమి దున్ని సాగు చేసే రైతుల శ్రమను వారు అనుభవించి భోగ మనుభవిస్తు న్నారు. దేశం యొక్క ఆర్థిక జీవనంలో ఎట్టి స్థానం లేని వీరి [illegible] కాలం ఉండదు....విప్లవం ఒకటి [illegible] [illegible]. ఆ రోజు రాకుండ [illegible] నేను జమీందార్లను హెచ్చ రిస్తున్నాను."

[illegible] యీ విషమావస్థను గురించి ఆలో [illegible] 17 వైశ్య [illegible] [illegible] యు. పి. జమీందార్లు సమావేశమై, [illegible] [illegible] శాసనోల్లంఘనం చేసి, [illegible] [illegible].

[illegible] [illegible] వారు [illegible] జమీందార్లు.

[illegible] అక్రమాలు.

[illegible] మునిసిపల్ తాలూకాలో ఒక అగ్రహారం. రైతుల ఆధీనంలో ఉన్న భూములన్నీ [illegible] [illegible], అగ్రహారందారు జబ [illegible] వాటిల్లోకి తోలిస్తున్నాడు. మొన్న [illegible] రైతుల అక్ర గించారు. పోలీసు సబ్ యిన్‌స్పెక్టర్ ఆయుధసు [illegible] వచ్చి, [illegible] రైతుల్ని [illegible]. మునిసిపు [illegible] వెళ్ళారు. వారిని శాంతితో కట్టివేసి, మునిసిపు అంతా తిప్పారు. [illegible] దాసయ్య గారు, [illegible] వెంకట [illegible] గారు, [illegible] ప్రసాదరావు గారు రైతులను [illegible] వచ్చారు. [illegible] [illegible] ప్రచారం చేస్తున్నారు.

[illegible] జమీందారుగారి అక్రమాలు.

[illegible] జమీందారుగారి ఉద్యోగస్థులు 1946వ [illegible] రైతుల వద్ద శిస్తు పూర్తిగా తీసుకొని, రసీదు [illegible] ఆ ఫసలీకే వసూలు చేయుట: 1347 వ ఫసలీకి [illegible] సంవత్సరంలో యిచ్చిన శిస్తును, [illegible] 1345 వ ఫసలీకి జమ కట్టుకొని 1347 వ ఫసలీ బకాయి ఉంచుట: ఆ బకాయికొరకు రైతుల [illegible] నోటీసులు చేసుకుంటానే, అక్ర [illegible] [illegible] కట్టివేసుకొనుట: [illegible] వసూళ్ళను పుల్లరి వసూలు [illegible] సంవత్సరం వసూలు చేయుట మొదలైన [illegible] చేస్తున్నారు.

[illegible] మొఖాసా రైతులు.

[illegible] తాలూకా, [illegible] మొఖా సాలో రైతులు. మొఖాసాదారుకు తగాదాలు [illegible] 1937 నుంచీ ఉన్నాయి. అప్పటినుంచి రైతుల పైనను కొట్టారు, [illegible] [illegible] ములను లెక్కచేయక, యీరోజువరకు [illegible].

కొద్దికాలముకుంచి మరల అలజడి బయలుదేరింది. కాంగ్రెసు ప్రభుత్వమువారు జమీందారీ చట్టమూ రైతు లకు ఉపయోగపడేటట్లుల చేయుదురని భయపడి, మొఖాసాదారు [illegible] కొట్టింపచు. [illegible] ఎట్టి కోర్టు ఆర్డరులు లేక అక్రమించి, ఎరువులను చెంగి రింపుట, కాపుల తగులబెట్టుట మొదలైన ఆక్షేప ణలు జరిపించి, రైతుల చేత [illegible] [illegible] దాలు చేయించుటకు ప్రయత్నాలు చేయుచున్నారు. తాలూకా పోలీసు ఉద్యోగులు రైతులపైన [illegible] కేసులు పెట్టిరి. మొఖాసాదారుకు [illegible] లించి యుండలేదు. ఈ తగాదాలను జిల్లా పోలీసు [illegible] తెలియజేసినారు. [illegible] వరకు ఏలాటి సహాయం పోలీసు [illegible] లేదు.

X [illegible]

ఆంధ్రజిల్లాలలో అనేకచోట్ల, రైతుల [illegible] [illegible] పేయించుకొని [illegible] [illegible] వచ్చుతే, [illegible] [illegible] [illegible] కనుపించడం లేదు. కనుకనో అధిక [illegible] మన్నట్లు, కృష్ణా జిల్లాలో [illegible] గట్టి. [illegible] 500 [illegible] గణింపబడుతుంటే క్రమేణ [illegible] పోయి యీ సంవత్సరము 531 [illegible] పెట్టారు. పైగా రైతుల [illegible] మేలు చేస్తున్నారని అనుకొనుటకు 11 [illegible] ముగా తీసివేస్తూ 520 పౌన్ల పట్టీగా [illegible] యిదేమంటే అని రైతులు అడిగితే [illegible] లున్నారు. ఇదియును గాక గ్రామములలో [illegible] సాగింపనప్పుడు [illegible] గింపబడే లేదు. వానిని వరిశ [illegible] ఆధారంగా వాడబడుతూన్న ఎత్తు పీ [illegible] దానికి ఏ విధంగా లెక్క కట్టాలో తెలియదు. యీ [illegible] యొన్ని కనిపెట్టి కమీషనుదార్లు [illegible] పట్టీ అంటూ ఒక తరగతి [illegible]. 30 దబ్బాల పట్టీ 32 దబ్బాల పట్టీ యీ [illegible] పురుమా పెండ్లి లేదు. ఒక దబ్బా 16 పేర్లు. [illegible] 20 పేర్లు. యింకొకటి 21. ఇవన్నీ [illegible] లెక్క వేసుకుంటారు. [illegible] కొలపాత్రలమొక్కయు, తూకపు రాళ్ళ మొక్కయు, బండిల మొక్కయు, [illegible] [illegible] తులు వేస్వేరు చోట్ల అమలులో [illegible] అనేక నష్టములకు గురి యగుచున్నారు రైతులు. [illegible] ఆవరేటివు పద్ధతుల ద్వారా సరిమైన క్రయమును రాబ ట్టుకొనవలెనన్న, మద్రాసులోని వ్యాపారములకు వివిధ జిల్లాలలోని తూకములకు ఒక నియతిలేని కారణాన ఏమాత్రము సాధ్యంగాలేదు. ఇటువంటి సమాన తూక ముల [illegible] సమకూర్చి, కప్పును తూకముది, కొలత పాత్రలను ఉపయోగించినందుకు గవర్నమెం టును తెలుపుకొనుటకు రైతులకు ఏవిధమైన వీలును కలిగించి యుండలేదు. అట్టి అధికారాలను రెవిన్యూ ఇనస్పెక్టరు శ్రేణుకు తక్కువ కాని ఉద్యోగస్తుల కియ వలసి యుండునని పూర్వము సత్యనాథము గారు తమ రైతు [illegible] నివేదికయందు తెలిపియుండిరి. అఖిలిండియా మార్కెటింగు ఆఫీసరు గారును మద్రాసు మార్కెటింగు ఆఫీసరు గారును ఇదే భావములను వెల్లడించిరి.

జయప్రదమైన బొంబాయి సమ్మె


హిందూ దేశ కార్మిక చరిత్రలో కనీ వినీ ఎరుగని చైతన్యం.

పి. సి. జోషి (నేషనల్ ఫ్రంటు సంపాదకుడు)

[illegible] వి. [illegible] విప్లవ వార్షికోత్సవ దినం, ఆ దినమే కార్మిక తగాదా చట్టానికి [illegible] ఒకరోజు [illegible] తెలియజేసే సమ్మె. మాది న్యాయమైనదే. సమ్మె నేటిక [illegible] [illegible] చేయాలని తమ యావ [illegible] [illegible] బొంబాయి కాంగ్రెస్

సన్నాహాలు

మహాసేతలు బొంబాయి చేరాయి, ప్రధాని ఖేర్, మంత్రి మున్షి. కార్మిక సభలలో ఉపన్య సించారు. పెద్ద సన్నాహాలు గావించారు. కాని



ప్రధాని మంత్రి ఖేర్

ఆ సభలకు 5 వేల కంటె ఎక్కువ మంది రాలేదు. కాని మా సభలకో 30 వేలకు పైగా వస్తూ ఉండేవారు.

మంత్రి వర్గం 13 లక్షల కరపత్రాలు అచ్చు వేయించింది. కొన్ని తగలబెట్ట బడినాయి. కొన్ని కార్మిక సంఘ ఆఫీసులకు చేరాయి. కొన్ని మిఠాయి పొట్లాలను.... బొంబాయి రాష్ట్రీ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కూడా 1 లక్ష 20 వేల కాపీలు అచ్చు వేయించింది. మా కామ్రేడ్స్‌ను వెళ్ళిన చోట్లల్లా, "ఇంకా గావాలి, ఇంకా గావాలి" అని అడిగేవారు. ఏంచేస్తాం: "చదివి ఇంకొకరి కివ్వండి. మీకు కావాలసినన్ని కరపత్రాలు వేయించడానికి డబ్బు ఎక్కడిది" అని చెప్పేవాళ్లు.

కార్మిక ప్రదేశాలకు 'దేశసేవికల' (స్త్రీ వాలంటీర్లు) ను పంపింది కాంగ్రెస్. కార్మికుల మర్యాదగా తప్పుకొని తమ స్త్రీలను వాదించ డానికి పంపేవారు. "సోదరీ: మీరు మా స్థితిలో ఉంటే మీ కర్తమయ్యేది మా విషయం. మా వాళ్ల సమ్మె చేయకపోతే మాజీతాలు ఏమవు తాయి: లాల్‌బావుటా (ఎఱ్ఱజండా) యూనియన్ నాశనం అయితే మా తరపున పోట్లాడే దెవరు:" అని అనేవారు. దీనికి ఏమి చెప్పాలో దేశసేవికలు పాఠం నేర్చుకొని రాలేదు. కార్మిక స్త్రీలు వాదించగలరని వాళ్లు ఊహించలేదు. "ఇది కాంగ్రెస్ మంత్రుల బిల్లు. కాంగ్రెస్ మీ క్షేమానికి వ్యతిరేకంగా చేస్తుందా:" అని ఆ దేశసేవిక అనేవారు. కార్మిక స్త్రీ లిలా సమాధానం చెప్పేవారు. "మా నాయకులను మేము నమ్మవద్దా:" దేశసేవికలిలా ముగించే వారు. "సమ్మె ఉండకూడదని గాంధిగారి శాసనం". కార్మిక స్త్రీలు "మా గొంతులు ఎలా కోసుకో నియ్యగలం: మా నాయకులను ఎలా త్యజించగలం:" అని జవాబిచ్చేవారు. దేశ సేవికలు అక్కడ వుల్లా ఇంకో గదిపక్కనైనా వెళ్ళకుండా మరో 'ధర్మశాల' వద్దకు వెళ్ళే వారు. కార్మిక బాల బాలికల గుంపులు వాళ్ళను చుట్టవేసి "లాల్ బావుటాకీ జై" అనేవాళ్ళు. ఒక్క వారంలో దేశసేవికల ఉత్సాహం తగ్గి పోయింది. ఇక "లౌడ్ స్పీకర్ లారీ"లు తీసు కొన్నారు.

సమ్మెకు పూర్వం 15 రోజుల క్రిందటే బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు, 5 లారీలు తీసు కొంది. అన్నిటికీ లౌడ్ స్పీకర్లు (దూరశ్రవణ యంత్రాలు) అమర్చారు. బిల్లుకు అనుకూలంగా నినాదాలు పలుకుతూ లారీలలో తిరిగారు, కాని ఇది సమ్మెకు అద్భుతమైన ప్రచారం చేసింది. కార్మికులు గుంపులు గుంపులుగా కాంగ్రెస్ లారీ చుట్టూ మూగేవారు, మళ్ళా కార్మిక నినా దాలు పలికేవారు. కార్మికులు లేని ప్రదేశా లలో, కాంగ్రెసువారి నినాదం ఇది "సమ్మె కాంగ్రెసుకు వ్యతిరేకం. సామ్రాజ్యవాదుల ఏజంట్లు, విప్లవ ప్రతిఘాతకులు ఈ సమ్మెను లేవదీశారు. ఇది హింసను ప్రోత్సహించడానికి ప్రారంభిస్తున్నారు."

సమ్మెకు వ్యతిరేకంగా మరో లారీ తిరి గింది, అది 'కండాల్కర్'-'అల్వే' మనుషు లది. దాని పురటండా ఎవరిపై మోసగించలేదు. వాళ్ళు కార్మికోద్యమం నుండి 3 ఏళ్ళ క్రిందటే వెళ్లివేయ బడ్డారు. కార్మికులకు "వీళ్లు యజ మానుల డబ్బు తిని సమ్మెల నాశనం చేసే ఏజంట్లు" అని తెలుసు. వీళ్ల కూడా పైని [illegible] దాకే గాక కమ్యూనిస్టులను తిట్టసాగారు. ఇది కాంగ్రెసునే గాక, కాంగ్రెస్ గౌరవాన్ని కూడ తగ్గువర చింది. "కండాల్కర్ లాంటివాళ్లే బిల్లును సపోర్టు చేస్తే, ఇక ఈ బిల్లు ఎంత చెడ్డదో" అని కార్మికులు తమలోతాము అను కొన్నారు.

"మనకూడా మన స్వంత లారీ ఒకటి ఉండాలి" అని కార్మికులు డిమాండ్ చేశారు "మనల్ని సూర్పి చెడుగా చెబుతున్నారు కార్మి కేతర ప్రదేశాలలో. ఇది సాగనీయరాదు." అన్నారు మన కామ్రేడ్స్. (Rank and File) బొంబాయి ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కమ్యూనిస్టు జనరల్ సెక్రటరీ మిరా జకర్ "డబ్బు ఎక్కడిది:" అంటూ గొంతు చించుకున్నారు. వాళ్ళందరూ తిరిగి డబ్బు వసూలు చేశారు.

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు పెద్దలు 'లౌడ్ స్పీకర్‌వాలాన్' వద్దకు వరుగెత్తి మాకివ్వ వద్దని చెప్పారు. ఇలాంటి విషమదశలో మాకు లారీ దొరక్కపోవచ్చు: కాని, మిరాజకర్ పూనా పరుగెత్తాడు. ఎలాగయితేం మాకూ ఒక లారీ దొరికింది. కాని రెండు రోజులే. అందు లోను 1 గంట నుండి 6 గంటల వరకు.

పత్రికల తమ పాత్రను, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మీటింగులు జరగకపోయినా జరిగినట్లు ప్రచు రించాయి. మా అభిప్రాయాలను కాపుంటుందని మేము తలచలేదు. కాని మా వార్తలను అణచివేశారు. లేదా అబద్ధాల పుట్టతో ప్రచు రించారు. "మరాఠీ" అనే కాంగ్రెసు దిన పత్రిక, బొంబాయి కాంగ్రెసు సోషలిస్టుల (వీరు కూడా సమ్మెకు వ్యతిరేకమే) 'జనతా' అనే మరాఠీ వార పత్రిక కార్మికులకు ఉచి తంగా పంచిపెట్ట బడింది. ఇలాంటి విషమ పరిస్థితులలో మొదటి "ప్రోలిటేరియన్" దిన పత్రిక "క్రాంతి" దయ్యంలా పనిచేసింది. వెల వద్ద మొదటి రోజుననే మేము అచ్చు వేయగల పత్రికలన్నీ అమ్ముడుపోయాయి. పెట్టుబాడి దారు పత్రికల్లూ: కాంగ్రెసువారూ ఎక్కువగల గిర్‌గావ్ లోనే 'క్రాంతి' సర్క్యులేషన్ మూడు రెట్లు హెచ్చింది.

ఇలాంటి వార్తలే మరికొన్ని మాకు ధైర్యం కల్గించాయి. ప్రధాన మంత్రిగారి నేషనల్ గార్డ్స్‌ను (ఇది కార్మికుల పలంటీర్ల దళంకాదు, కార్మికేతరులది.) సమ్మెకు వ్యతిరేకముగా జరిపే సభలను ఆర్డర్‌లో ఉంచడానికి కోరారు. ఆ సంఘానికి ధనసహాయం కూడా చేస్తామని మంత్రివర్గం ఆశ పెట్టింది. కాని ఆ వలంటీర్లు తిరస్కరించారు ఆ బహుమానాన్ని!

ఇతర ప్రదేశాలనుండి 300 సాయుధులైన పోలీసుల రప్పించబడ్డారు. ప్రత్యేకంగా ఒక పోలీసుల శిబిరం ఏర్పరిచారు. దాని అర్థం ఏమిటో మాకు తెలుసు.

మాకు కాళ్లు చేతులున్నాయి. నోరూ వాయీ ఉంది. వాటికి తగిన పని చెప్పాం.

"కార్మిక తగాదా చట్టానికి సంబంధించిన మీటింగులు (సుమారు లక్ష మంది దాకా హాజ రైనవి) శనివారంలోగా (5 నవంబరు) 150 కి పైగా జరిగాయి. ఇవిగాకుండా కాంగార్ మైదాన్‌లో 85 వేలవరకు జనం వచ్చిన రెండు ర్యాలీలు జరిగాయి."

— భారతజ్యోతి 6 నవంబరు.

మరుసటి ఆదివారం మా చివర ర్యాలీ. ఆ మరునాడే సమ్మె. మిరాజకర్‌కు స్నానం లేదు. గడ్డం చేసికోలేదు. వృద్ధుడు చింతలో మున్గి ఉన్నాడు. "ఏమిటి విశేషాలు, మిరాజ కర్" అని అడిగాను. అలసటంతా ఎగిరి పోయినట్లు "సమ్మె జయప్రదమై తీరుతుంది" అని అన్నాడు.

"డాంగే ఏమిటి కథ:" అని అతని వైపు తిరిగాను. కమ్యూనిస్టు అందరి మనస్సులలోను ఉన్న సంగతే బయటికి మాటల్లో చెప్పాను. "ముందు ముందు కార్మిక వర్గంలో కాంగ్రెస్ గతి ఏమవుతుందా అనే నా విచారం, వాళ్ళు కాంగ్రెసుకు వ్యతిరేకమైన సమ్మె అని అను [illegible] [illegible] ప్రచారంచేసిన విధానం [illegible] కార్మికుల గొంతులలో [illegible] [illegible] నం, [illegible] కార్మికులను కాంగ్రెసు నుండి [illegible] [illegible] [illegible] [illegible]

నే సూహించలేదు."

ఇక [illegible] ఇలా అన్నాడు. "[illegible] సంగతి ఆలోచించు. సమ్మె దగ్గరకు [illegible] కొంది. హింస అనే మిథ్య అన్ని మూలలనుండి సృష్టింపబడుతోంది. పోలీసు కమిషనర్ లాఠీలు మోసుకు రావాలడని నిషేధించాడు. దిన పత్రి కలలో ఉద్రేక పూరితమైన వ్యాసాలు ప్రచు రింప బడినయి. వాళ్ల కార్మిక ప్రదేశాలలో



[illegible]

ఇప్పుడు మీటింగు పెట్టడానికే ధైర్యములేదు. వారి లారీ లెక్కచా కన్పడటం లేదు. విజ యవంతమైన సమ్మెను పరిశాన్ని నాశనం చేయా లంటే ప్రజల మనస్సులను భీతావహులను చేయడం కంటె వేరే ఉపాయం ఏముంది:

హింసను గూర్చి కన్పుడు రిపోర్టులు పత్రి కలలో పడటం మాత్రం కాదు. పోలీసులే "అహింసా దినం" అన్నారు. తెలుసా...."

వాళ్ల "కార్మిక్ అక్ యాక్షన్" మీటింగుకు వెళ్ళారు.

బొంబాయి రాష్ట్ర కార్యదర్శి పటేల్‌గారి [illegible] [illegible] వచ్చారు. "వా [illegible] లేమిటి" అని ప్రశ్నించారు. వాళ్ళు ఓడిపోయా రనే తలుస్తున్నారు. పటేల్ స్వయంగా ఒప్పు కున్నారు. [illegible] చెప్పారు. "మేము కార్మికు లను సన్నద్ధులను చేయలేకపోయాం. మేము కార్మికు లలో మన [illegible] దానికి కారణం."

ఆదివారం

ప్రతివాడూ [illegible] కార్నర్ మీటింగులతో ఆదివారం పొద్దు పొడిచింది. "[illegible] [illegible] [illegible] రండి: రేపు సమ్మె చేయండి"

కాంగ్రెస్ [illegible] కార్మిక ప్రదేశాలలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అని అన్నారు.

"కార్మికుల [illegible] [illegible]

కాంగ్రెసుకు వ్యతిరేకంగాదు. కాంగ్రెస్ కార్మికుల కోర్కెలను అంగీకరించింది. తగాదా చట్టమే కార్మికులకు వ్యతిరేకం. కార్మికులనూ వారి సమ్మెనూ, ప్రోత్సహించటం ప్రతి గౌరవ కాంగ్రెసువాదికి కర్తవ్యం. కాంగ్రెసు మంత్రులు ఎన్నికల ప్రణాళిక కాలిక్రింద పెట్టి రాచి వైచేటట్లు చేయరాదు. "డౌన్ విత్ ది బ్లాక్ బిల్; సామ్రాజ్య వ్యతిరేక సంఘటన చిరస్థాయి యగుగాక; కాంగ్రెస్ కార్మికుల ఐకమత్యత చిరస్థాయి యగుగాక; సమ్మెను ప్రోత్సహించండి"

కార్మిక విస్తంలోనే జనించిన యువకులు కామ్రేడ్లు పాట్కర్, భిసే, భోస్లే, మా లారీతో కూర్చుని పై విధంగా జవాబుగా ఆణిముత్యాలు బాగ తిరిగాయి; చాలామంచికి నచ్చింది. ఇది ఎర్రజెండా లారీ. పెట్టి బూర్జువా ప్రదేశాల తో జనుల చేతులు కలుపుకో సాగాయి. కార్మిక ప్రదేశాలలో పెద్ద పెద్ద గుంపులు లారీ చాలా దూరంగా ఉండగానే గుమిగూడినయి. ఉత్సాహ పూరితంగా నవ్వారు. నినాదాలకు ప్రతినా పల్కారు. లారీ వెంబడే కార్మికుల హర్ష ధ్వానాలు....

నాలుగున్నరకు మీటింగు. రెండు గంటల కల్లా, కామ్‌గార్ మైదాన్‌కు పోతున్న ఊరేగింపులు పట్టణం నిండా కన్పడుతున్నాయి. బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ లారీ అభిరి ఎత్తివేసింది. "కమ్యూనిస్టులు, అంబేద్కర్ ముఠా పోట్లాడుకొన్నారు, ఇవ్వాళ మీటింగులో కొట్లాటలు జరుగుతాయి. అక్కడికెవరూ పోవద్దు." అని ప్రచారం సాగించారు. ఇది భయపెట్టడాని కని చేశారు. కాని ఫలితం వ్యతిరేకం.

[illegible] మీటింగ ప్రారంభం ముందు, నగరం మైదానం నిండిపో [illegible] సేవకుల గుంపులు, ఊరేగింపులతో [illegible] మీటింగు ప్రారంభమయ్యే సరికి లక్ష మంది ప్రోగయ్యారు. ఇక సమ్మె తప్పకుండా జరుగుతుంది. తీరుతుందని మాకు తెలుసు.

ఒక కార్మికుడు 'ఢప్లీ' అనే అందం పాట ప్రారంభించాడు.

"అగే ఐఫ్
యా మూల మధ్య స్వాతంత్ర్య దా
పారతంత్ర ఐకటాదీ దా
అగే ఐఫ్
సందేశ్ అఖ్ దా...."

ఈ స్వాతంత్ర్య గీతి సందేశం ఒక లక్ష కార్మికుల జాతీయ భావాన్ని ఉద్రేక పరచింది. కాని పెద పత్రికలు నేను సూచించంతా విప్లవ ప్రతి ఘాతకుల పనులే అని వ్రాశాయి.

తరువాత రాంబెర్కర్ పాడాడు. అతనితో పాటు ప్రేక్షకులంతా పాడారు.

"ఇంక్విలాబ్ జిందాబాద్
గూంజే ఆజాదీ కా నాద్
....జిందాబాద్ .... జిందాబాద్"

విప్లవోత్సాహం ప్రేక్షకుల మధ్య ఉప్పొంగింది. కాని దాని నప్పుడే జాతీయ వ్యతిరేకుల కుట్రగా తీర్మానించారు కాంగ్రెస్‌వారు.

బొంబాయి రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జమ్నాదాస్ మెహతా, అసెంబ్లీలో రెండు నెలల నుండి జరిగిన పోరాటాన్ని గురించి చెప్పాడు. ఆ బిల్లులోని క్రూరమైన క్లాజులన్నీ వివరించాడు. సిగ్గు! సిగ్గు!! అంటూ ప్రేక్షకులు అందరూ అరిచారు బిల్లును.

ఇందులాల్ యాజ్ఞిక్ అభిరుచిగా కిసాన్ సభ అభినందనలు కార్మికులకు తెలుపడానికి వచ్చాడు. "కాంగారీ, సేత్‌కారీ ఏక్‌జోత్ విజయాసో" (కార్మిక కర్షక ఐక్యతకు విజయ మగుగాక) అని కేకలు. యాజ్ఞిక్ ఇలా చెప్పాడు.

"ఇది రౌలట్ ఆక్టువంటి క్రూరమైన బిల్లు. రౌలట్ ఆక్టు వచ్చినప్పుడు దేశమంతా అసమ్మతి తెలియజేస్తూ హర్తాళ్ జరిపినది గాంధీగారన్నారు. ఆది రౌలట్ అక్టును ఖండించింది. మీరు పూర్తిగా దేశ హర్తాళ్ జరిపారా, ఈ బిల్లు రద్దు చేసుకొంటుంది. దానిని రద్దు చేయకపోవచ్చు. కాని కాగితంమీద మాత్రం ఉంటుంది."

మిరాజకర్ మరునటి దినం జరగవలసిన దానిని గురించి ఆర్డర్ ఇచ్చాడు. "ఇప్పుడు కార్మి



కామ్రేడ్ మిరాజకర్

కులు కూడా ఈ రాత్రి నిద్రపోరాదు." అన్నాడు.

హస్తవ్యాపన్ను ఎవరూ మధ్య డాంగే లేచాడు. అంత విస్పష్టంగా వినపాగాడు. డాంగే ఇలా అన్నాడు. "రేపు సమ్మె ఉంటుంది దానికి సంచేహించ వలసిన అగత్యం ఇకేమీలేదు. మీరిక్కడకు రావడమే అది తెల్పుతున్నది. ఇతర వర్గాలకూ, ప్రభుత్వానికీ, అనాడు మనం సమాధానం చెప్పాలి. గాంధిగారు గ్రామాలలో మహానుల మరాఠాలు కలవాలని చెప్పుతారు. ఇదిగో ఇక్కడ మనం కలిసాం. మనం కలిసి కూర్చుంటున్నాము. మనం కలిసి పని చేస్తున్నాం. కలిసి పోట్లాడుతున్నాం. ఇది విప్లవ ప్రతిఘాతక యునైటెడ్ ఫ్రంటు ఎలా అవుతుంది? ఇది స్వరాజ్యం కోసం యునైటెడ్ ఫ్రంటు ఎందుకు గాదు? ఎవ్వరు వచ్చి చూసి మన, చేతిలో ముత్తపట్టుకొని బ్రిటిష్ గవర్నమెంటును చెప్పు కొట్టడానికి కార్మికులు తయారుగా ఉన్నారో లేరో చూడమను.

"ఇది బ్లాక్ బిల్లా? జాతీయ బిల్లా? (బ్లాక్ బిల్ అని సభలో కేకలు.) కాంగ్రెసు మంత్రి వర్గం ఏదైనా చెయమనివేస్తే దానిని సభక్తిత వర్యంలం వ్యతిరేకిస్తాం.

"కాంగ్రెసు బ్రిటిష్‌వాళ్ళతో పోట్లాడవలసింది. మనంకూడా అంతే. కమ్యూనిస్టులు ఇది మరచిపోలేదు. మరువరు. మహారాష్ట్ర కాంగ్రెసు ప్రెసిడెంటు శంకరరావ్ దేవ్ నేను సమ్మెను వ్యతిరేకించడం ఉన్నాడు. ముఖ్యి సత్యాగ్రహంలో ఆ అధికారుల క్రూరత్వం ఆయన వీపుమీద ఇంకా మాసిపోలేదు. ఆయన బ్రిటిషు వాళ్ళ పక్షానికిపోడని మనకు తెలుసు. సత్యాగ్రహం దినాల్లో లక్షమందివాళా ఆయన మీటింగుకు ఎందుకు వచ్చారో, నేను 500 మంది కంటె ఎక్కువ కార్మికులెంతకు పోజరు కాలేదో ఆయన్ని ఆలోచించుకోమను.

"కమ్యూనిస్టులు ఐక్యతా మార్గాన్ని అనుసరిస్తారు. అనుసరిస్తున్నారు. ఐక్యతను భగ్నపరచేవారిని క్రిందికి గుంజుతారు. 'మీరు సమ్మె చేసుకొనే కార్మిక హక్కును - సంఘటనపడే హక్కును - ఎదుర్కొని ఐక్యతను భగ్నపరుచు చున్నారు' అని చెబుదాం.

"ఇక్కడ ట్రేడ్ యూనియన్‌ను, అందే ద్కర్‌ను, కమ్యూనిస్టులను అనుసరించేవారు ఒక లక్షమంది ఉన్నారు. కాంగ్రెస్ క్రింద లక్షలకొలది ఉన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకముగా మనం అందరం కలుద్దాం. మనకెవరు తప్పువస్తారో చూద్దాం" (హస్తధ్వనులు మిన్ను ముట్టాయి.)

డాక్టర్ అంబేద్కర్ లేచాడు. నాయకత్వములో ఓటి ఉన్నదన్న ఆబద్ధాన్ని ఖండించాడు. అతడిలా చెప్పాడు.

"కార్మికులందరూ, జాతి మత విభేద లేకుండా పోవాలి. ఇవ్వాళ అందరూ కలిసి వున్నారు. రేపు కలిసి సమ్మెచేస్తారు. కలిసే వుంటారు. కార్మికులు ఐకమత్యంగా ఉంటే దానిని తలిచేవారు కార్మిక శత్రువులు.

ఈ తగాదాచట్టం కార్మికుల కంప్లు తెవాలి. కార్మికులు ఇతరులనుండి ఆశించేదేమి లేదు, వాళ్ల తమ అధికారం ఇతర వర్గాలకు పోకుండా కార్మికులు చూడాలి. అధికారాన్ని హస్తగతం చేసికొని, నిజమైన స్వరాజ్యమను 'మజ్దూర్ రాజ్'ను ఏర్పరచాలి."

ఇదివరకు అంబేద్కర్ కొంచెం విన్నవాళ్లం ఎవరూ అతని మారినస్థితి — కాంగ్రెస్‌పట్ల వైఖరి-చూచి ఆశ్చర్యపడ్డారు. కులతత్వంలో ప్రారంభించక వర్గతత్వంతో మాట్లాడాడు. డొమినియన్ స్టేటస్‌ను వదలి, సంపూర్ణ స్వాతంత్ర్యము-అ తర్వాత ఫైజ్‌పూర్ విధానానికి కాంగ్రెసును ఏశక్తులు ముందుకు త్రోసాయో, ఆశక్తులే ఈ అభివృద్ధిని కూడా తెచ్చాయి, కాని ఆ పెంపు ఎంతో అధికం కాలేదు.

అతని కులంలో కోసిదిగాంధ్రు లేరేలేరన వచ్చు. అందరూ శ్రమపడే కార్మికులే. వర్గతత్వానికి సామీప్యంగా వచ్చాడు కాని స్థిరమైన వర్గసిద్ధాంతానికి అంబేద్కర్ రాలేదు. నేటి జాతీయ పోరాటం ముఖ్యమైన, దృఢమైన వర్గ కలహం అన్నసంగతి అతడు గమనించ లేకపోయాడు. కాబట్టి అతని సమస్య అధికారాన్ని ఎలా వశం చేసుకోవడంగాదు. ఎవరికి అధికారం ఉండాలా అని. వర్గ ఐకమత్యం ఉండాలని అతడు ఒప్పుకొన్నాడు. కాని జాతిమైక్యత కతడంగీకరించలేదు. ప్రజాతంత్ర హక్కుకై పోరాడటానికి వర్గ ఐకమత్యత అవసరమని, అదే జాతీమైక్యతకు దారి తీస్తుం దని మాకు తెలుసుగాబట్టే కమ్యూనిస్టులమగు మేము అంబేద్కర్‌తో కలిసాము.

ఈ మీటింగే ఊరేగింపుగా మారుతుందని మిరజ్కర్ బోధచేశాడు. ట్రోప్యర్సు శాప్కు లాటలు ఉంచకుండా వల్లురు తనవెంట రావాలని తెల్పాడు. అక్షరాలా అతని ఆజ్ఞ అమలుపరచి అద్భుతమగు ప్రోలిటేరియన్ డిసిప్లిన్ చూపెట్టారు కార్మికులు. మైదానం ఖాళీ అయేసరికి గంట పట్టింది. కాని ఎట్టి గడబిడా లేదు తనవంతు వచ్చేదాకా ఎవరూ కదలలేదు.

ఒక్క మైలు పొడుగు ఊరేగింపయింది. మరో 3 గంటలలో జండాలు, దీపాలతో కార్మిక ప్రదేశమంతా నిండిపోయి 7 మైళ్ళ పొడవున ఊరేగింపయింది. వోవ పొడుగునా ట్రాఫిక్‌ను ఊరేగింపు నడిపేవారే కంట్రోల్ చేశారు. ప్రవేశోటా మహోత్సాహంతో హర్షధ్వానాలతో కార్మికులకు స్వాగత మిచ్చారు. మరునటి దినం ఏమి చేయాలో ప్రతి కార్మిక కుటుంబానికి తెలిసి వచ్చింది. మరునటి దినం సమ్మె విషయంలో సందేహం ఉంచుకుని ఎక్కువ మంది సమ్మె కనుకూలురనీ సమ్మెకు వ్యతిరేకులయిన వారికి, కార్మికు లంటే బోధపడింది.

పోర్లీవద్ద ఒక పెద్ద మీటింగు జరిగింది. ప్రతి ఉపన్యాసం ఒక అజ్ఞలాగా ఉంది. సమ్మె జంకోఅక్షము గురించి కార్మికులకు సూచనలీయ బడినాయి. "ధన్యకాల పెద్దనే ఉంచండి. మరునటి రోజు తమ దన్యకాల వదలవద్దని ప్రతి కార్మికుని చేత ప్రతిజ్ఞ చేయించండి. మరునటి రోజున 'మిల్లుగేటు ముందు ఇక చేయ డానికి ఏమీ పని ఉండదాడు. కార్మికులు ప్రతిమాటను తలకెక్కించు కొన్నారు."

మీటింగు అర్ధరాత్రి వరకూ జరిగింది ప్రతివారూ రేపు తన దన్యకాల వద్ద కానే పెద్ద వరకొని వెళ్లారు.

అద్భుతంతోకేపీ విడిచిపెట్టలేదు. నాయకులెవరూ నిద్రపోలేదు. అనేక ముఖ్య ప్రదేశాలకు వెళ్ళి వలంటీర్లకు వివరంగా సూచనలిచ్చారు. తెల్లవారుఝామున నాల్గు గంటలకు, వార్తలు ఒకరి వద్దనుండి ఒకరు తెలిసికోడానికి, సమ్మెను ఏ విధంగా నడపాలో చర్చించుకోడానికి హెడ్ క్వార్టర్సుకు వచ్చారు.

సమ్మె

నవంబరు 7 వ తేదీ పోలీసుల హడావిడితో ప్రారంభమయింది. 5 గంటలకే సాయుధులైన పోలీసులు లారీలతో తిరగ నారంభించారు.

6 గంటలకు మా లారీ సిద్ధమయే సమయములో, ఒక వలంటీరు రొప్పుతుంటూవచ్చాడు. వాళ్లుండేచోట ఇద్దరు వలంటీర్లే ఉన్నారట, 3 మిల్లులు, 4 రోడ్లనూ వారు చూడాలి. ఇంకా కొంత మంది వాలంటీర్లు కావాలి.

'మా హెడ్‌క్వార్టర్సు దగ్గరా ఎక్కువ మందిలేరు. ఇద్దరే ఉన్నారు. ఇంకా మీకెక్కడి నుండి వస్తారు? మీరంత మీరే చూసుకోండి. నడుగెత్తు." అన్నాడు డాంగే. అతడలా పోయాడో లేదో మరొకరు అలాగే వచ్చారు, అలాగే ప్రశ్నించారు. అదే జవాబు.

నాకు అంతగా సులభం అనిపించలేదు. మనకు జనం ఇంత తక్కువగా ఉంటే గెలవడం ఎలా? లౌడ్‌స్పీకర్‌ను తగిలించారు. లారీ వెళ్ళబోతున్నది. వివిధపక్ష నాయకులు, అంబేద్కర్, జమ్నాదాస్ మెహతా, యస్. వి. జోషీ మొదలైన వారున్నారు. నేనూ ఎక్కాను. డాంగే మైక్రోఫోను తీసుకొని ప్రారంభించాడు.

"డౌన్ విత్ ది బ్లాక్‌బిల్;
అనుమతి సమ్మెను జయప్రదం
గావించండి;
ఎర్రజండా గౌరవం కాపాడండి;
మిల్లువైపుకు ఒకరూ పోరాదు;"

ఇంకా మూడుకార్లు మా వెంట వచ్చాయి. ఫోటోగ్రాఫర్ పెండాల్కర్‌కు ఒంట్లో బాగా లేదు. కాని ఈ అవకాశం వదులుకోదలచ లేదు. ఉత్సాహము అతన్ని బంధించింది, అతడూ, అర్. యస్. యస్. (నేషనల్ ఫ్రంటు వ్యంగ చిత్రకారుడు) మోటార్ బైక్‌తో వెంబడించారు.

లారీ పోతూవుంది. డాంగే మైక్రోఫోనుతో మాట్లాడుతూనే ఉన్నాడు. ఒక రోడ్డు వదలి ఇంకో రోడ్డుకు పోతున్నాం. అంతా నిశ్శబ్దం. ఒకచోట ఇద్దరో ఏ పాల మనుష్యులో నిర్బంధించేవారు. ఒక మిల్లు దాటి ఇంకో మిల్లు వద్దకు పోతున్నాం. మిల్లు గేట్లవద్ద పోలీసు ముఠా తప్పమరి ఎవరూ లేరు. ఆలాగే చాకీవాళ్లు, ఒకచోట ఇద్దరో వేరే ఎర్రజండా పుచ్చుకొని వలంటీర్లు. నా గుండె సుళువుగ కొట్టుకొంది. అంతా నిశ్శబ్దంగా ఉంది. వాళ్ళెవరూ లోపలికి పోలేదు. [illegible] సమ్మె ఎలా జయప్రదం కాకుండా పోతుంది? ఎవరైనా [illegible] (బ్లాక్‌లెగ్స్) ఇట్టి లోపలికి పోవటం సులభమే. ఈ పని [illegible] మాత్రమే. డాంగే [illegible] (ఉషాధాయిజాంగే) వల్ల మిల్లులు 7 గంటలకు తెరవాలని విన్నాము. కొంత ధైర్యం చిక్కింది. ఫాండేన్‌లో విన్న ఒక వివాదాన్ని ఆమె మాకు వివరించింది.

"ఫేక్ దో-కాలా క్యాడా ఫేక్ దో" డాంగే దానిలో మొదటి భాగం ఉచ్చరించేవాడు. రెండో భాగం మేమందరం అంటూ ఉండేవాళ్లం.

ప్రదేశాన్ని విడిచి వెళ్లకపోతే పరిస్థితి నిశ్శబ్దంగా ఉన్నాయి. కొన్ని ఆయినా పేరున్న పౌరులాగానే నిర్మానుష్యంగా ఉన్నాయి. పోలీసు వాళ్ళకి కూడా డాంగే వాళ్ళ నినాదాలు అడిగాడు.

"కార్మికులతో పోరాడటంలో తెలివితేటలు చూపండి; అంతేగాక ఇంతవరకు ఉద్దేశించేది సాధించలేము; మీరు మీ విధులన్ని విస్మరించండి. ఎర్రజండా క్రిందకు రండి."

వాళ్ళు మాట్లాడకుండా ఉన్నారు. నేను అవు కోలేకపోయాను. "డాంగే! ఎంతమంది లోపలికి వెళ్ళారో వాళ్ళను అడుగరాదా మైక్రోఫోను గుండా. గొడ్డాలగుండా పొగ వస్తున్నది." అని అన్నాను. డాంగే నా సలహా విని అలాగే చేశాడు. అక్కడెవరూ ఆఫీసర్లు లేకపోవటం వల్ల పోలీసుల వద్దనుండి జవాబు వచ్చింది. "అంతా ఖాళీనే ఉంది. లోపలికెవరూ వెళ్ళ లేదు."

'అమ్మయ్య' అనుకొన్నాను. కాని ఇది వాస్తవమైనదా అని ఆశ్చర్యపోయాను.

లారీ ఒక చోటనుండి ఇంకోచోటికి ఇలా తిరిగింది. నేనేమీ ఆలోచించలేక పోయాను, డాంగే పాటలు వినసాగాను. కార్మికుల గుంపులు రోడ్డుమీద కన్పడుతున్నాయి. లారీలవంక చూస్తూ "కాలా క్యాడా హమాన్ పాడా" అంటూ మందహాసం చేయసాగారు. డాంగే ఇప్పుడు పై వివాదాలు ఇవ్వటంలేదు. అతడు ప్రత్యేక పద్ధతుల ప్రారంభించాడు. ఆ యా ప్రదేశాలలో వెనుక జరిగిన పోరాటాలు తెల్పేవాడు. ఇప్పుడు ఇదివరకులాగానే ఎర్రజండా కీర్తిని పరిరక్షించే విషయమ యని తెలిపేవాడు.

బొంబాయిలోని ప్రతి కార్మిక ప్రదేశమూ వీరపోరాటాల దృశ్యమని ఇదివరకు నేను గుర్తించలేదు. నేను చరిత్రకే మూలకారణమయిన కార్మికుల వీరచరిత్రలను కొంత తెలుసుకొన్నాను.

"వాకీ" చేరుకొనే సరికి కార్మికుల గుంపొకటి మా లారీ చుట్టవేసింది; ఒక ఉపన్యాసం ఈయమని, వాడి ఫోటోను తీసుకోవలసినదని పెండాల్కర్‌ను కోరారు.

వాడి నినాదం ప్రతి పోరాటంలోనూ ఎలా ముందు ఉన్నదీ డాంగే పెండాల్కర్‌కు వివరపరచాడు. నేను మట్టుకు వరికించాను.

పెండాల్కర్ ఫోటోలు తీస్తున్నాడు. వార్తల ప్రోగుచేస్తాడని ఐక్య పత్రికని, కొంతసేపు పెద్ద తరుపుల్లగల కార్మికుని వద్దకు వెళ్ళాను. చంకలోక పిల్ల. ఇంకా ఇద్దరు కుర్రాళ్ళు ధోతి పట్టుకొని ప్రేలాడుతున్నారు. ఇలా సంభాషణ జరిగింది.

"మీ సమ్మె జయప్రదమేనా?
—తప్పకుండా.
ఎంతమంది పనిలోకి వెళ్ళారు?
—ఎవరూ వెళ్ళలేదు, వాళ్ళెలా వెళ్తారు?
ఇవాళ సమ్మెగా.

నేను లారీలో ఉన్నాడు. పత్రికా గుంపులు గుంపులుగా పెకెటింగు జరుపలేదు. మీకు విషయమంతా తెలుసా?

మా ఉద్దేశం ఏమిటి? సమ్మె ఒక నిరాధార మెంటుతో, ఒక మిల్లుతో కాదు. మా అందరికీ చెందిన ఎర్రజండాను కాపాడేందుకు అందరు కార్మికులూ చేసే సమ్మె యిది. మేమందరం దానిని కాపాడి, బ్లాక్ బిల్లును ఓడించాలి. ఎవరూ సమ్మెకు వ్యతిరేకించరు. పోర్లీ మీటింగు నుండి వచ్చాక, ధన్యకాల అంతా తిరిగి ఇవాళ ఎవరూ పనిలోకి వెళ్ళకుండా బందోబస్తు చేశాం. పికెటింగు అవసరము లేదని రాత్రే తెలుసు మాకు. ఇవాళ ఎవరైనా పని ఉంటుందని కాస్త మేము వాళ్ళదారని తలచాం. ఇవాళ 'మీటింగులు, ఊరేగింపులు ఉన్నాయి. త్వరగా కామ్‌గార్ మైదాన్‌కు వెళ్ళాలి. మీ లారీ వస్తుందని తెలియగానే బాలో చాలమంది ఎర్రజండా నుంచి దుమికారు."

నేను ఓడిపోవడమూ, నా పరిస్థితి చూచి, నా మొఖం వంక ఒకసారి చూచి ఎవ్వరూ "రాత్రల్లా నిద్రపోలేదట్టున్నది" అని అన్నాడు.

నేను చాలా సిగ్గు పడ్డాను. కార్మికులు వాళ్ళలో వారికున్నంత విశ్వాసం నాకు కార్మికులలో లేకపోయింది. కార్మిక వర్గ మంతా సమ్మె జయప్రదమౌతుందని తలుస్తుంటే, నేను మాత్రం భయపడ్డాను. ఇక నెమ్మదిగా అతని వద్దనుండి జారుకొన్నాను.


మా లారీకి త్రోవలో ఊరేగింపుల గుంపులు ఎదురయ్యాయి. ఇతర సెంటర్ల వార్తలు మమ్మల్ని అడిగేవారు. వాళ్ళ వార్తలు మాకు తెల్పేవారు. సమ్మె చేయమని చెప్పటం లేదిప్పుడు మా లారీ. ఇప్పుడు విజయవార్తంనే మోసుకెళ్ళుతున్నది.

మేము ఆఫీసుకు 11 గంటలకు చేరుకొన్నాం. "మీకోవార్త బొంబాయి కాంగ్రెసు సోషలిస్టు సమ్మె వ్యతిరేక విధానం దావంతకదే దుమదుమలపోయింది. సోషలిస్టు సభ్యులే అలా చేశారు." అని ఒక కామ్రేడ్ చెప్పసాగాడు. మా వలంటీర్ల కెప్టెన్ 'ఖోండే' ఫెరగస్సన్ రోడ్డుకుండా వెళ్తున్నప్పుడు సోషలిస్టు పార్టీ లేబర్ సెంటర్‌లో ఒక మీటింగుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వారస్కర్ అనే ఆయన చేతిలో లేబర్ సెంటర్ ఆఫీసు చార్జి ఉంది. అతడే సమ్మెదార్లను అభినందించడానికి మీటింగు పెట్ట ప్రయత్నించుచూ మా కెప్టెన్ 'ఖోండే'ను కూడ ఆహ్వానించాడు. వాస్తవిక పోరాటం ఆ కామ్రేడ్‌ను మార్చగల్గింది.

నేను 'దేశపాండే' డెస్కువద్దకు వెళ్ళాను. అతని చుట్టూ రకరకాల రంగుల కాగితపు ముక్కలు, కార్మికు లూవలంటీర్లూ వ్రాసినవి ఉన్నాయి. అవన్నీ సమ్మెను గూర్చిన రిపోర్టులు. ప్రెస్ రిపోర్టర్లు 'కాపీ' ఇవ్వండంటూ పీడించ మొదలెట్టారు. వలంటీర్లు ప్రతి నిమిషం ఏదో వార్త-లాఠీఛార్జి, కొట్టడం గూర్చిన వార్తలు తీసుకు వస్తుండేవారు. కొందరు గాయపడిన వారినే తీసుకువచ్చారు. పెండాల్కర్ కిటికీ అంటిపెట్టుక కూర్చున్నాడు. వాళ్ళందరూ తానెరికి కాకముందే గాయపడ్డవారిని ఫోటోలు తీసుకునేందుకు తొందపడ్డాడు. మా ఆఫీసు హాస్పిటలులోని వెయిటింగు హాలు లాగా తయారయింది. నాయకులు కామ్రేడ్స్ గాయపడ్డవారికి చికిత్స చేస్తూ హాస్పిటల్కు తీసుకుపోతున్నారు.

మధ్యాహ్నం నుండి గాయపడ్డవారిని గురించి వార్తలే నాకు వలంటీర్లు తెచ్చిపెట్ట సాగారు. మిలమిల పరిస్థితులు విన్నాను. ఇదే వార్త అప్పటిదాకా వుంది.

"నా ప్రయాసంగా గాయపడ్డవారినే లారీ ఎక్కించారు. నాల్గు నాల్గు కేంద్రాలను మీరే చూడండి. ఆయా ప్రదేశాలలోని కామ్రేడ్స్ పైననే ఆధారపడింది. అత్యవసరమైనప్పుడే హెడ్ క్వార్టర్సుకు పిలవండి" అని ఆర్డర్లు.



కామ్రేడ్ దేశపాండే

నాయకులు తమ తమ నిర్దిష్ట ప్రదేశాలకు పరువెత్తారు. పత్రికా విలేఖర్లు కూడా వెంట వచ్చారు. నేను ఊహించనంత త్వరితంగా ఘటనలు ఘటిల్లాయి.

దైనందిన పట్టిక విడువగా వ్రాయబడింది సంగ్రహ పఱచాడు దేశపాండే. నాల్గు కాగితాలున్నాయి అతనివద్ద. మొదటిదాంట్లో మీటింగులు; ఊరేగింపులు; లాఠీ చార్జీలు; రాళ్ళు వేయడం; గాయపడినవారి సంఖ్య, పేర్లు; అరెస్టయిన వారిపేర్లు, సంఖ్య; వీటి కేర్లాగు అంతా ఉంది.

కొన్ని వెంటనే దృష్టిలో పడ్డాయి. 'కమతిపురా'లో ఒక దేవాలయం నుండి ఒక కాంగ్రెసు నాయకుని ఇంటివద్ద కార్మికుల ఊరేగింపు పైన రాళ్ళు పడ్డాయి. గోరాప్ దివోలో కూడ, బొంబాయి శాస్త్ర కాంగ్రెసు సభ్యుడగు 'బోర్కార్' మనుష్యులమని చెప్పుకొన్న వారు రాళ్ళు వేశారు. ఒక వి. పి. సి. సి. సభ్యుడు రౌడీలకు వాళ్ళకు త్రావలసినంత సారాయి పోయించాడు.

కామ్రేడ్స్‌తోటి సంభాషణ వల్ల సమ్మె యొక్క మొదటిదశ క్రమంగా గట్టింది. సుమారు 10½ కు ఊరేగింపులు అన్నిచోట్ల నుండి ప్రారంభమయి, మీటింగులతో అంతరయాయి. కార్మికులు చిన్న చిన్న గుంపులుగా చీలి దుకాణ దార్ల హర్తాళ్ ప్రోగ్రాం తీసుకొన్నారు. లాల్‌బాగుకు పారెల్‌కు మధ్యనున్న దుకాణాలన్నీ దాదాపు మూసివేయ బడ్డాయి. మైళ్ళు దాదర్‌కు మధ్యనున్నవి కూడా చాలా మూసివేయ బడినాయి.

దీని తర్వాత కార్మికులతో [illegible] మిల్లులన్నిటిని పోయినం. ఆ మిల్లులో [illegible] లు ఆక్రమించి కార్మికులు తీసుకొచ్చే [illegible]

మిల్లులనుండి ఇంటి కోసం [illegible] లన్నీ రాళ్ళు వేసే కొందరిని [illegible] ప్రారంభించారు. కాళ్ళనుండి లాఠీల [illegible] కార్యక్రమం. కదాపితర్నలు లాఠీల [illegible] పైరింగ్ జరిగా పోతుందేమోనని [illegible] న్నాము. ఇంతలోనే క్రాస్ మిల్లువద్ద [illegible] కాల్పులని వార్త.

వెంటనే కారులో దూకి ఆ [illegible] ప్రదేశానికి పోయాం. రెళ్ళగొట్టబడి [illegible] జన సామాన్యం పోలీసు చేత [illegible] తున్నది.

ఒక్క పోలీసు పురుగు కని [illegible] యతోన్ని జన సామాన్యాన్ని [illegible] నానికి వరుసగా తీసుకెళ్ళారు. ఈ మీటింగు యొక్క విషయ పరిస్థితి [illegible] కార్మికులకు నెర్వనైక్ (నీరులు బోధించటం) చేయడానికి బదులుగా వారు సమ్మె పరిస్థితులను గురించి తెలియజేశారు. ప్రత్యక్షంగా కష్టపడుతున్న మన కర్తవ్యం దశ్యలను గురించి కూడా తెలియజేశారు.

"సమ్మె పూర్తిగా జయప్రదంగా ముగిసింది. విజయాన్ని నాశనం గావించేందుకు, రెచ్చగొట్టు అని ఎత్తు వేశారు.

కార్మికుల కర్తవ్యం వలలో పడకూడదు. కామ్‌గార్ మైదానానికి రండి." అని తెల్పారు.

ఆగ్రహమంతా వర్గ రాజకీయ విద్యగా మార్చబడింది.

[illegible]

ఆఫీసువద్ద కాయకులంతా సమ్మె విజయాన్ని గురించిన వార్తలను లెక్కలను సంగ్రహిస్తు ఉన్నారు. నేను కొన్ని (చాలా తక్కువ అని తాపించినవే) గుప్త పెట్టుకొన్నాను.

బట్టల పరిశ్రమలో 69 మిల్లులలో అరు మిల్లులు మాత్రం పనిచేశాయి. అవైనా కార్మికులు పూర్తిగా రాలేదు. 160 వేలలో 140 వేల మంది బట్టల కార్మికులు సమ్మె చేశారు.

దార్వాతీలోని 5 వేల మంది రేవు పనివారలు సమ్మెచేశారు.

బంగారపు, వెండి తీగ పనివార లందరూ సమ్మెలో చేరారు.

13 ప్రెస్‌లు సమ్మె చేశాయి. అందులో బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు సెక్రటరీగారిది కూడ ఉంది.

5 వేల రామాన్ (ఇండివారి చేసే సేవకుల) గిర్‌గాం, దాదర్‌లో సమ్మెచేశారు. వీళ్ళకి బిల్లు వర్తించదు. ఇదే వాళ్ళ మొదటి సమ్మె. అందులో సానుభూతిగా చేసిన సమ్మె. కారణమూ రాజకీయ సమస్య. వెనుకబడ్డ కార్మికులెంత త్వరితంగా ముందుకు వస్తున్నారు! రామాన్, పారెల్‌కు ఊరేగింపుతో వచ్చారు. 8 సార్లు లాఠీచార్జీ చేశారు; కాని వాళ్ళు చెదరలేదు.

గిర్‌గాంలోను, ఇతర ప్రదేశాలలోను [illegible] కొట్టు పనివాళ్ళు సమ్మె చేశారు.

దేవదాసు

శరత్ బాబు

అనువాదం

౧౫

చంద్రముఖి అశ్వత్థపురం వచ్చి రెండు సంవత్సరాలైనది. వూరు చివర కాస్త ఎత్తుగా ఉన్న చోటు చూసి రెండు గదుల ఇల్లు పూరి కొంప వేసుకున్నది. దాన్ని రెండు గదులు చేసి, ఒకదానిని వంటసామాను పెట్టుకోటానికీ, రెండవదానిని పడుకోటానికీ కూర్చోటానికీ ఉపయోగిస్తూ ఉన్నది. ఇంటికి కొంచెం దూరంగా చేపరా. దాంట్లో నల్లావు ఉంటున్నది. ఇంటి ముంగిలి ఎప్పుడూ శుభ్రంగా ఉంటుంది. రోజూ పొద్దుటే వచ్చి పాలు పితికి కన్నాయి తల్లి పోతూ ఉంటుంది. ఇంటిచుట్టూ అనుపాల తీగె. మెట్లలో రేగుచెట్టు. ఇంటి వెనక ఒక పెరటి తోట. పేడ చేయి ఎదుగుగానే తలుపు—నాలాపాళ్లను పెట్టి [illegible] మెట్టుగా చేయించింది. అక్కడ నీరు ఒప్పు ఇక నెప్పటూ నడుము. ఏనాటాలంటో మట్టి నల్లాలు కురిస్తే పెళ్ళి చంద్రముఖి ఇంటిలోకి ఎక్కడివి. గ్రామస్థులు ఏలా అమర్దాతో పలుసటూ పానయూ పోసుకు వచ్చి నీరు ఇంటికి ఎక్కడుండా కట్ట చేసి పోతారు. ఈ గ్రామంలో అగ్రవర్ణాలవారు ఎవరూ లేరు. గొల్లలు, కిస్తాలు, గవళ్ళు, ఒకటి రైతు రెండు మాదిగ కొంపలు మాత్రం ఉన్నవి.

చంద్రముఖి ఈ గ్రామం వచ్చినాక దేవదాసుకు ఉత్తరం వ్రాసింది. జవాబుగా ఇంకా కొన్ని రూపాయలు పంపారు. చంద్రముఖి ఈ డబ్బు ఊళ్ళో వాళ్ళకు అప్పు పెట్టుతూ ఉంటుంది. ఇబ్బంది వచ్చినప్పుడు వారు ఈమె దగ్గరికే పరుగెత్తుకొస్తూ ఉంటారు: డబ్బు తీసుకు వెళ్తూ ఉంటారు. చంద్రముఖి వడ్డీ తీసుకోదు. దానికి బదులుగా వారు కూరా—నారా పండూ ఫలమూ ఇచ్చి పోతూ ఉంటారు. వడ్డీ అలా ఉంచి అసలు కోసం కూడా ఈమె అంతగా పీడించదు. ఇవ్వలేనివారు అదీ ఇవ్వరు. చంద్రముఖి నవ్వుతూ— "ఇక నీ కెప్పుడూ ఇవ్వను!" అనేది తీర్పుని వారితో.

"ఈ తడా బాగా పంటలెట్టు పీడించు తల్లీ!" అని వారు [illegible] వారు.

చంద్రముఖి దీవించేది. మళ్ళీ పంటలు సరిగా పండేవి కావు. శిస్తుకు జమీందారు ఒత్తిడి పెడితే, మళ్ళీ ఈమె దగ్గరకు వచ్చి ఏడుస్తూ నిలబడేవారు. చంద్రముఖి లోలోపల నవ్వుకుని—"వారుండగా నా కేమి తరుగు" అని అనుకునేది.

కాని అతను ఏడీ? దాదాపు ఆరు మాసాలైంది. అతని దగ్గర నుంచి ఉత్తరమే లేదు. రిజిష్టరు ఉత్తరం రాస్తే తిరిగి వచ్చింది. చంద్రముఖి ఒక గొల్ల కుటుంబాన్ని తన యింటి దగ్గర ఆట్టిపెట్టుకున్నది. భైరవుని కొడుకు పెళ్ళికి వది రూపాయలన్నర బలి ఇచ్చింది: నాగలి ఒకటి కొని పెట్టింది. భైరవుడే ఆ కుటుంబానికి పెద్ద. ఆకుటుంబం ఈమెను అమ్మయిని అనేదే: ఆమె చెప్పినట్లు నడుచుకునేదే.

ఒకనాటి ఉదయం చంద్రమ్మ భైరవుని పిలిచి— "ఇక్కడికి తాలూకాపురం ఎంత దూరముంటుందో ఎరుగుదువా?" అని అడిగింది.

భైరవుడు కాస్త ఆలోచించి—"ఎంతమ్మా! రెండు పరుగులేస్తే కచ్చేరీ వచ్చి కూర్చుంటుంది" అన్నాడు.

"అక్కడ జమీందారు ఉంటారు కాదూ?"

"ఆ, ఉన్నారు. ఈ గ్రామం కూడా వారిదే. మూడు సంవత్సరాలైంది పెద్దాయన చనిపోయి. వారి శ్రాద్ధానికి కొన్ని రోజుల పాటు తిన్నాము. వారికి ఇద్దరు కొడుకు లున్నారు. వారికేమమ్మా మహారాజులు!"

"నన్నక్కడికి తీసుకుపోగలవా, భైరవ్?"

"ఎందుకు తీసుకు వెళ్ళలేను తల్లీ, మీ ఇష్టం వచ్చినరోజున బైలు దేరండి."

"ఐతే ఇవ్వాళే పోదాము, భైరవ్!" అన్నది చంద్రమ్మ ఉత్సుకతతో.

భైరవుడు విస్మితుడై—"ఇవ్వాళనేనా!" అని చంద్రముఖి ముఖం వంక పరీక్షగా చూసి—"అయితే త్వరగా వంట చేసుకో తల్లీ; నేను బండి కట్టుకు వస్తాను" అన్నాడు.

"ఇప్పుడు కాదులే, భైరవ్! నువ్వు బండి కట్టుకు రా" అన్నది చంద్రముఖి.

భైరవుడు ఇంటికిపోయి బండి కట్టించుకుని, కర్ర చేత పట్టుకుని ఒక్క క్షణంలో తిరిగి వచ్చి—"ఇక బైలుదేరండి. కాని మీరు కూడా కాస్త ఎంగిలి పడకూడదా అమ్మగారూ!" అన్నాడు.

"వద్దు భైరవ్! నేనింకా పూజ చేసుకోలేదు. వీలుంటే అక్కడికి పోయినాక చూసు కుంటాను."

భైరవుడు ముందు దోవచూపిస్తూ నడిచాడు. చంద్రముఖి వెనక, చిప్పగప్పల్లో మహా శ్రమపడుతూ నడుస్తున్నది. నడక అలవాటు లేకపోవటంచేత ఆమె పాదాలు బొబ్బలెక్కినవి. ముఖం కందిపోయింది ఎండకు. ఇంకా భోంచేయనూ లేదు. అయినా చంద్రముఖి ఒక్కొక్క చేనుదాటి పోతూనే ఉన్నది. చేలల్లో పని చేసుకొంటున్న రైతులు ఆమె ముఖంవంక ఆశ్చర్యంతో చూస్తూ ఉండిపోయారు.

చంద్రముఖి ఎర్రంచుల చీర కట్టుకున్నది. చేతిని రెండు గాజు లున్నవి. తలమీద ముసుగు. ఒంటి చుట్టూ దుప్పటి. రూము పొద్దు ఉండగా ఊళ్ళోకి చేరారు.

"నీ రెండు పరుగులూ ఇప్పటికి పూర్తి అయినాయా!" అన్నది చంద్రముఖి నవ్వుతూ.

భైరవుడు పరిహాసం గ్రహించలేక—"వచ్చేశాంగా తల్లీ! మీది సుఖపడ్డ శరీరం, మళ్ళీ ఇవ్వాళే తిరిగి రాగలరా?" అన్నాడు.

"ఇవ్వాళేమిటి, రేపుకూడా బహుశా నడిచిరాలేను." అని చంద్రముఖి మనస్సులో అనుకుని—"ఇక్కడ బండి దొరకదా?" అని అడిగింది.

"ఎందుకు దొరకదు తల్లీ, ఎద్ల బండిని పిలుస్తాను."

బండి కుదర్చమని చెప్పి చంద్రముఖి జమీందారుగారి 'మేడ'లో ప్రవేశించింది. భైరవుడు బండి మాట్లాడటానికి వెళ్ళి పోయాడు.

మేడ రెండో అంతస్తులో పెద్దావిడ—ఇప్పటి జమీందారుగారి భార్య—కూర్చుని ఉన్నది. ఒక దాసీది చంద్రముఖిని వెంట పెట్టుకుని అక్కడికి తీసుకు వెళ్ళింది. ఇద్దరూ ఒకరి నొకరు బాగా చూసు కున్నారు. చంద్రముఖి నమస్కరించింది.

జమీందారుగారి భార్య ఒంటిమీద నగలు పట్టనంతా ఉన్నవి. కళ్లల్లోనుంచి అహంకారం పైకి తన్నుతూ ఉన్నది. పెదవులూ పళ్ళూ తాంబూలమూ కాసూ వేసుకోవటం మూలాన నల్లవుడు తిరిగినవి. ఒక బుగ్గ ఎత్తుగా ఉన్నది: బహుశా తాంబూలపు తమ్మ లోపల ఉండవచ్చు. జుట్టు ఎవడున్నా నడినెత్తిన చుట్ట చుట్టింది. బాబుల మాదిరిగా రెండు చెవులకూ సందులేకుండా పోగులున్నవి. ఒక ముక్కున చంద్రవంక; రెండో ముక్కున పెద్ద బెల్లం—బహుశా అత్తగారి ఆనతిలో ముక్కున పెట్టుకుని ఉంటుంది. పొంచు శరీరం; నల్లగా నిగ నిగ లాడుతూ ఉంది. పెద్ద కళ్లు, గుండ్రని ముఖము. నల్లని చీరె కట్టి, సిల్కు జాకెట్టు తొడుక్కున్నది. ఈమెను చూసేటప్పటికి చంద్రమ్మకి అసహ్యం కలిగింది.

చంద్రముఖి కొంచెం వయస్సు మిగిలినదయినా చాలా చక్కనిది. బహుశా పెద్దావిడ ప్రాయం ఒకటే కావచ్చును. కాని పెద్దావిడ దీనికి ఒప్పుకోదు. ఈ గ్రామంలో పార్వతి తప్ప ఇంత చక్కదాన్ని ఆమె ఎప్పుడూ చూడలేదు. ఆమె ఆశ్చర్యంతో—"ఎవరు మీరు?" అని అడిగింది.

చం—"తమ ప్రజనేనండి. కొంచెం శిస్తు బాకీ ఉండి చెల్లించ టానికి వచ్చాను."

పెద్దావిడ లోలోపల సంతోషించి—"అయితే ఇక్కడికి ఎందుకు? కచ్చేరీకి పోరాదా?" అన్నది.

చంద్రమ్మ మందహాసం చేసి—"నేను బీదదాన్ని తల్లీ! పన్నంతా చెల్లించలేను. మహా దయగలవారని విని తమ దగ్గరికి వచ్చాను. అనుగ్రహించి కొంత మాఫీ చేయిస్తే, చెల్లించిపోతాను." అన్నది.

ఈ మాట పెద్దావిడ తన జీవితంలో ఇదే మొదటిసారి వినటం; ఆమెకు దయ ఉన్నదట! శిస్తు మాఫీ చేయించగలదట! ఇంకేం, ఆమెకు చంద్రముఖిమీద ఎన్నడూలేని దయ కలిగింది.

"అదే, అమ్మాయీ! రోజూ వన్ను ఎందరో వచ్చి వేధిస్తూ ఉంటారు. ఎంతో డబ్బు వదిలివేస్తూ ఉంటాము; లే దనలేను. అందు కనే మా వారు నన్నెప్పుడూ కోప్పడుతూ ఉంటారు! సరే కాని, నీ బాకీ ఎంత?"

"ఎక్కువ లేదు తల్లీ. రెండు రూపాయలే. కాని మాకు అదే గగనం. ఇవ్వాళ పగలెల్లా నడుస్తూ వేస్తూ ఇంతదూరం నడిచి వచ్చాను."

"అయ్యో, మీవంటి వారికి రెండు రూపాయలంటే ఎంత? బిందూ, ఈమెను తీసుకు వెళ్లి మేనేజరు గారితో నేను చెప్పానని చెప్పి రెండు రూపాయలూ తీసివేయించు! ఆ, మీ ఇల్లు ఎక్కడ అమ్మాయీ?"

"అశ్వత్థపురం అనే గ్రామం. మీ ఇలాకాలోదే. సరే కాని, అమ్మగారూ, ఇప్పుడు జమీందారు ఇంట్లో లేరా?"

"ఇక్కడ లేమిటి పాపం! ఇంకా రెండు రోజులుంటే అంతా మాదే అవుతుంది."

"ఏలా తల్లీ! చిన్నబాబు [illegible] అక్కడున్నాడా?" అన్నది చంద్రముఖి ఉద్విగ్నతతో.

పెద్దావిడ మందహాసం చేసి—"అంతా మాకు తాకట్టు పెట్టారు. మా మరిది ఇక నిదానే. [illegible] కలకత్తాలో ఉంటున్నాడు. ఎంత డబ్బు [illegible] ఉన్నదో!" అన్నది.

చంద్రముఖి ముఖం వాడిపోయింది. కాసేపు ఊరుకుని— "చిన్న బాబుగారు ఎప్పుడూ ఇంటికి రారా అమ్మగారూ?" అని అడిగింది.

"ఎందుకు రారు? డబ్బు అవసరమైనప్పుడు వస్తారు, తాకట్టు పెట్టి తీసుకు పోతారు. రెండు మాసాల కిందట ఒకమాటు వచ్చి పన్నెండు వేల రూపాయలు తీసుకువెళ్ళారు. చస్తే రక్షణ కూడా లేదు. ఒంటి నిండా రోగాలు. ఛీ, ఛీ—"

> "చక్రపాణి"
> అనువాదం

చంద్రమ్మ కంపించింది. "వారు కలకత్తాలో ఎక్కడ ఉంటారు?" అని మలిన ముఖంతో అడిగింది.

పెద్దావిడ నొసలు చిట్లించి—"పాడు రాత, అది ఎవ్వరికి తెలుస్తుంది? ఏ హోటల్లోనో తిని, [illegible] కొంపలోనో పడి ఉంటారు—అది ఏకి తెలుసు అతని పాపానికి తెలుసు!" అన్నది నవ్వుతో.

"ఇక నేను వెళ్తాను" అన్నది చంద్రమ్మ చప్పున లేచి నిలబడి.

పెద్దావిడ ఆశ్చర్యంతో—"వెళ్తావా?" అని బిందును కేక వేసింది.

"అక్కర్లేదు తల్లీ! నే నొక్కదాన్ని కచ్చేరీకి పోగలను" అని నెమ్మదిగా బయలుదేరింది. బయటకు వచ్చేవరకు ఆమెకోసం భైరవుడు కని పెట్టుకుని ఉన్నాడు. ఎడ్లబండి సిద్ధంగా ఉన్నది. ఆ రాత్రే చంద్రమ్మ ఇంటికి తిరిగి వచ్చింది.

ఉదయాన మళ్ళీ భైరవుని పిలిచి— "నేను కలకత్తా పోవాలి, భైరవ్! నువ్వు ఎలానూ రాలేవు. నీ కొడుకును తీసుకుపోతాను. ఏమంటావు?" అని అడిగింది.

"మీ ఇష్టం తల్లీ. కాని కలకత్తా ఎందుకు, ఏమన్నా అవసరమైన పని ఉన్నదా?"

"అవును భైరవ్! అవసరమైన పనే ఉన్నది."

"మళ్ళీ ఎప్పుడొస్తారు అమ్మగారూ?"

"ఆ సంగతి చెప్పలేను భైరవ్! వస్తే వెంటనే రావచ్చు, లేకపోతే కొంత ఆలస్యం కావచ్చు. ఒకవేళ అసలు రావటమే పడకపోతే నా ఆ స్థలం నువ్వు తీసుకో."

భైరవుడు మొదట నివ్వెరపోయాడు. తర్వాత అతని కళ్లల్లో నీరు తిరిగింది.

'అదేమి మాటలు తల్లీ! మీరు లేకపోతే ఈ గ్రామంలో ఒక్కడు కూడా బ్రతకడు!' అన్నాడు.

చంద్రముఖి కళ్లల్లో కూడా నీరు తిరిగింది— 'అదేమిటి భైరవ్! నేను ఇక్కడికి వచ్చి రెండు సంవత్సరాలేగా అయింది! అంతకు పూర్వం మీరు బ్రతికి లేరా?'

దీనికి జవాబు మూర్ఖ భైరవుడు చెప్పలేకపోయాడు, కాని చంద్రముఖి అంతర్యంలో అంతా గ్రహించింది.

భైరవుని కొడుకు రాముడు వెంట రావటం స్థిరపడింది. చంద్రముఖి బండిలో అవసరమైన సామాను పెట్టి బండి ఎక్కి పోతూ ఉండగా, ఈమెను సాగనంపటానికి వచ్చిన గ్రామస్థులందరూ ఏడవ నారంభించారు. చంద్రమ్మ కళ్లలోకూడా నీరు తిరిగింది.

"పాడు కలకత్తా! దేవదాసు కోసం వెళ్తు న్నాను, కాని లేకపోతే నన్ను కలకత్తాకు రాణిని చేస్తానన్నా వీరి ప్రేమను విసర్జించి వెళ్ళేదాన్ని కాను." అని మనస్సులో అనుకున్నది.

చంద్రముఖి మర్నాడు క్షేత్రమణి ఇంటికి వచ్చి దిగింది: పూర్వం ఈమె ఉన్న ఇంట్లో ఎవరో క్రొత్తవాళ్లు ఉంటున్నారు. చంద్రముఖిని చూడగానే క్షేత్రమణి విస్తుపోయి—"నువ్వా చెల్లీ! ఇన్నాళ్ళనుంచీ ఎక్కడ ఉంటున్నావు?" అన్నది.

"అలహాబాదులో." అన్నది చంద్రమ్మ నిజం దాచి.

క్షేత్రమణి ఆమెను ఎగాదిగా చూసి—"నీ నగలన్నీ ఏమయినవి?" అన్నది.

"అన్నీ వున్నవి." అన్నది చంద్రమ్మ నవ్వుతూ.

చంద్రముఖి ఆనాడే దయాళ్ దగ్గరికి పోయి—"నాకింకా ఎంత రావలసి ఉంటుంది, దయాళ్?" అని అడిగింది.

దయాళ్ చిక్కులో వడ్డాడు:—"అదే ఇంకా అరవయ్యో, డెబ్బయ్యో రావలసి ఉంటవి. నాలుగైదు రోజుల్లో వసూలు చేస్తాను అమ్మాయి!" అన్నాడు.

"ఇప్పుడు ఆ డబ్బుతో నాకేమీ అవసరంలేదు. నాకు కొన్ని పను లున్నవి, చేసిపెట్టు."

"ఏం పనులు?"

"నువ్వు రెండు రోజులు పని చెడవలసి ఉంటుంది. మా పేటలో ఒక యిల్లు అద్దెకు కుదర్చాలి—తెలిసిందా?"

"తెలిసిందమ్మాయీ!" అన్నాడు దయాళ్ నవ్వుతూ.

"మంచి ఇల్లు మాట్లాడాలి. చక్కని మంచం, పరుపూ దిళ్ళూ దీపాలూ, పటాలూ, బీరువా—తెలిసిందా?"

దయాళ్ తల ఆడించాడు.

"అద్దం, దువ్వెనా, రెండు అద్దకం చీరెలూ, ఒక సిల్కు జాకెట్టూ, మంచి గిల్టు నగలు ఎక్కడ దొరుకుతాయో చెప్పగలవా?"

దయాళ్ చోటు చెప్పాడు.

"అయితే ఒక పెట్టె మంచిదిగా చూచి కొనాలి—నేను కూడా వెంట వస్తాను." అని నవ్వుతూ—"మరి ఇంకా ఏమేమి కావాలో నీకు తెలుసుగా! ఒక దాసీని కూడా కుదర్చాలి." అన్నది.

"ఎప్పటిలోగా అమ్మాయీ?"

"ఎంత త్వరలో అయితే అంతమంచిది. రెండు మూడు రోజుల ఆలస్యమైనా ఫరవాలేదు." అని అతని చేతికి వంద రూపాయల కాగితం, ఒకటి యిచ్చి—"బాగ చూడలేదు. నాణ్యమైన సరుకుకొను." అన్నది.

మూడోనాడు చంద్రమ్మ క్రొత్త ఇంట్లోకి వెళ్ళింది. ఆ పగలంతా రాముని తోడ్పాటుతో తన యిచ్చవచ్చినట్లు అలంకరణ ప్రారంభించింది. ముఖం సబ్బుతో కడిగి, పౌడరు అద్దుకుంది. కాళ్ళకు పారాణి పెట్టుకొని, తాంబూలం వేసుకుంది. తర్వాత నగలు పెట్టుకుని, జుట్టు దువ్వి, అద్దకం చీరె కట్టుకున్నది. ఎన్నాళ్ళనుంచో సంస్కారం ఎరగని జుట్టును మరల దువ్వి, నెత్తిన కొండి చుట్టచుట్టింది. అద్దంలో ముఖం చూసుకుని లోలోన నవ్వుకొని—"ఇంకా ఏమేమి రాసిపెట్టి ఉందో ఈ పాడు నొసటను!" అనుకున్నది.

పల్లెటూరి రాముడు ఈ క్రొత్త అలంకారాలూ, [illegible] గాలరాయి—"ఇదేమిటి అక్కయ్యా!" అని అడిగాడు.

చంద్రమ్మ నవ్వుతూ—"ఇవ్వాళ నా అత్త వస్తారు [illegible]" అన్నది.

రాముడు విస్మయంతో చూస్తూ ఉండిపోయాడు. [illegible] అయినాక క్షేత్రమణి చూసుపోకడు వచ్చి—"మళ్ళీ ఇదేమిటి చెల్లీ!" అడిగింది.

"మళ్ళీ ఇవన్నీ కావలసిందేగా!" అన్నది చంద్రముఖి [illegible] చేస్తూ.

క్షేత్రమణి కాసేపు అలానే చూసి—"చెల్లికి వయస్సు [illegible] కూడా పెరుగుతూ ఉంది!" అన్నది.

క్షేత్రమణి వెళ్ళిపోయిన తర్వాత చంద్రమ్మ మళ్ళీ వెలుగు [illegible] పగానే కిటికీ వద్ద కూర్చుని రెప్ప వాల్చకుండా రోడ్డు వంక చూడ [illegible] ఖించింది. ఆమె పని ఇదే: దీనికోసమే ఆమె వచ్చింది—ఇక్కడ [illegible] న్నాళ్ళూ ఇదనే చేస్తుంది.

ఎప్పుడన్నా కదాచిత్తుగా క్రొత్తవాళ్ళు వచ్చి తలుపు తట్టు [illegible] ఉండే వారు. ఇంట్లో కూర్చున్న రాముడు పల్లెంటిన పాళంలా-"ఇక్క [illegible] లేరు" అని అప్పగిస్తూ ఉండేవాడు. వెనకటి పరిచయాన్ని బట్టి ఎవరైనా లోపలికి వస్తే చంద్రముఖి వారిని కూర్చోపెట్టి నవ్వుతూ మాట్లాడే [illegible] మాటల సందర్భంలో దేవదాసు సంగతి అడిగేది. వారికి తెలిసేది కాదు. వారు ఊరికనే పోవలసి వచ్చేది. రాత్రి చాలా ప్రొద్దు పోయిన తర్వాత చంద్రమ్మ స్వయంగా బయలుదేరి ప్రతి గల్లీ, ప్రతిద్వారమూ వెదుకుతూ తిరిగేది. ఎవరన్నా ఇంట్లో మాట్లాడుకుంటున్నట్లు తెలిస్తే చంద్రమ్మ తలుపుకు చెవి ఆనించి వినటానికి ప్రయత్నించేది—ఏమేమో మాట్లాడు కుంటూ ఉండేవారు. కాని, ఈమెకు కావలసిన మాటలు వినపడేవి కావు. అప్పుడప్పుడు ఎవరన్నా తాగుబోతులు ఈమెను పట్టుకోవటానికి వెంట పడేవారు: చంద్రముఖి ప్రాణాలు [illegible] పరుగెత్తుతూ ఉండేది. మధ్యాహ్నం ఈమె ఎరిగిన ఇళ్ళకల్లా వెళ్తూ ఉండేది. మాటల సందర్భంలో "మీలో ఎవరన్నా దేవదాసును ఎరుగుదురా?" అని అడిగేది.

"ఏ దేవదాసు?" అని వారడిగేవారు.

చంద్రముఖి కుతూహలంతో దేవదాసును వర్ణించేది:

"పచ్చని ఒళ్లు, గొగ్గుల గొగ్గుల క్రాఫు, తల మీద కుడివైపున తెగిన మచ్చ, చాలా ధనవంతుడు, డబ్బు దుబారాగా ఖర్చుచేస్తూ ఉంటాడు—ఎరుగుదురా, ఎవరన్నా?" అని అడిగేది.

ఎవ్వరూ జాడ చెప్పేవారు కాదు. చంద్రముఖి హతాశురాలై, విన్న పోయిన ముఖంతో ఇంటికి వచ్చేది. చాలా పొద్దు పోయేవరకు మేల్కొని రోడ్డు వంకనే చూస్తూ ఉండేది. నిద్ర వస్తే విసుక్కునేది. "ఇది నీకు నిద్రపోయే సమయమా!" అని మనస్సును హెచ్చరించుకునేది.

ఇలా ఒక మాసం గడిచింది. రాముడు విసిగెత్తి పోయాడు. దేవదాసు ఇక్కడ లేడేమో అని చంద్రముఖికి కూడా సందేహం కలగ నారంభించింది. అయినా అతను మాత్రం వదులుకో లేదు. దేవతల్ని ప్రార్థిస్తూ దినాలు గడుపుతూ ఉన్నది.

నెల పదిహేను రోజులు గడిచినవి. ఆనాటి రాత్రి చంద్రముఖి కోరిక ఫలించింది. రాత్రి పదకొండు గంటలకు వెదకి వేసారి హతాశురాలై ఇంటికి తిరిగి వస్తూ ఉండగా రోడ్డు పక్కను ఎవరో పండుకొని తనలో తాను వాగుతూ ఉండటం చూసింది. చంద్రమ్మ గుండె దడ దడ కొట్టుకున్నది. ఈ గొంతుక ఈమె ఎరిగిందే! కోటిమందిలో ఉన్నా గుర్తించగలదు. ఆ వ్యక్తి పడి ఉన్న చోటు కొంచెం చీకటిగా ఉన్నది. పైగా అతను తన్న భాగి బోర్ల పండుకుని ఉన్నాడు. చంద్రముఖి దగ్గరకు పోయి అతని వంటి మీద చెయ్యి వేసి—"మీ రెవరండి, ఇలా [illegible] ఉన్నా రెందుకు?" అని అడిగింది.

"విను సుఖి! నాదు మనవి, శ్యామసుందరు కోటి దేవ—[illegible] ఛ తను కాని రాగరతో."

చంద్రమ్మ సందేహం తీరింది—"దేవదాస్!" అని పిలిచింది. దేవదాసు ఆ విధంగానే—"ఊఁ, కోటిదేవా" అన్నాడు.

'ఇక్కడ ఏమి చేస్తున్నారు [illegible]

బొంబాయి సమ్మె

(11 వ పేజీ తరువాయి)

2 వేల ఇండియనా నావికులు వాళ్ళ యూని ఫారాలతో వచ్చి, [illegible] మీటింగు జరిపారు. బహుశా ఇదే నావికుల ప్రథమ రాజకీయ సంఘటిత పోరాటం అయి వుంటుంది.

స్త్రీ పనివాళ్ళలో చాలమంది సమ్మె చేశారు.

7.4 వేలమంది దాకా మునిసిపల్ కార్మి కులు సమ్మె చేశారు. 7వ తేదీన బొంబాయికి పాకీవాళ్ళను లేకుండా పోయారు. తోటమాలీలకు తోట్లు [illegible] [illegible] అవసరం లేక పోయింది. ఎలాగయితేనేం, వస్కూసాపు మాత్రం పనిచేస్తున్నవి. మునిసిపల కార్మికుల గుంపు వస్కూసాపు ముందు చేరి సమ్మె నినాదాలు. [illegible] సూచించే వినాదాలు పల్కసాగింది.

అక్కడనో లాఠీచార్జి, పోట్లాట జరిగింది. బోల్షివిక్ మహానేత అమీర్ హైదర్‌ఖాన్, మరికొంతమంది కార్మికులు లాఠీదెబ్బలు తిన్నారు. మిల్లుగోపుల ఎవ్వరూ ఎందుకు పోనీయుంటిని అడిగారు. కాని నేల్లు తలంచేశారు. కొంత గండరగోళం జరిగాక సింబుల్ పోలీసు సూప రింటెండెంట్ ఆయన అంటిక్‌వ వచ్చు వెన్నారు.



కామ్రేడ్ అమీర్ హైదర్‌ఖాన్

కార్మికులు విజయం [illegible] లావి మ్మని కోరారు. వాళ్ళిద్దరూ లోపలికి వెళ్ళారు. సూపరెండెంట్ అడిగారు. లేమన్న బలవంత ముగా లోపల ఉంచుతున్నారని. సమ్మెలో తాము చేరదలచుకొన్నామని కార్మికులు తెల్పారు. "లాల్ బావుటాకీ జై" అనే జయజయ ధ్వానాల మధ్య కార్మికులంతా వస్కూసాపు నుండి బయట వచ్చారు.

"ఒక్క ముస్లింకూడా పనికి వెళ్ళలేదు." అని మనవెన్నవమంది షాహిద్ రిపోర్టు చేశారు. ఇలా అపూర్వ విజయాన్ని ముస్లిం కార్మికు లలో సంపాదించడానికి జువాన్, ఇతర ముస్లిం కామ్రేడ్స్ కారణం.

నవంబరు 7 వ తేదీన బ్లాక్ బిల్లుకు వ్యతి రేకంగా 2 లక్షల కార్మికులు తమ కార్మికుల తాము నిలబడ్డారు. మనం కలలు గన్నదాని కంటెనూ మా సమ్మెకు వ్యతిరేకులయినవారు భయపడిన దానికంటె ఎక్కువగానూ, సమ్మె విజయవంతమైనది.

కిటికీలగుండా చెప్పులు విల్లులు వదేటట్లు ధ్వని వస్తున్నది. తొంగి చూశాను. ట్రాం కార్లమీద కార్మిక యువకుల విల్లలతో నిండి ఉన్నాయి. ట్రాంకార్లమీద ఎఱ్ఱ జెండాలు కట్టారు. కిటికీలగుండా ఎఱ్ఱ జండాలు ఎగుర వేస్తున్నారు. విప్లవ గీతాలు పాడుతుంటూ, విజయ నినాదాలు చేస్తూ జండాలనూప సాగారు.

ప్రచారం చేయడానికి మాకు ఒక్క కారే ఉంది. కాని పిల్లలు, పారెల్‌లో పోతున్న ప్రతి బస్సూ, ప్రతి ట్రాముగా ఉపయోగించి విజ యోత్సవాన్ని చేయగలిగారు. ఒక్క ప్యాసింజర్ కూడా చెప్పులు విపలేదు. గాయ పడలేదు.

ట్రాం కండక్టర్లు ఏమీ అడ్డు చెప్పకుండా లోపలికి రానిచ్చారు.

పోలీసుల సంఖ్లగిలింతలు చూస్తే విజయ వంతమైన ఈ సమ్మె పోరాటపు ఉత్సాహం వీరికికూడా వచ్చుకొన్నదని తెలియవేసింది.

కొంచెం పెద్ద వయసుగల కార్మికుల గుంపులోకి వెళ్లాను. ప్రొద్దున కప్పించిన "పెలవు వస్తే ఉండే కులాసా లాంటి కులాసా" కప్పించ లేదు. ఏదో ఆలోచిస్తూ తీవ్ర దృష్టితో కప్పిం చారు. వాళ్ల మనస్సుల్లో "బ్లాక్ బిల్....మల్లా అనే లాఠీలు .... తుపాకి గుండ్లు కూడా.... ఇదంతా కాంగ్రెస్ మంత్రిత్వం క్రింద .... ఇక కాంగ్రెస్ నేమి చేయాలి...." అని లాంటివ మాయితోంది.

వారిని విడిచిపెట్టి కామ్‌గార్ మైదాన్‌కు వెళ్లే సంధు ప్రక్కన నిలబడ్డాను. ఊరేగింపు లలో వరుసలుగా, వాచెన్‌గా, అంతులేని గుంపు లుగా కార్మికులు వస్తున్నారు. అన్ని రోడ్లూ ఈ ఇరుకు సందుకే దారి తీస్తున్నట్లున్నవి. పై మాటలు ఇంకా నా చెవుల్లో గింగురు మంటూనే ఉన్నాయి. కొంతసేపు కార్మికుల నుండి నా దృష్టి మరల్చుకొన్నానని తలచాను. పక్కనలోనే ఇండియన్ పోలీసు ఆఫీసర్ కప్పిం చారు. అతని దగ్గరకు వెళ్ళి "సమ్మెను గురించి నీ అభిప్రాయం ఏమిటి" అని ప్రశ్నించాను. ఆశ్చర్య పడ్డారు.

"మీరే గెల్చారు. కాని ఈ విషయమయి నే నే అభిప్రాయమూ కల్గి ఉండరాదని మీకు తెలుసుగదా."

"దాన్ని పోనీయండయ్యా: మనిషీ మనిషీ మాట్లాడుకున్నట్లు మాట్లాడుకొందాం. నీ అభి ప్రాయం ఏమిటి: సమ్మె శాంతియుతంగా ఉన్నదా లేదా"

"నేను తలచిన దానికంటె చాలా శాంతి యుతంగా ఉంది."

"నీ సహోదరులు—పై ఉద్యోగస్థులకు అభినందనా అవసరం గదా"

మైదానం చూశాను. హఠాత్తుగా అతన్ని వదలిపెట్టి పోయాను. బజారులో కొంచెము ప్రశాంతి. కామ్‌గార్ మైదానాకు తిన్నగా వెళ్ళాను. ఓ మనుష్యులెక్కడికి వెళ్తున్నారు. ఇసుక వేసినా రాలదు. మీటింగ్ [illegible] పెద్దది. ఒక లక్షకు పైగా ఉంటారు. కార్మిక ప్రజాసామాన్యశక్తి [illegible] ఉన్నది. దాని విజయోత్సవం [illegible].

రష్యా విప్లవం [illegible] వార్షికోత్సవ దినాన మన విజయోత్సవం కూడా [illegible]. మన సామ్రాజ్యాన్ని [illegible] ముందుకు సాగాం.

మీటింగు నినాదాలతో ప్రారంభమయింది:

"రష్యన్ క్రాంతికా జిందాబాద్,
సోవియట్ యూనియన్ జిందాబాద్,
ఇంక్విలాబ్ జిందాబాద్"

ఒక సంఘం కామ్రేడ్ పాడారు.

"లాల్ ఝండేనే అంధేరె మేఁ
ఉజాలా కరదియా"

యూనవ్ ప్రేక్షకులా హర్షించారు. వాళ్ళ ఆనికే మాటలేనాక లీనమైపోయారు.

జెండాకు వందనం చేయడానికి వివిధ కార్మిక సంఘాల పూలహారాలు అర్పించాయి. ప్రతి సారీ ఎఱ్ఱజెండాకు తోరం వేసినప్పుడల్లా, ఒక లక్షమంది ఎఱ్ఱజెండా సైనికులు "లాల్ బావు టాకీ జై" అంటూ హర్షధ్వానాలు చేశారు.

జమ్నదాసు మెహతా గొంతు బొంగురు పోయింది. చాలా కష్టపడి మాట్లాడటానికి యత్నించాడు.

"బి. బి. టి. యు. సి. ప్రెసిడెంటుగా ఈ సమ్మె జయప్రదమై నదని నేను ప్రకటించుతు న్నాను. (విస్తృత కోలాహలం. ధ్వనితగ్గి పోయిందాకా ఆగుతాడు. మళ్ళా మెదలిపెట్ట గానే అతని కంఠం హఠాత్తుగా మామూలు స్థితికి వచ్చింది.) నాగొంతునాకు చెడిగి ఇచ్చారు మీరు. (నవ్వు.) ఇక మాటాడదాను. మొట్ట మొదట మీకు ప్రణామ మొనరించుచున్నాను (మళ్ళా గొంతు బొంగురు పోయింది.)"

నింబ్కర్ "బొంబాయిలో ఇలాంటి విశాల మైన జయప్రదమైన సార్వజనీన సమ్మె జరగ లేదని తెలియ జేశారు. ఇవాళ మీరు బిల్లును ఉరితీశాం. దానివంక చూడండి. [వస్తంభానికి ఉన్న వెల్లుగు ఒక బొమ్మ (బ్లాక్ బిల్లును) వ్రేలా వదీశారు] బొంబాయి కార్మికులను ఏ ప్రభుత్వ మయినా—కాంగ్రెస్ ప్రభుత్వ మయినా—అణచ లేదు. ఎఱ్ఱ జెండాను అమిత గర్వితముగా బొంబాయి కార్మికులేమి చేయాలో అని చూపెట్టారు" అని అన్నారు.

ఏజిలిన్ ఇలా అన్నారు. "రష్యానుండి మనం నేర్చుకొన వలసిన పాఠం ఇదే. ప్రజా సమూహాన్నంతా కార్మికులే సంయుక్త పరచి జార్ ప్రభుత్వాన్ని కూలద్రోశారు. కార్మికుల మరి మనం కలిసి యున్నాం. ఇవాళ బ్లాక్ బిల్లును ఇచ్చిన సమాధానమే రేపు సెషన్‌కు ఇస్తాము."

డాక్టర్ అంబేద్కర్ లేచి ఇలా చెప్పారు "బిల్లును మీ వ్యతిరేకతను ప్రదర్శించారు. అం తటితో పూర్తిగాలేదు. ఇది కాంగ్రెసు గవర్న మెంటుచేత ప్యాస్ చేయబడింది. తప్పకుండా అమలు పరుస్తారు. మీరు కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని క్రిందికి లాగాలి. ప్రతి అధికారం కార్మికులు వశం చేసుకోవాలి. మ్యునిసిపల్ ఎన్నికలు వస్తున్నాయి. అవి మనకు పరీక్ష. కాంగ్రెస్‌కు ఓటివ్వవద్దు. గత 50 ఏండ్లలో సంపాదించుకొన్న కీర్తి అంతా ఈ 15 మాసాలు ఆఫీసులో కూర్చుని కాంగ్రెస్ పోగొట్టుకొంది. నిజంగా కాంగ్రెస్ సామ్రాజ్యవాదంతో పోరాడి నట్లయితే నేను నా చేతులు కల్పుతాను. కాని ఎగతాళి పాట్లతో చేరి హంబగ్‌ను కాను."

తర్వాత డాంగే వంతు వచ్చింది. ఇలా ఉపన్యసించారు.

"నేటి సమస్య మ్యునిసిపల్ ఎలక్షన్లుకాదు. బ్లాక్ బిల్లుకు వ్యతిరేకమైన పోరాటం అంతం కాలేదు. నేడే ప్రారంభమయింది. కార్మికుల ముఖ్య శత్రువెవరో ఈనాడు బయటపడ్డారు. శత్రువు కాంగ్రెస్‌కాదు—పోలీసులు. మన నినా దాలు సాధారణమైనవే. 'బ్లాక్ బిల్లును ఉపసంహ రించుకోండి. మా యూనియన్లు గుర్తించండి. గాంధీయూనియన్లు మా ప్రాతినిధ్యం వహిం చవు. మాకా-యూనియన్లు అక్కర్లేదు."

మీరు అప్రమత్తులై ఉండవద్దు. ఇవ్వాళ విజయమే దానికి కారణం. మీరు తిరిగి వెళ్ళే టప్పుడు రౌడీలు మీపైన పడవచ్చు. వాళ్ల వల్గొట్టకేకే మీరా వలలో చిక్కుకోవద్దు."

మీటింగు ఉత్సాహోద్రేకంతో ముగిసింది. డాంగే మాట్లాడుతున్నప్పుడే మహోచ్చ కార్మి కులపైన 50 రౌండ్లు పేల్చారని ప్లాట్‌ఫారం కద్ద విన్నాను. అప్పుడే గాయపడ్డవారిలో ఒక రిని ప్లాట్‌ఫారం దగ్గరకు తీసుకువచ్చారు. వివ రాలు తెలియవు. డాంగే చెప్పిన జోస్యం నిజమయింది.

అంబేద్కర్ ఉపన్యాసం నాకు కష్టము కల్గించింది. ఇక్కడ సంయుక్త కార్మిక వర్గ విజయం కన్పించుచున్నది. ఒక రాజకీయ సమష్టమైన కార్మిక ఐకమత్య ప్రదర్శనం, మొదటిదశవు రాజకీయ పోరాటమూ కన్పిం చుతూ ఉన్నాయి. సామ్రాజ్యవాదానికి వ్యతి రేకంగా, ఫెడరేషన్ ప్రతికూలంగా, జాతీయ కాంగ్రెసుతో కలిసి చేయవలసిన పోరాటాలు ముందున్నవని డాక్టర్ అంబేద్కర్ ఆలోచింప లేదు. లేదు. ఈ కార్మిక ఐకమత్య విజయం నుండి ఆయన నేర్చుకొన్న పాఠం-ఏమిటి అంటే, వచ్చే మ్యునిసిపల్ ఎన్నికలలో కాం గ్రెస్‌తో పోటీ చెయడం. అందుకే ఈ అనమ్మతి సమ్మె ప్రదర్శనం కాపలవల్సిమైన కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారానికి ఒక మెట్టుగా తోచింది.

నేను వెనుకరోజు నుంచి ఆలోచించడం లేదు. ఆలోచించ లేక పోయాను. రాజకీయ పోరాటంలోని శ్రామిక వర్గానికి సంబంధించిన ఘటనలు, చేతలు, ఊపందాలు, ఎన్నో మన స్సులో పడ్డాయి. మెస్మరిని మెస్మరినా వాటిని విడదీసి, క్షీణించుకొని మెదలు పెట్టాను.

రాత్రి చాలా పొద్దు పోయాక అధికారి ఇంకా కొన్ని, వార్తలు ప్రోగుచేసికొని వచ్చారు. "మునుపాట్ల సహాయం కావాలా. కార్మికుల లలో భయం పట్లలేదు. గాయ పడ్డ స్త్రీలు కూడా సాధారణంగానే వ్యవహరిస్తున్నారు."

నే నిలా ఆ సిద్ధాంతం అనుకొన్నాను. "లాంగ్‌లివ్ ప్రొలిటేరియట్" (కార్మిక వర్గం చిరస్థాయి యగుగాక!) నేటి నుంచి నా కు కార్మిక వర్గం అంటే పూర్తిగా తెలిసింది కావని ....నేను నాకు కార్మిక వర్గం కొంత పెత్తం కంటా, పట్టించింది.

వార్తా లహరి

పృథ్వీసింగ్

గాంధి మహాత్ముని ప్రేరేపణ వల్ల ప్రభుత్వానికి వశమైన పృథ్వీసింగ్‌ను విడుదల చేయవలసినదని పంజాబు ప్రభుత్వా నికి గాంధిగారు విజ్ఞప్తి చేశారా? అని పంజాబు శాసన సభలో ఒకప్రశ్న వేయబడింది. అట్లాటేమీ జరుగలేదని ప్రభుత్వ పక్షము వారు సమాధానం యిచ్చారు.



పృథ్వీసింగ్ గత జూలై నెల 12 వ తేదీని బొంబాయి చెరసాల నుండి పంజాబు రాష్ట్రంలో రావల్‌పిండి జైలుకు మార్చబడ్డారు. బొంబాయిలో అతనికి ఏ క్లాసు ఇవ్వబడింది. పంజాబు రాగానే 'బి' క్లాసులో పడవేశారు. ఆయన 'బి' క్లాసుకు మాత్రమే అర్హుడని పంజాబు ప్రభుత్వం అంటోంది.

గాంధిగారు ఫిల్ము

గాంధిగారి మధ్య, సరిహద్దు రాష్ట్రంలో చేసిన 35 రోజుల సంచారం, అందలి రసవత్తరమైన ఘట్టాలు మొదలైనవన్నీ టాపికల్ రీల్స్ క్రింద ఫిల్ము తీయబడ్డాయి. ఈ నెలాఖరున ఇండియాలో ముఖ్యమైన పట్టణాలన్నిటికి టాపికల్ ఫిల్ము వస్తుంది.

క్షయ నివారణ నిధి

లిన్‌లిత్గో ప్రభ్వీ విజ్ఞప్తి గావించిన "5వ జార్జి క్షయ నివారణ నిధి" ఇంతవరకు 61,91,252 రూపాయలు వసూలైంది.

నోబుల్ బహుమానాలు

1938 వ సంవత్సరానికి నోబుల్ శాంతి బహుమానం జినీవాలోని "నాన్ సన్" ఆఫీసుకు ఇచ్చారు. ఇల్లూవాకిలి లేక, ఏ దేశానికి చెందక, నీలువనీడ లేనివారందరికి సదుపాయం చేకూర్చడానికే ఈ ఆఫీసు ఏర్పడింది.

ఈ సంవత్సరపు నోబుల్ వాఙ్మయ బహుమానం, "గుడ్ ఎర్త్" (Good Earth) అను నవల వ్రాసిన పెరల్‌బక్ సతికి ఇచ్చారు. ఈ నవలనే 1936 లో ఫిల్ము తీశారు. అందులో లూయీరైనరు, పాల్‌మూనీగార్లు నటిం చారు. ఆ ఫిల్ము 1937 లో "మోషన్ పిక్చర్సు ఎకాడమీ" వారి ప్రథమ బహుమతి పొందింది.

పదార్థ విజ్ఞాన శాస్త్రంలో ఇటాలియన్ శాస్త్రజ్ఞుడు డా॥ ఎన్. ఫెర్మీకి నోబుల్ బహుమానం వచ్చింది.

మృత్యు కిరణం

బుడాపెస్టువద్ద సిజెడ్ పట్టణంలో ఇద్దరు ఎలెక్ట్రికల్ ఇంజ నీర్లు క్రొత్త యంత్రాన్ని ఒకదానిని కని పెట్టారు. దానినుండి అపరిమితమైన బలంగల విద్యుత్ కిరణాలు ప్రసరింపజేయ వచ్చు. ఈ కిరణాలపేరు డిడిఎక్స్, ఇవి నీటిని అరనిమిషంలో మరగబెడతాయి. (100 డిగ్రీల వేడికి) మోటారుకార్లను ఆపి వేస్తాయి. ఆరు కిలోమీటర్ల దూరం లోపునవున్న చిన్న చిన్న జంతువులను చంపివేస్తాయి. ఈ కిరణాలనే ఇంకా పెద్ద స్కేలులో ఉత్పత్తి చేయడానికి ఆ ఇంజనీర్లకు చాలా సహా యము చేయబడుతోంది.

కాంగ్రెసు సభ్యులు

ఈ సంవత్సరం ఆంధ్ర రాష్ట్రం మొత్తంమీద 3,28,234 మంది కాంగ్రెసులో సభ్యులుగా చేరారు. అందులో, ఉత్తర విశాఖపట్టణం జిల్లా 6,215; దక్షిణవిశాఖ 44,728; తూర్పు గోదావరి 61,214; పశ్చిమ గోదావరి 41,310; పశ్చిమ కృష్ణా 62,309; తూ॥ కృష్ణా 15,526; గుంటూరు 27,489; నెల్లూరు 26,075; చిత్తూరు 10,000; కర్నూలు 4,959; కడప 5,000; అనంతపురం 9,000; బళ్ళారి 5,600; మద్రాసు (ఆంధ్ర) 2,809.

ఈ మొత్తం సంఖ్య సరుటికంటె 5000 తక్కువ.

జిల్లాబోర్డు ఎన్నికలు

ఆంధ్ర రాష్ట్రంలో ఆరు జిల్లాలలో జిల్లాబోర్డు ఎన్నికలు పూర్తి అయినాయి. ఫలితాలు ప్రకటింపబడ్డాయి. అన్నిచోట్ల కాంగ్రెసుకే అఖండ విజయం చేకూరింది, అనంతపురము జిల్లాలో 47 కి 45 సీట్లు; గుంటూరు జిల్లాలో 52 కి 44 సీట్లు; పశ్చిమ గోదావరిజిల్లాలో 43 కి 38 సీట్లు; కర్నూలు జిల్లాలో 52 కి 42 సీట్లు; కాంగ్రెసుకు లభించాయి. ప్రెసిడెంట్ల ఎన్నిక లింకా జరగలేదు.

దేశోద్ధారక సప్తాహం

వచ్చే డిసెంబరు నెల 25 తేదీ మొదలు 31 వ తేదీవరకు "దేశోద్ధారక సప్తాహం" ఆంధ్ర దేశమంతటా జరపవలసినది గాను, ఆ వారంరోజులలోను, ప్రతిచోట స్మారక సభలు నగర సంకీర్తనలు మొదలైనవి జరిపి మద్రాసులో నాగేశ్వర రాయ భవన నిర్మాణానికి విరాళాలు ప్రోగుచేయవలసినదిగాను ఈ ఉద్యమము జయప్రదము గావడానికి ప్రతి జిల్లాలోను "స్మారక సంఘము"లు ఏర్పాటు చేయవలసినదిగాను కోరుచూ నాగేశ్వరరాయ స్మారక సంఘము (మదరాసు) వారొక విజ్ఞప్తి ప్రకటించారు. ఇంకా వివరాలు కావలిస్తే ఆ సంఘానికి నెం. 7 తంబుచెట్టి వీధి మద్రాసుకు వ్రాసి తెలుసుకోవచ్చు.

గ్రామోద్యోగులకు సన్మానం

1921, 30, 32 సంవత్సరములలో కాంగ్రెసు ఉద్యమంలో, రాజీనామాల నీచ్చుట చేతగాని, ప్రభుత్వం వారిచే డిస్మిసు చేయబడి గాని తమ గ్రామోద్యోగ పదవులు పోగొట్టుకొని యిప్పుడు మరల క్రొత్త జి. ఓ. ప్రకారం ఆ పదవులు స్వీక రించిన వారందరకి 1938 డిసెంబరు 16, 17, 18 తేదీలలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు సన్మానం ఏర్పాటు చేయబోతున్నారు.

1 సం॥లో 106 విమాన ప్రమాదాలు

మొన్న 16 వ తేదీని ఇంగ్లండులో [illegible] షైరులో రాయల్‌షైర్ ఫోర్సువారి విమానం ఒకటి [illegible] పోయి నది. పైలెటు మరణించారు. దీనితో ఈ సంవత్సరంలో ఇంగ్లండులో 106 విమాన ప్రమాదాలు జరిగాయి. 202 మంది చనిపోయారు. క్రిందటి సంవత్సరం 93 ప్రమాదాలు 153 మరణాలు సంభవించాయి.

దేవాలయ ప్రవేశ చట్టం

రాబోవు జనవరిలో జరిగే మద్రాసు అసెంబ్లీ సమావేశ ములో మలబారు దేవాలయాలలో హరిజనులకు ప్రవేశమిచ్చే చట్టాన్ని ఒకదానిని ప్రవేశపెడతారట. దీనిని రాజగోపాలా చార్యులుగారే ప్రతిపాదిస్తారని ఒక వార్త.

అందాలరాణి అడుక్కుతిని పోయింది

వార్సా పట్టణంలో విచ్చమెత్తుకునే ఒక ముసలి స్త్రీ రోడ్డుమీద స్పృహతప్పి పడి మరణించింది. పోలీసు విచారణ ఫలితంగా ఆమె పేరు అంటోనియా క్లోటిల్డాఅని, ఒక పెద్ద భూస్వామి కూతురని తెలిసింది. 1888 సం॥లో ఆరోజులలో అందకత్తెలలో ఆమెకు ప్రథమ బహుమానం వచ్చింది. "అందాలరాణి" అని బిరుదు పొందింది. తరువాత ఒక రష్యన్ జమీందారుని పెండ్లాడింది. చివరకి కొన్ని సంవత్సరాల నుండి వార్సా వీధులలో అడుక్కుతింటూ వుంది.

మహోపకారాలు

బ్రిటిషు సామ్రాజ్యవాదుల పరిపాలనా ఫలితంగా మనకీ క్రింది మహోపకారాలు జరిగాయి.

(1) భారత దేశ ఋణం రూ 11,600,000,000 లు అంటే మనిషి 1 కి రు 50 లు,

(2) ప్రజల ఋణగ్రస్తత రు 16,000,000,000 లు అంటే తల 1కి రు 65 లు.

(3) ఆదాయం 1920 లో తల 1కి రు 40 లు ఇప్పుడు తల 1కి రు 22 లు.

(4) అసంపూర్తి [illegible] 40,000,000 [illegible] గులు వున్నారు.

(5) స్వంత కమతం లేని వ్యవసాయ [illegible] 1921 లో నూటికి 29; 1931 లో నూటికి 40; ఇప్పుడు నూటికి 50, మంది.



యూరప్‌లో పర్యటనం చేసి వచ్చిన విజయలక్ష్మీ పండిట్ గారు తిరిగి మంత్రి పదవిని స్వీకరించారు

గాజు పరిశ్రమ

మన దేశంలో గాజు పరిశ్రమకు మంచి అవకాశాలు న్నాయి. ఆ పరిశ్రమాభి వృద్ధికి సంయుక్త రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడ సంకల్పించుకుంది. పోలిష్ గ్లాసు పరిశ్రమ నిపుణు డైన అలెగ్జాండరు నాడెగ్ అనే ఆయనని రప్పించింది. ఆయన బస, లేబరేటరీ అన్నీ కాశీ హిందూ విశ్వ విద్యాలయ ములోనే. ఆయన, పరిశోధనకు దేశమంతా పర్యటనం చేస్తారట. బొంబాయి రాష్ట్రంలో సంచారం చేసి కలకత్తా చేరారు.

గ్రంథావలోకనము

నాడు — నేడు

రష్యన్ నవల. రచయిత ఎ. అవినొగెనో. అనువాదకులు రామమోహన్. ప్రకాశకులు విశ్వ సాహిత్యమాల, ముంగండ, అంబాజీపేట పోస్టు, తూర్పు గోదావరి. 149 పేజీలు వెల రు 1—4—0.

నికనేలు పేదవైన క్యాపిటలిస్టు సమాజములో పోటీకి నిలువలేని ఒక లక్షాధికారి గోర్నీయి క్క్రోనోసం బొగ్గుగనిలో పని చేయుటానికి వెళ్ళవలసి చేరతాడు కుటుంబంతో సహా.

గనిలో పని చేస్తుండగా బొగ్గు అంతా విరిగి అతనిపైబడి శక్తి క్షీణిస్తుంది. త్రాగుడలవాటవుతుంది. పిల్లలు యెక్కువవుతారు. ఫ్యాక్టరీలో పని చేసే మనుషులు కోసం చేయు యంత్రానికి బలిఅవుతుంది. కోడలు కొమరుడూ త్రాగుడు నేయుస్తారు. మనుమరాలు వారాన తన శరీరాన్ని అమ్ముకొనే స్థితికి దిగజారి యింటి నుండి వెళ్ళగొట్టబడుతుంది. ఆ కుటుంబంలో అఖరి మనుమడు తప్ప అంతా క్రమముగా కూలిలో చేరతారు. షది—నాడు—క్యాపిటలిస్టు సమాజంలో కార్మికుల జీవితం.

ఈ భాగంలో గ్రంథకర్త నికనేలు తాలి కొడుకు ఓట్లను జీవితాల్లో కష్టాల్లో, ఎంత చెమట ఓడ్చి ప్రయత్నించినా సౌఖ్యం అందుబాటులోకి రాక పాలకవర్గం పైవర్గాన్ని ద్వేషిస్తూ పడనుగా చిత్రించాడు. కాని కార్మికుల ఆ ద్వేషాన్ని అగ్నిజ్వాల చేసిన నాయకులూ, కోమాల ప్రయత్నాలను వివరంగా చిత్రించలేదు. మొదటివారి కిచ్చిన ప్రాముఖ్యత వారి విప్లవనేతల కివ్వ

ఆ కుటుంబంలో మిగిలిపోయిన సన్యా జేబునింగగా కాలం కడిపాడు. త్రాగుడు, క్యాపిటల్ అలవాటయిన అపోంగ విప్లవ అనంతరం ప్రాత వాసనల వదల్చుకోడానికి పడే శ్రమ, విజయం, మాగ్నిటస్టోస్క్ పరిశ్రమల పట్టణంలో కార్మికులకున్న అవకాశాలు, విశ్రాంతి మందిరాలు, వారిలో సోషలిస్టు కాంపిటీషను, నేడు సోషలిస్టు సమాజంలో కార్మికుల జీవితం, ఇవన్నీ రెండో భాగంలో కండ్లకు గట్టినట్లు చిత్రించాడు గ్రంథకర్త. పనిలో ఆరితేరిన సన్యాను వెనుకటి అలసి దుఃఖమయమగు జేబు దొంగ జీవితాన్ని గణనచేయక కమ్యూనిస్టు పార్టీలోకి చేర్చుకోవడం, విశ్రాంతి మందిరాల్లో సన్యా లీనాల ప్రేమించటం, కార్మికులు నేడు సోవియట్ పాలనలో పొందిన ఔన్నత్యం తెలియజేస్తుంది.

రామమోహన్‌గారి అనువాదము పల్లెటి ప్రజల భాషలో సరళంగా నడిచింది. విశ్వ సాహిత్యమాలవారు రష్యన్ సాహిత్యంలోని యీనవలను ఆంధ్రులకు అర్పించి నందుకు అభినందనీయులు. వారి కృషిని ఆంధ్రులు ఆదరించాలని కోరుచున్నాము.

త్రిలోచన కవిరాజు

రచయిత:— స్వర్గీయ రవీంద్రనాథ మైత్ర. బెంగాలీ కథలు: అనువాదకులు చక్రపాణి, ప్రకాశకులు యువకార్యాలయం, తెనాలి. 150 పేజీలు. ఖరీదు ఆరు అణాలు.

ఈ సంపుటంలో ఆరు కథలున్నాయి. (1) త్రిలోచన కవిరాజు ప్రేమజ్వరం తగిలి, ఏదో కొంచె మునిగినట్లు, విషాద ఛాయల్లో మనిలే వారందరికీ, రోగనివారణ చేసే త్రిలోచన కవి రాజు కథ. (2) అల్‌స్టార్ ట్రాజెడీ. సినిమా పిచ్చిపట్టి, హాలీవుడ్ స్టార్స్‌ను అనుకరిస్తూ తాన్ని హీరోగా భావిస్తాడు. 'జోన్‌క్రాఫర్డు' వంటి హీరోయిన్ కావాలనుకొని, ఒకరి వెంట పడి విఫలమైన యువకుని కథ. (3) నారీద్వేషి! స్త్రీలను మోసంగా భావించే 'సోము' క్రమంగా మోహించుతాడు. చివరకు అమెనే పెండ్లాడిన కథ. (4) పెళ్లున. కుటుంబ జీవనంలో వచ్చిన కలహం వలన, వేనాంత్రాబు పిల్లలను కొంత కాలం తండ్రియు, తల్లియు తానమై వారిని సాకవేక బాధపడతారు. మరల చిక్కులు ఒక సంఘటనద్వారా తొలగించేక, ప్రణయకలహం మరింత అర్థయుత, చేసిన సంసారుల కథ. (5) సంస్కారి. విద్యావంతుడైన యువకుడు తన గ్రామంలో సంస్కారం తే ప్రయత్నించి ఫలించక విఘటితమైన సమాజంలో అవమానిలు పడుట (6) ఆడుపేక. స్త్రీ వేషధారిని ప్రేమించి పొందపాలని గ్రహించిన తరువాత "ఏది చేసుకోకపోతే జరుగదో అదే-వివాహం" మామిసాల్లు చేసుకొన్న 'భవకాంతిని' కథ.

అన్ని కథలలోను చక్కని హాస్యముంది. చదివాలని ఆతురత పుట్టిస్తాయి. కాని ఆర్థిక సమస్యల పరిష్కారంకోసం ప్రయత్నించే రియలిజం లేదు. అనువాదం [illegible] ంది. బెంగాలీ నుండి అనువాదాల ద్వారా మాతృభాష సేవ చేయుచున్న చక్రపాణిగార్కి, ప్రకాశకులు యువకార్యాలయం వారికి అభివందనాలు.

యువ కథావళి

95 పేజీలు. ఖరీదు నాల్గణాలు. ప్రకాశకులు: యువకార్యాలయం, తెనాలి.

ఇందు 7 కథలున్నాయి.

(1) మల్లాది రామకృష్ణ శాస్త్రిగారి. "శివో హం": చివరి దండయాత్ర విఫలమై హిమాలయాలను చేరి రాగరాజు శరణ జొచ్చెదనను కాముకుని కథ.

(2) పిల్లలమర్రి బాలకృష్ణ శాస్త్రి గారి "సంతానం". పతి'తపతి'తనమాతుడు 'శ్రీ'కుమారిని, లాయరు లక్షాధికారీ అయిన నిర్యాణుకు వివాహం చెయ్యాలని అవస్థలు పడి చక్కని సన్నివేశం కుదిరిస్తే, భర్త వేదాంతి 'శ్రీ' తెలివి తక్కువగా పానకంలో పుడక అవుతాడు. తనతి తెలివి తక్కువ భర్తను వదల్చుకోడానికి విడాకుల చట్టం తిరగవేస్తుంది.

(3) 'శారీన్'గారి "ఉష" స్నేహితురాలిని చూడబోయి, చనిపోయిన ఆమె తల్లితో తన కలలో ప్రథమ ప్రణయరాత్రి గడపిన యువకుని కథ.

(4) కొడవటి కుటుంబరావుగారి. "చిన్న తనపు పెళ్ళి". వచ్చే మునలమ్మ బ్రతికున్న వారినిబాధించడానికి కోరే కోర్కెలనుతీర్చడానికి చిన్నపిల్లాడి పెండ్లిచేసి. వాడిని పెద్దవాడిని చేయడానికి తల్లి అవస్థలు. వెక్కిరించే ప్రపంచాన్నుంచి పెండ్లికొడుకు పడే బాధలు వర్ణిస్తుంది.

(5) మొదలి వెంకట సుబ్రహ్మణ్య శర్మ గారి "పెద్దలు చిత్తగించండి" నిత్య జీవితంలో, అవసరం ఉన్నా లేకపోయినా, తెలిసిమా తెలియకనో, అబద్ధాలాడటం, తద్వారా కొన్ని యిబ్బందులు నెత్తిపైకి తెచ్చుకోవటం తెలియజేస్తుంది.

(6) కొడవటిగంటి కృష్ణమూర్తిగారి. "స్టూడియో నిర్మాణం." లింగరాజును మోసం చేసి, ఆస్తిని కాజేసిన కరణం సీతారామయ్య కుటుంబానికి ఆ ఆస్తి నిలువలేదు. చిమవర్తి ఆ స్థలాన్ని కొంటానికి వచ్చిన సినిమా కంపెనీ ఏజంటు తన కమీషన్ కోసం స్టూడియోకు ఆ స్థలం కొనబోయి ముసల్లోంచి రక్తం కారి చావడం సూచ్చిన కథ.

(7) కొడవటిగంటి కుటుంబరావుగారి "నీతి పరుడు." నీతి, ప్రేమా రెండూ సమన్వయించి కథలు వ్రాయబూనే యువక కవిని, రామమూర్తి అన్న ఆదెంటికీ సంబంధంలేదని, తన స్వీయ చరిత్ర చెప్పి ఒప్పిస్తాడీ కథలో.

కథలన్నీ చదవాలనే కుతూహలం కలిగిస్తూ వున్నాయి. భాష సరళంగా నడుస్తోంది. 5, 6 మినహా తక్కిన కథలన్నీ ప్రేమను సంబంధించినవే. విద్యలకని, జాతిని పెంపొందించడానికి ప్రాతిపదిక ఐన కామాన్ని గురించి దానికి సంబంధించిన సెంటిమెంట్సుకూ ప్రాముఖ్యతనిచ్చే పై కథలు. జీవితం కొనసాగించ దానికి మనుష్యులుపడే తాపత్రయం, దానికి సంబంధించిన నిత్య పోరాటానికి కూడా ఎక్కువ ప్రాముఖ్యతనిస్తే రియలిజానికి ఇంకా దగ్గరగా వుంటారని భావిస్తాము.

— మ. చం.

అండమాను జీవితము

గ్రంథకర్త భయంకరాచార్య. 193 పుటలు. వెల 0—8—0 పబ్లిషర్: న్యూ పొలిటికల్ పబ్లిషింగ్ హౌస్, రాజమండ్రి.

అండమాన్ దీవులలో నిరశనవ్రతము ప్రారంభించి, ప్రపంచ దృష్టిని ఆకర్షించిన సుమారు 320 మంది రాజకీయ ఖైదీలలో భయంకరాచార్యగారు ఒకరు. ఇతరుల కంటె ముందు ఈయనే నిరశనవ్రతం ప్రారంభించారు. కాకినాడ బాంబు కేసులో శిక్షించబడి, అండమాన్ దీవులలో సుమారు మూడు సంవత్సరములుండి, అక్కడి జీవితాన్ని గురించి వర్ణిస్తూ భయంకరాచారిగారు వ్రాసిన యీ చిన్న గ్రంథం చదివిన ప్రతివారికీ అండమాన్ దీవులంటే హోంమెంబరు క్రెయిక్‌గారు చెప్పినట్లు "స్వర్గం" కాదనీ, భూలోక నరకమేననీ బోధపడగలదు. అండమాన్ దీవులు భూమధ్య రేఖకు సమీపంలో ఉన్నందువల్ల విపరీతమైన శీతోష్ణస్థితి ఉండేది. ఋతు విభజన అనేదే అక్కడ లేదట. నియమము లేకుండా పెద్ద పెద్ద వర్షాలు: అర్ధరాత్రి అయాక విపరీతమైన చలి. దీనికితోడు, ఖైదీలకు చాలినన్ని ఆహార పదార్థాలుండవు. ఆ భూప్రదేశం అటువంటిది. సముద్రమధ్యంలో చేపల్ని పట్టుకొని తరచుగా అవి వండుతారట. చెడిపోయిన చేపలుకూడా ఉపయోగించడం కద్దు. ఇందువల్ల ఖైదీలకు వాంతులు, విరేచనాలు అయి కడుపు నొప్పి చేత బాధపడతారు.

ఇలా అనేక బాధలు. ఈ బాధలన్నీ స్వయముగా అనుభవించిన భయంకరాచార్యగారే దీన్ని వ్రాయడం గ్రంథ ప్రాశస్త్యం వేరే చెప్పనక్కరలేదు.

సులభమైన వాక్యాలు, తేటతెల్లమైన శైలి గల యీచిన్న గ్రంథం ఆంధ్రులందరికీ ఆదరణీయమైనది.

— కం. స.

కలకత్తాలో మరల జూట్ సమ్మె

150 అరెస్టులు, ముగ్గురి మరణం

అస్సెన్‌సాల్

బర్నాపూరు సంబంధించిన స్టాండర్డు వాగన్ కంపెనీలో పనిచేసే 1500 మంది కార్మికులు అక్టోబరు నెల మూడవవారం నుండి సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వమిచ్చిన కంట్రాక్టును యజమానులు తిరస్కరించినందున కంపెనీని మూసి వేసినట్లు నోటీసు. యజమానులు నిరాకరిస్తూ సమ్మె చేస్తున్నవారినే యితరులను పనిలోకి తీసుకొని వెళ్లటకు ప్రయత్నాలు సాగించారు. కార్మికులు పికెటింగు చేస్తున్నారు. పోలీసులు అయిదుగురిని హాజరయారు. కార్మికులు హింసకు దిగుతున్నారనే అపనిందవు వార్తలు ప్రారంభించుచున్నారు.

రాణీగంజ్

పేపరు మిల్లులో సమ్మె :
సుకుమార బెనర్జీ మరణం

రాణీగంజ్ పేపరు మిల్లులో పనిచేసే 15,00 మంది కార్మికులు నవంబరు 13 వ తేదీనుండి సమ్మె చేస్తున్నారు. మొత్తం పనివారి ఆంతటిలోనూ ఇద్దరు మాత్రమే వ్యతిరేకంగాను ఓటుచేశారు. వారి కిష్టాలివి. చాలా కాలంనుండి జీతాల ప్రమోషన్లులేదు. ఏది భాయంలేదు. జబ్బుచేసినప్పుడు శలవులు లేవు. బాయిలరు గదుల్లోనూ, ఇతర వేడిగా ఉండే ప్రదేశాలలోనూ కార్మికులకు చల్లగా నుండే ఏర్పాట్లు ఏమీలేవు. ఫ్యాక్టరీ ఆవరణలో భోజనానికై సదుపాయాలులేవు. ఫ్యాక్టరీ ఆక్టు ప్రకారం ఉండవలసిన సదుపాయాలు లేవు. నివాసమునకు శిథిలమైపోతూన్న చిన్నగుడిసెలు మాత్రమే వున్నాయి.

యీ యిబ్బందులను తొలగించ వలసినదని 6 మాసములనుండి కార్మికులు తమ సంఘం ద్వారా యజమానులను కోరుచున్నారు. కాని వ్యర్థ అయింది. యీలోగా యజమానులు పనిలోనుండి కొందరిని తొలగించారు. అందుచే సమ్మె ప్రారంభమయింది. యజమానులు యితర కార్మికులను పనిలోకి తీసుకొని వెళ్లటకు ప్రయత్నించుటచే పికెటింగు ప్రారంభమైంది. కార్మిక సంఘపు సహాయ కార్యదర్శియైన సుకుమారబెనర్జీ 15 వ తేదీని పికెటింగు చేయుచుండెను. యజమానుల లారీ అతనిమీద నుండి పోనిచ్చుటచే ఆయన వెంటనే మరణించాడు. కార్మికులాతని శవమును ఊరేగింపుతో తీసుకువెళ్ళారు. ఆయన మరణానికిని కార్మికుల సమ్మెకును సానుభూతిని చూపుచు రాణీగంజ్ అంతటా 16 వ తేదీని హర్తాళ జరిగింది. ఆమిల్లులో పనిచేసే గుమాస్తాలు మొదలు అన్ని రకముల పనివారు కూడా సమ్మెను ప్రారంభించారు. బందోబస్తుకు పోలీసులు ఇతర ప్రాంతాలనుండి కూడ వచ్చారు.

కలకత్తా

జ్యూట్ కార్మికుల సమ్మె :
ప్రభుత్వ నిషేధాజ్ఞలు.

టిటాఘర్ జ్యూట్ మిల్లులలో పనిచేస్తూన్న 32 వేలమంది కార్మికులు నవంబరు 14 వ తేదీనుండి సమ్మె ప్రారంభించారు.

బెంగాల్ ప్రభుత్వం చేసిన జ్యూట్ ఆర్డినెన్సు అమలు జరిగిన 2, 3 వారాలలో 30 వేల మందికి పైగా కార్మికులు డిస్మిస్ చేయబడ్డారు. పని చేసేవారి జీతాలు సగటున నెల 13 15 రూపాయిలు దాటవు. అందులో రూపాయికి 3 అణాల వంతున జీతాలు తగ్గించ బడ్డాయి.

యీ ఆర్డినెన్సును ఎదుర్కొని తమ హక్కులను నిలబెట్టుకోవాలని కార్మికులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వీరికి కాంగ్రెసు కమిటీలు, కిసాన్ సభలూ కూడా పూర్తిగా సహకారాన్ని చేయ సమకట్టాయి.

బెంగాలులో యిదివరలో జరిగిన జ్యూట్ కార్మికుల సమ్మె తరువాత బెంగాలు మంత్రి వర్గం కార్మికులలో మత కలహాలను పురికొల్పే ప్రత్యేక సంఘాలను కొన్నిటిని ఏర్పాటు చేయించింది.

టిటాఘర్ జ్యూట్ మిల్లులలో పనిచేసే 6 గురు కార్మికులను యజమానులు పనిలో నుండి తొలగించారు. వీరిని పనిలో చేర్చుకొన వలసినదని కోరుతూ 32 వేలమంది కార్మికులు 14 వ తేదీని సమ్మెను ప్రారంభించారు. పికెటింగు చేస్తున్నారు. మిలిటరీ కావలా పెట్టారు. కొట్లాటలో ముగ్గురు మరణించారు. 40 మంది గాయపడ్డారు. 150 అరెస్టులు జరిగాయి.

కార్మికుల సమస్యలను తాను స్వయంగా విచారించి పనిలోనుండి తొలగింపబడిన 6 గురు కార్మికులకు న్యాయం చేకూరుస్తానని జిల్లా మేజిస్ట్రేటుగారు వాగ్దానం చేశారు.

కిడ్డర్‌పూర్

ఇనుము పనిచేసే వారి స్టే-యిన్-స్ట్రయిక్

నవంబరు 15 వ తేదీని ఒక క్రేన్ డ్రైవరు పనిలోనుండి తొలగించారనే కారణంచేత 17 వ తేదీని 15 వందల మంది ఇనుము పని చేసే కార్మికులు స్టే-యిన్‌స్ట్రయికు ప్రారంభించారు.

బొంబాయి కాల్పుల విచారణ

7 వ తేదీ సమ్మె సందర్భంలో జరిగిన కాల్పులను గురించి సాగే విచారణలో తాము పాల్గొనమని ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులు ప్రకటించారు.

జి.ఐ.పి. రైల్వే కార్మికులు

జి. ఐ. పి. రైల్వే కూలీల యొక్కయు, క్రింది తరగతి నౌకరుల యొక్కయు జీతాలలో 4 రూపాయల తగ్గించినట్లు యజమానులు, కూలీలకు తెలియజేశారు. యిందును గురించి ముందుగా ఏవిధమైన నోటీసును కార్మికులకు ఇచ్చియుండలేదు. 15 వ తేదీని ఒక బహిరంగ సభ జరిపి యీ తగ్గింపును అమలు జరుపవలదని యజమానులను కోరుతూ కార్మికులు తీర్మానించారు. సభలో జోగ్లేకర్ మొదలగు కార్మిక నాయకులు ఉపన్యసించారు.

దాల్మియా నగరం

దాల్మియా నగరంలో పేపరు మిల్లు కార్మికుల యొక్క దిగువ కోర్కెలు సఫలంగాలేదు. అందుచే వారు సమ్మె చేస్తున్నారు.

1. శంకరరావు దేవుగారి పరిష్కారంలో నిర్ణయించబడిన శలవు నిబంధనలు అందరి కార్మికులకూ వర్తింపాలి.

2. ఆదివారం శలవు కావాలి. ఆనాడు పని చేయవలసి వస్తే రెట్టింపు జీతం ఇవ్వాలి.

3. రోజుకు 8 గంటలు పని.

4. పనివారిని అదనంగా చేర్చుకొనేటప్పుడు రిట్రెంచిమెంటులో తగ్గించబడిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలి, నెల 1 కి కనీసం 15 రూపాయిల జీతం యివ్వాలి. అంతకన్న ఎక్కువ సంపాదించే వారికి నూటికి 30 వంతున హెచ్చించాలి. యీ హక్కుల కోరుతూ నోటీసును యజమానుల కిదివరకే ఇచ్చారు. ఈ సమ్మెలో ఇతర ఫ్యాక్టరీలలోని కార్మికులు కూడా కలుస్తారని వదంతిగా నున్నది.

కార్మిక సమస్యలు

మధుర

144 వ సెక్షన్

ఒకే పరిశ్రమకు సంబంధించిన కార్మికులలో రెండు సంఘాలుండుటచే అనేక తగాదాలకు అవకాశం ఉన్నది గనుక ఏ సంఘంకూడా సభలుగాని, ప్రదర్శనాలుగాని సాగించరాదని 144 వ సెక్షన్‌ను మధురలో ప్రభుత్వ అధికారులు జారీ చేశారు. ప్రదర్శనాలను, సభలను నిషేధిస్తూ 144 వ సెక్షన్ ప్రయోగింప బడినది.

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు సమావేశము

యీ దిగువ సూచనలను స్థానిక ప్రెస్ వర్కర్సు యూనియన్లకు [illegible]చ్చినది.

1. ప్రెస్ కమిటీలను ఏర్పాటు చేయుట.
2. ప్రత్యేక ఆఫీసులను ఏర్పాటుచేయుట.
3. వాహిని, కార్మిక పత్రిక, నవశక్తి పత్రికలు ప్రతి ఆఫీసుకు తెప్పించాలి.
4. పనివారల కష్టాలను ప్రజలకు వెల్లడిస్తూ నెల 1కి కనీసము ఒక ఊరేగింపు, ఒక బహిరంగ సభ జరుపాలి
5. పనివారలను పనినుండి తొలగించినపుడు సమగ్రముగా విచారణ జరిపి తగుచర్య దీసుకొనుట
6. ప్రెస్ వర్కర్సు తరఫున లేబరు వలంటీరు దళాన్ని ఏర్పాటు చేయడంగాని, ఏర్పడి ఉన్న చోట్లలో చేరుటగాని చేయాలి.
7. ప్రతి నెలా రాష్ట్ర సంఘానికి రిపోర్టు పంపాలి.
8. ఇతర కార్మిక, స్త్రీ, విద్యార్థి, యువజన కాంగ్రెసు సంఘాల పనికి సహకారం చేయుట.
9. ఒక ప్రాంతమునుండి ఇంకొక చోటికి పోవు ప్రెస్ కార్మికులు తమ గమ్యస్థానమందున్న ప్రెస్ వర్కర్సు యూనియన్ ఆఫీసుకు వ్రాసి వివరాలు తెలుసుకొనిన మీదటనే వెళ్ళవలయును.

యీ దిగువ వారిని కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకొన్నారు.

గౌరవ అధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగా, అధ్యక్షులు ఇల్లూరి రామయ్య; ఉపాధ్యక్షులు రాజా వెంకట్రావుగార్లు; ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకటేశ్వర్లు; సహాయ కార్యదర్శులు మున్నంగి మల్లికార్జునరెడ్డి, [illegible] అప్పారావుగార్లు; కోశాధికారి చావలి వెంకటేశ్వరరావు.

కార్యనిర్వాహక వర్గం: దొక్కాపు కృష్ణమ్మయ్య, పరమేశ్వరరావు, హెచ్. కోటయ్య, ఐ. వి. చలపతిరావు, ఆర్. వెంకట్రావు, కె. సింహాచలం, సి. హెచ్. గంగరాజు.

బందరు

పాకీవాళ్ళ బాధలు,

వీరికి నెల 1కి 10 లేక 11 రూపాయలకు మించి జీతం వుండదు. అందులో నాగాలక్రింద, జరిమానాల క్రింద, కొంత డబ్బు విగపట్టబడుతూ వుంటారు. పాకీవారు కూడా పాకీపన్ను చెల్లించాలి, గర్భిణీ స్త్రీలకు జీతము నష్టముమీద మార్గము [illegible] 90 దొడ్లు కడవాలి, తెల్లవారుగట్ల 4 గంటలకల్లా మస్తరుకు హాజరుకావాలి, వారు నివసించే ప్రదేశాలలో ఆరోగ్యకరమగు సదుపాయాలు ఏమీలేవు. వెల్తురులేదు. జబ్బులు చేసినప్పుడు జీతం నష్టముమీదనే శలవు దొరుకుతుంది. వానలో చలిలో పని. ఏనాదులు మొదలగు ఇతర జాతులను వీరికి పోటీపెట్టి మునిసిపాలిటీవారు బాధిస్తున్నారు. తమ కష్టాలను వెళ్ళబుచ్చుకుందామా అంటే పనిమీద ఆశ వదులుకోవాలి, మేస్త్రీలకు ప్రతినెలా వీరు 0-4-0 మామూళ్లు ఇవ్వాలి, శలవు కావాలంటే ఒక రూపాయి లంచం ఇవ్వాలి. పాకీ బండ్లు పాకీపని భేదయని ఇతరులకు కంట్రాక్టు ఇస్తారు మునిసిపాలిటీవారు. కొంతకాలం పాకీవాండ్లు పోరాడిన తరువాత కొన్నిబండ్లు పాకీవారికి కూడా మునిసిపాలిటీ వారు ఇచ్చారు. పాకీ బండ్లన్నీ వారికే యివ్వాలి. నెలకు 25-0-0 జీతమివ్వాలి.

చిట్టివలస

సమ్మెకాదు—లాకౌటు.

చిట్టివలసలో మిల్లు యజమానులు మిల్లును మూసివేసారు. గత కార్తీక పౌర్ణమినాడు శలవు యివ్వవలసినదని యజమానులను కార్మికులు కోరారు. కనీసం ఒక పూటయినా ఇవ్వవలసిందని కార్మిక సంఘం సూచించింది. యజమానులు దీనిని లెక్కచేయ లేదు.

ఆనాడు ఒక స్త్రీ ఒక పూట పనిలోకి వచ్చి రెండవ పూట మానివేసింది. ఆమెను వారం రోజుల సస్పెండు చేస్తే "పండుగను" అమె [illegible]

మిల్లు నూళ్ల వాడుట తప్పా?

అర్యా,

ఖద్దరునూలు తగినంత లభించని కారణమున చేనేత పారిశ్రామికులు మిల్లు నూళ్ళు వాడ ప్రారంభించినారు. మన వ్యవసాయదార్లు తాము పండించిన ప్రత్తిని నూళ్ళ మిల్లుల వారికి అమ్మి కాని తీరిక సమయములందు తమచే సాగింపబడిన ఉపవృత్తిని (వడుకుట) విడనాడిరి. ఇటీవల కొందరు చేనేత వారే వడుకుట కూడ ప్రారంభించిన వారి నిత్య జీవనము పెంపొంద గలదని సూచించుచున్నారు. ఈ సలహా ఆచరణ యోగ్యము కాదని వారు తెలుసుకొనవలెను. నూలును తయుపుట, ఎలుచుట, తోడుట సరిచేయుట, అతుకుట, నేయుట ఇన్ని పనులు పరిగను చేనేత పారిశ్రామిక కుటుంబముల వారు వడుకుటను కూడ అవలంబించగలరా? చేనేత పారిశ్రామికుని నిత్య జీవనము కండ్లార చూచువారు యీ సలహా చెప్పుటకు సాహసించరు. మగ్గము మీద పడుగు ఉండగనే, వేరు పడుగునకు నూలును తయుపుట, ఎలుచుట, తోడుట చేయవలెను. ఇది చేస్తూ మగ్గము మీద వున్న పడుగునకు పేక [illegible]ట్టవై యుండవలెను. పడుగు పోగులు పోయినచో అతుకుచుండవలెను. తిరిగి పడుగు వేయుటకు నేసాయపడవలెను. పని అతుకవలెను. కుటుంబమును దిద్దుకొనవలెను. ఇన్ని పనులు చూచుటకు, చేనేత పారిశ్రామికునకు తోడు, భార్య, యిద్దరు బిడ్డ లుండినగాని చాలరు. ఇంత ప్రయాసతో ఒక మగ్గమును దినమంతా సాగించి, నేసిన బట్టను విడువల చేయవలెనన్న, చౌక మిల్లు బట్ట పోటీ. అన్నిచోట్లను చేనేత పారిశ్రామిక కుటుంబములవారు వడుకుటను అవలంబించ జాలరు. ఖద్దరు నూలు వాడుటకు చేనేత పారిశ్రామికులు వెనుకాడుట లేదు. వీరి కేవిధమునను నష్టం లేదు. అప్పు డీ పరిశ్రమ రైతులకు ఉపవృత్తిగను ఉంచి దేశములోని కోట్ల కొలది నిరుద్యోగుల కుద్యోగములు కల్పించి, దేశకళ్యాణమునకు తోడ్పడును.

చేనేత పారిశ్రామికులు మర నూలు వాడుటలో పొరబడ లేదు. అవసరమైన పడుగు నూలు అందుట లేదు. చేనేత పారిశ్రామికులు మర నూలును విడనాడి, ఖద్దరు నూలునే వాడ సంకల్పించిన, యీనాడది సాధ్యము కాని పని. ఈ దేశానికి కావలసి వున్న 620 కోట్ల గజముల గుడ్డకుగాను నేమగ్గాలు 185 కోట్ల గజముల గుడ్డను సరఫరా చేయుచున్నవి. సంవత్సరమునకు పని పాటల దినములు

★ లేఖలు ★

300 గా లెక్కించిన నాడు దినములకు సగటున 61,66,666 గజముల గుడ్డ చేమగ్గములపై తయారు కావలసియున్నవి. సగటున యీ పట్టి గుడ్డను 18 పుంజములుగా అంచనా వేసినచో, ఒక గజము గుడ్డకు గాను,

$$\left(\frac{18 \times 120}{800} = 2.7 \times 2 = 5.4\right)$$

840 గజముల దారము గల్గిన 5.4 చిలపలు కావలయును. 840 గజముల దారం కల్గిన ఒక చిలపను రెండు గంటల కాలములో ఒక రాట్నముపై తీయ వచ్చును. కావున ఒక గజము గుడ్డ నేతకు గాను, షుమారు దినమునకు రెండు గంటలు పనిచేయు, 3 రాట్నములు కావలయును. మొత్తము 61,66,666 గజముల గుడ్డ ఖద్దరు నూలుతోనే నేయబడు దినమున 1,85,00,000 రాట్నములు. సంవత్సరములో 300 దినములు సగటున దినమునకు రెండు గంటల కాలము పని చేయవలయును. ఇట్టిపని నొకనాడు సాధించగల్గుట కల్ల.

ఈ సాధక బాధకములు ప్రభుత్వము పూర్తిగ గమనించకుండగనే, మిల్లు నూళ్ళు వాడు చేనేత పారిశ్రామికుల దుస్థితిని తొలగించ నిరాకరించిరి. ఖద్దరు పెంపుకై రెండులక్షల విరాళము నొసగి మిల్లు నూలు వాడు చేనేత పారిశ్రామికుల విడనాడుట ప్రభుత్వమునకు ధర్మము కాదు. ఖద్దరు నూలు అందించినచో వీరందరు మరనూలు విడనాడుటకు సిద్ధముగ నున్నారు. ఖద్దరు పెంపుకై తమ సర్వస్వమున్ను ధారబోయ వలసిన మన ప్రభుత్వము ఖద్ద రుత్పత్తికై తగు కార్య విధానమును స్వయముగా వెంటనే అమలుపరచిన బాగుండును. అంత వరకును ప్రభుత్వపు దృష్టిలో ఖద్దరు నేయు చేనేతవారు యెట్లో, మరనూలు వాడు చేనేత వారును అట్లు గాదా? ప్రభుత్వం ఈ విషయమై త్వరగా గుర్తించి మిల్లు నూళ్ల వాడు చేనేతవారికి తగిన చేయూత నిచ్చి తమ సమదర్శిత్వమును వెల్లడించుకొనకుందురా యని చేనేత వారు ఎదురు చూచుచున్నారు.

ఇట్లు,
వ్యాగళ కోటయ్య

* * *

ఎరుకలు - యానాదులు

అర్యా,

ఎరుకలు యేనాదులు అడవిజాతివారు. చాల కాలము క్రిందట గ్రామములకు వచ్చి యుండిరి. కాని యింకను నాగరికతను పొందనైరి. విద్య పూర్తిగాలేదు.

మూఢాచారములు మెండు. కొలుపులు, మంత్రములు: తంత్రములమీద విశ్వాస మధికము. తప్పిదములు చేసి నప్పుడు వారు కోర్టుల కెక్కరు. కుల పంచాయితీలె న్యాయ స్థానములు. కుల పెద్దలు విధించిన శిక్షకు అప్పీలేదు. కుల పెద్దలు వంశ పారంపర్యముగ వస్తూ వుంటారు. తప్పులు తేలనప్పుడు కాగే నూనెలో చేతులు ముంచెదరు. తప్పు జేసిన వారి చేయి పొంగునట. ఇంక యిట్టి ఆచారములెన్నియేని కలవు. ఎన్ని వివాహములైనను చేసుకొనవచ్చును.

కసు వీరవారు. కొందరు తట్టలు, బుట్టలు, బుంగలు, జల్లలు, గంపలు, చేటలు, జల్లెడలు అల్లుకొని జీవించెదరు. మరికొందరు పొలములలో పని పాటలు గావించి బ్రతికెదరు. ఇంకా కొందరు గ్రామముల కావలాగాని బ్రతికెదరు. చేపలు పట్టుకొని అమ్మి కాలము గడుపువారు కూడా కొందరు గలరు. మొత్తముమీద శ్రామిక జీవులు. భూములులేవు. ఆస్థులు సున్న. ఒక చిన్న గుడిసె. గుడిసెచుట్టూ 10 గజాల స్థలము. అందులోనే నాలుగు పందులు, రెండు మూడు కుక్కలు, అయిదారు కోళ్లు యివి స్థిర సంపదలు.

మొగవాళ్ల గోచిగుడ్డ బెట్టుతారు. ఇది ఆచారము. ఇప్పుడిప్పుడే మారు చున్నది. కాస్త వున్నవారు వెండి మొలతాడు బెట్టును. పైన వంక పంచె. స్త్రీలు చాలీ చాలని చినిగిపోయిన చీరె, రవికె ధరించుతారు. ఈ దుస్తులను వీరు తట్ట బుట్టలకు మారకంవేసి సంపాదించుతారు.

ఇంక వీరి స్వేచ్ఛ సంగతి చూద్దాం. బీద తనము, మూఢాచారములు పట్టి పీడించుచున్నవి. కూలీ నాలీ జేసికొనవలె. దూరముననున్న అడవులకుపోయి ఈతచువ్వ తెచ్చుకొనవలె. కాని వారు కదలుటకు వీలులేదు. సి. టి. యాక్టు బెట్టబడింది. స్వేచ్ఛ అరికట్టబడింది. అందరికి గాకపోయినా చాలా మందికి.

అసలె ముక్కిడిపైన పడిసె మున్నట్లున్నది వీరి చందము. గర్భ దరిద్రం. పైన స్వేచ్ఛ లేకపోవుట. ప్రక్క గ్రామములకు కూలికి పోతారు. తట్టలు, బుట్టలు మొదలగునవి అమ్ముకొనపోతారు. అడవులకు పోతారు. చుట్టాలున్న చోటికి పోతారు. ఎవరు చెప్పగలరు. వాన వంగుతో, భయంకరమైన తుపానో వచ్చి ఉంటుంది. ఇల్లు చేరగల్గునెట్లు. ప్రొద్దు గిర్రుమున పడినప్పటికి గుడిసెలో లేపోయిన రెండుమూడు రోజులు పోలీసులా కష్టంలో పంచాలసిందే. ఇందు నిర్బంధిగా నుతాయాకా పరిస్థితుల ప్రత్యేకములు, అన్ని వాసుకే. ప్రొద్దుటిపూట మోకాటి లోతుండిన, మధ్యాహ్నమగు నప్పటికి వరదలు తయారవుతుంది. ఇల్లు చేరలేను. రెండవ ప్రక్క గ్రామము నకు పోవలయును. ఆ మున్సబుగారికి రూపాయో అర్ధయో యిచ్చినగాని చీటి వ్రాసివ్వడు. సంపాదించునది పావలా. యిచ్చేది అర్థా! భార్యా బిడ్డల పోషణమెంకెట్లు?

వీరి గుడిసెలు ప్రాతికే పడికన్న ఎక్కువగ నుండవు. చుట్టరికములు దూరముగ నుండును. దూరముగ నున్న బంధువులకు జబ్బులు వచ్చును. ప్రాణాపాయ సమయములో నున్నారని తెలుస్తుంది. అయినా వెళ్ళుటకు వీలులేదు. నాలుగో అయిదో కట్టవలయును. పరి పాస్ (Pass) పొందవలయును. అదియును నాలు గైదు రోజు లయిన తరువాత.

పోలీసులకు కాళ్లు పిసకాలి. నీళ్ళు మోయాలి. సామానులు మోయాలి. స్టేషనులలో వెట్టి చేయాలి. పాములు తవ్వాలి. నీళ్లు పొయ్యాలి. ఉపాయ మోయాలి. రోజుకు రెండుసారులు మున్సబు గారి యింటి ముందో, పోలీసు స్టేషనుముందో హాజరు గావాలి. లేకుంటే అమ్మలక్కల బూతులు, వీపు చెండడము, లాకప్పులో బంధించడము.

ఎప్పటి కప్పుడు కోడి పెట్టయో, పందియో, కుక్కయో పోలీసువారికి ముట్ట జెప్పాలి.

నాగరిక ప్రభుత్వాలలో యిటువంటి యాక్టు లుండుట అభివృద్ధి నిరోధకము. ఇది అమానుషము. కాంగ్రెసు మంత్రిత్వములో నున్నపుడె మన మీక్రూరమగు అక్టును రద్దు గావించాలి. ప్రతి కాంగ్రెసు ఎర్కాలు తదితర అతివాదులతో గలసి వారి కష్ట నిర్మూలనమునకై తగు శ్రద్ధ వహించాలి. మొదట, రోజూపడే ఇబ్బందులు పోతవి. పిమ్మట ఆందోళన కలుగజేసి, సంఘనిర్మాణము గావించి అక్టును రద్దు చేయాలి.

ప్రతి స్థానిక, తాలూకా, జిల్లా రాష్ట్ర కాంగ్రెసు సంఘాలలో ఈ అక్టును రద్దు చేయించుటకై తీర్మానములు గావించాలి.

తిండి, బట్ట యిల్లు లేక అల్లాడు నీ బీద వారికి మన ఈ ధర్మముల నెరుకపరచి, వారి యిబ్బందులను తొలగించి రాజకీయ చైతన్యము కలిగించుచో వీరు రాబోవు స్వాతంత్ర్య పోరాటములో మొక్కవోని సాహసముతో పోరాడగల వీర సైనికు లవుతారు.

ఇట్లు
పి. సుందరం

నేటి ప్రపంచం

(6 వ పేజీ తరువాయి)

అంటే కాలనీలను పంచమని తెల్పారు. అనుమానాస్పదుడైన "పిరా"యే తాము ఆఫ్రికాను సంపాదించుకొనేందుకు నిర్ధముగా నున్నామని తెల్పారు. జనరల్ స్మట్సుకూడ మరొక ఉపన్యాసంలో ఇదే చెప్పారు. తూర్పు ఆఫ్రికా ఇండియన్ నేషనల్ కాంగ్రెసు ఇదే అభిప్రాయాన్ని తెల్పింది.

ఇక, ఫ్రాంసులోకూడ కమ్యూనిస్టుల వ్యతిరేకత, రాడికల్ సోషలిస్టులు కూడ కమ్యూనిస్టులలో కలిసిపోతారని భయం, కాలనీలను పంచిపెట్టమని దలదీర్ (ఫ్రెంచి ప్రధాని) చెప్ప వలసి వచ్చింది. ఇప్పటికైనా, ప్రజాభిప్రాయానికి లొంగినయి బ్రిటన్ ఫ్రాంసులు.

ఆంగ్లో - ఇటాలియన్ సంధి

ఎన్నాళ్ళనుంచో బ్రిటన్ తహ తహ లాడుతున్న ఇంగ్లండు-ఇటలీ సంధి కుదిరింది. సంతకాలు చేశారు. ఈసంధికి ఇన్నాళ్ళదాకా స్పైన్ అడ్డు వచ్చింది. స్పానిష్ సమస్య పరిష్కారమైతేనే గాని ఈ సంధికి అవకాశం లేదు. ఐతే స్పానిష్ సమస్య పరిష్కరింపబడలేదు. కాని ఇటలీ, తన సైనికులను 10,000మందిని విత్‌డ్రా చేసింది. దీనికే సంతృప్తిపడి, సమస్య పరిష్కార మయిన దనిచెప్పి, ఇంగ్లండీ ఒడంబడికకు సంసిద్ధమైనది. అబిసీనియా ఆక్రమణను అంగీకరించి, అబిసీనియాకు ద్రోహం చేసింది. అబిసీనియాలో అల్లరులింకా అణగలేదు. స్వాతంత్ర్య కాంక్ష చావలేదు. ఈ బ్రిటన్ ద్రోహంతో అబ్సీనియాకు మరింత దెబ్బ. ఈ సంధివలన

(1) 1936 లండన్ నౌకా సంధికి ఇటలీ కూడ ఒప్పుకొంటుంది. ఈసంధి ప్రతి దేశమూ ఇన్ని టన్నుల నౌకల కంటె ఎక్కువ నిర్మించరాదని నిర్ణయించింది. దీని వలన ఇటలీ ఇంగ్లండు కంటె ఎక్కువ నౌకలు నిర్మించలేదు.

(2) ఈజిప్టు, సూడన్‌లకు సంబంధించిన సమస్యలపై సంప్రదింపులు సాగిస్తారు. అంటే వీటి రక్షణకు ఇటలీ హామీని బ్రిటన్ కోరుతుంది.

(3). వర్తక సంభాషణలు సాగించి సంధికి రావచ్చు, ఇవి బ్రిటన్, ఇండియా, ఇతర కాలనీలకు సంబంధించినవై ఉంటాయి. అంటే మధ్యధరా సముద్రంలో బ్రిటన్ ఇటలీలకు పోటీ తొలగుట అన్న మాట.

స్పెయిన్ భవిష్యం

ఈ సంధికి ఫలితంగా ఇటలీ పొందేదేమిటి? అబ్సీనియా విజయాంగీకారమే గాక మరికొన్ని అప్పులు లభించవచ్చు బ్రిటన్ నుంచి. స్పైన్‌లో విద్రోహ ప్రభుత్వానికి సహాయం చేయడానికి, బ్రిటన్ ఇటలీల స్నేహ సన్నాహం బ్రిటన్ కోరే ఇలా ఇటలీతో కలిసింది. నిజంగా ఇటలీ పర్య సంతృప్తి కరమేనా?

మ్యూనిక్ ఒడంబడిక తర్వాత బ్రిటిష్‌వాళ్ళు మూడుచ్చిమట్ల ముంచారు. ఈమధ్యనే ఫ్రాంకో ఎబ్రో రంగాన 400 వైమానికు లున్నారని (ఎక్కువ మంది ఇటాలియనులు) చెప్పుకొన్నారు. స్పెయిన్ ప్రభుత్వం విదేశ వలంటీర్ల నంపరిసి పంపినా ఇంకా 90 వేల ఇటాలియనులు స్పెయినులో ఉన్నారు. 1300 విమానాలున్నాయి. విద్రోహులకు పోర్చుగీస్ సరిహద్దులు, ఇటలీ జర్మన్ సహాయానికై తెరచి యున్నాయి. కాని బ్రిటన్ ఒత్తిడిపై ఫ్రాంసు సరిహద్దుల మూసింది.

ఇంతముందు బ్రిటన్ చేసేదేమిటి? ఫ్రాంకోకు "బెల్లిగెరెంటు రైట్సు" (ఆయుధాలు కొనుక్కునే హక్కు) ఇవ్వడం. తర్వాత ఆహార పదార్థాలు స్పెయిన్ ప్రభుత్వానికి పోకుండా బ్లాకేడ్ చేయడం. ఈ ఆపదనుండి రక్షించాలంటే బ్రిటిష్ కార్మికులు, వీదిత దేశ ప్రజలు సహాయం నేటినుండే చేయాలి. మన దేశంలో జహ్వారు విజ్ఞప్తి ననుసరించి సహాయము గావించాలి. ఆహార పదార్థాలే ఉంటే స్పెయిన్ కెంత ద్రోహం తలపెట్టినా అప్పుడే ఓడిపోదు. దానికి కారణం ప్రభుత్వం తరపున ప్రజలుండటమే.

ఇటలీ జర్మనీ లెంత సహాయం గావించినా, ఎంత ఆయుధ సంపత్తి ఖర్చుచేసినా ఎబ్రో రంగాన ఫ్రాంకో జయించలేక పోయాడు. ఇపుడు తాత్కాలికంగా ప్రభుత్వం ఎబ్రో రంగాన్నుంచి వెనక్కి తగ్గినా అపజయం క్రింద లెక్కగాదు. ఇన్ని నెలలనుండి ఎబ్రోరంగాన యుద్ధం చేయడంవల్ల ఇరుపక్షాల ఒక లక్ష మంది మరణించారు, వెలన్షియావైపు ఫ్రాంకో దాటి సల్పలేకపోయాడు.

స్పెయిన్ ప్రభుత్వం నుండి వెడలిపోబోతున్న విదేశ వలంటీర్లు 53 దేశాల వారున్నారట. మొత్తం 13 వేలున్నారు. అందులో బ్రిటిష్‌వారు 800 మంది, 350 కెనడావారు. 103 రష్యన్లు ఉన్నారు. దీన్నిబట్టే స్పానిష్ ప్రభుత్వ పక్షాన ప్రపంచాభిప్రాయ మేమిటో తెలుస్తుంది.

ఫ్రాంకో-జర్మనీ సంధియా?

బ్రిటిష్ ప్రధాని ఛాంబర్లేన్ వరుసబెట్టి సంధులు చేసుకుంటూ వస్తున్నారు. మ్యూనిక్ ఒడంబడిక అయింది. ఆంగ్లో-ఇటలీ ఒడంబడిక అయింది. అయినా తృప్తి లేదు. ఫ్రాంసుకు ప్రయాణ మవుతున్నారు. కారణం? కొందరు కాలనీల విషయమై జర్మనీకి వ్యతిరేకంగా ఫ్రాంసు బ్రిటన్లు నిలుస్తామని అంటున్నారు. అందుకు కాదు. ఇపుడు ఛాంబర్లేను ప్రభుత్వం వెనుక ధనిక వర్గాల దృష్టిలో రష్యా ఉంది. దానిపై దాడి చేసే ఫ్రాంసు స్పైకాలలోని ప్రజాస్వామ్య పక్షం అధికారం తగ్గిపోవాలి. అందుకోసమే ఛాంబర్లేను ఫ్రాంసు ప్రయాణం. ఫ్రెంచి-జర్మన్ దేశాలకు ఒక సంధి చేయాలని ఛాంబర్లేను పట్టుదల. అది ఈ రెండు దేశాలు యుద్ధానికి దిగమని సంధి. అందుకై దలదీర్, విదేశ మంత్రి బోనెట్‌లు కమ్యూనిస్టులను అణచాలి, కమ్యూనిస్టు పార్టీని నిషేధించి, పత్రికా స్వాతంత్ర్యాన్ని అణచడానికి వీరిద్దరూ కుట్రలు సల్పారు. కాని ప్రజాభిప్రాయానికి భయపడి ఇంకా ఆ పని చేయలేదు. ఈ సంధి వెనక్కి పోవడానికి కూడా మరొక కారణం ఉంది. మధ్య యూరపులో హిట్లర్ తన ఇష్టం వచ్చినట్లు చేసికోడానికి బోనెట్ తయారయి 25 ఏండ్ల దాకా ఫ్రాంసు పై దండెత్తకుండా హిట్లరును అడిగాడట. కాని హిట్లరుకు ఇది చాలలేదు. ఫ్రెంచి కాలనీలపై మనస్సున్నది. మధ్యయూరప్ తనంతకు తానే లొంగుతున్నది. అందుచే ఈ సంధికి ఒప్పుకోలేదు.

ఇలాంటి విషమ స్థితిలో పాప్యులర్ ఫ్రంటు భగ్నం కాకూడదని ఫ్రెంచి కమ్యూనిస్టులు రాడికల్ సోషలిస్టులకు హెచ్చరిక గావించారు.

తూర్పు యూరప్ స్థితిగతులు

మ్యూనిక్ ఒడంబడిక తర్వాత క్రమ క్రమముగా జకోస్లోవేకియా శిథిలమౌతున్నది. అనుకొన్న దానికంటె అధికంగానే జర్మనీలో కలిసింది, జర్మనీలో ప్రేగ్ పవర్‌స్టేషన్ కూడ కలిసిపోయింది.

హంగేరీ సమస్య తేలిపోయింది. స్లోవేకియాకు కూడ అటానమీ ఇచ్చారు. ఇక రెండు నెలల్లో ఎన్నికలు.


ఓనిస్ నిష్క్రమణ తర్వాత క్రమక్రమేణా జకోస్లోవేకియా యొక్క బూర్జువా ప్రభుత్వం పూర్తిగా లొంగుతూ వచ్చింది. డాన్ సిరోవీ (నేటి ప్రధాని) కమ్యూనిస్టు పార్టీని నిషేధించడమేగాక, హిట్లర్‌ను సంతృప్తి పరచడానికి ప్రేగులోని "రెడ్ ట్రూత్" అనే కమ్యూనిస్టు పత్రికను అడిచేయడమేగాక ఆ స్థలాన్ని ఆక్రమించుకొన్నారు. ఇలాగే ఇతర రాష్ట్రాలలోని కమ్యూనిస్టు పత్రికలను అడిచేశారు. ఇంత జేసినా హిట్లర్‌కు ఇతనియందు నమ్మకంలేదు. విదేశ మంత్రిని దాకలోవస్కీని ప్రధానిని చేయమని హిట్లర్ అజ్ఞాపించాడు. ఇతడు రష్యా రాయబారితో అపుడే, రష్యా-జక్కు సంధి అంతమయినట్లే అని చెప్పాడు. అంటే జకోస్లోవేకియా, నాజీ జక్ అయిపోయిందన్నమాట. ఇక ఇతని (దాకోలోవస్కీ) పరిపాలనలో హిట్లర్ అజ్ఞానుసారంగా కార్మిక, ప్రజాస్వామ్య ఉద్యమాలు అణచబడతాయనడానికి సందేహమా?

జక్‌లో భాగం కొన్న హంగేరీ జర్మనీపక్షాన ఉంటున్నది. కంపర వద్ద రుమేనియా రాజు లండన్ వచ్చారు. బ్రిటిష్ ఫ్రాంసుల ఆర్థిక సహాయమా? జర్మనీతో ఆర్థిక రాజకీయ సంప్రదింపులా అని ఊగులాడుతున్నారు. ఇలాంటి స్థితిలో బాల్కాన్ ఎటెంటీ కలవబోతున్నది. ఇవి జర్మనీని వ్యతిరేకించవచ్చు, వీటి మిలటరీ అధికారులు కూడ సమావేశం కానున్నారు. ఎన్నికల సందర్భాన మాట్లాడుతూ యుగోస్లోవియా ప్రధాని "మనం ఇతరుల భూమిని కోరటలేదు. మనదొక అంగుళమైనా ఇతరుల కీయము" అని అన్నాడు.

రష్యా ఆత్మరక్షణ

తూర్పు యూరప్‌ను నెమ్మది నెమ్మదిగా దిగమ్రింగిన తర్వాత రష్యాలోని యుక్రైన్‌ను మ్రింగాలని తలచు తున్నాడు హిట్లర్. దానికి ఛాంబర్లేను సహాయం చేస్తున్నాడు. ఫ్రాంసును మెదవకుండ [illegible] కనిపెట్టియేరష్యా ఆత్మరక్షణకై విపరీత [illegible] హాలు కావించుతున్నది, రష్యా పడమటి ప్రాంతాలను చుట్టూ 100 మైళ్ళదాకా ఖాళీచేస్తున్నారు; అక్కడున్న అడవులు, బ్రిడ్జీలు, రోడ్లు, గ్రామాలను కోటలగా మార్చుతున్నారు క్రొత్త "మాగినెట్ లైను"ను సృష్టిస్తున్నారు. రుమేనియా పోలండు, ఇస్తోనియాల వైపున ఈపని సాగుతోంది. ఉత్తరాన ఫిన్‌లాండ్ వరకు, దక్షిణాన పర్షియా, వరకు కూడ దీన్ని పొడిగించుతారని వార్త.

ఛాంబర్లేను రష్యాను విడదీసిన నాటినుండి అతని ప్రయత్నా లర్థమయినాయి. ఫాసిస్టుల నుండి సామ్రాజ్యవాదుల నుండి రక్షించుకో దానికి రష్యా ఎపుడూ సంసిద్ధమే.



మాతృదేశ సంరక్షణానికి సిద్ధంగా ఉన్న రష్యన్ నావికా సైనికులు.

సంస్థానాలు

(8 వ పేజీ తరువాయి)

హైదరాబాదు

హైదరాబాదులో సత్యాగ్రహం తీవ్రంగా సాగుతోంది. 1? వ తేదీ నాటికి స్టేట్ కాంగ్రెసు తరఫున 9 సత్యాగ్రహ దళాలు పని వాళ్లంటేట్లు ప్రభుత్వముచే అరెస్టు చేయబడ్డాయి. నవంబరు 21 వ తేదీని అఖిల హైదరాబాదు సత్యాగ్రహ దినం, సంస్థానంలోని అన్ని తాలూకా లందును జరుగును. హిందూ సివిల్ లిబర్టీస్ యూనియను తరఫున 1? మంది, ఆర్యసమాజ్ డిఫెన్సు లీగు తరఫున 4? మంది, యుద్ధప్ర 21 మంది అరెస్టు చేయబడ్డారు. సత్యాగ్రహ సమయంలో ప్రజలను, నాయకులను పాటో తీస్తున్న గోవర్ధన శర్మగారిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయన స్టేట్ కాంగ్రెసుతో సంబంధం లేనివాడైనా పాసుపోర్టు గురించిన అనుమతు అరెస్టు చేసినందులకు తాను నిర్విణ్ణుడనైనానని గోవర్ధన శర్మగారు చెప్పారు. యునైటెడ్ ప్రెస్

1. నైజాంయొక్క అధ్యక్షత్వం క్రింద బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటుచేయుట హైదరాబాదు ప్రజల ఆశయం. దీనిని 10 సంవత్సరాలలో పూర్తిగా అమలు జరపడానికి పూనుకోవాలి. 1919 వ సంవత్సరంలో మాంటేగూ సంస్కరణముల ఆధారం తీసుకొని తయారు చేయబడి జనవరి ?? వ తేదీని ప్రకాశపరిచినవానిలో విచేదించబడిన పద్ధతుల ననుసరించి వెంటనే సంస్కరణల ప్రారంభము చేయాలి. (యీ పని జరుగు ఆలోచింపకపోతే సంస్థానములో ఆవేశం అన్నాడు)

2. సంస్థానంలో వాక్కు, పత్రికా సభా సంఘ స్వాతంత్ర్యం మొదలగు ప్రాథమిక హక్కులను ప్రజల కిమ్ము నైజాం ప్రభువు ప్రకటన చేయాలి. ప్రజల పౌరస్వత్వపు హక్కులపై ఆంక్షలు వేసే ఆర్డర్లన్నీ వెంటనే రద్దు చేయాలి.

3. అల్ప సంఖ్యాకుల మత విజ్ఞాన భాషా రక్షణలకై తగు ఏర్పాట్లు చేయబడవలయును. వాటిని భంగపర్చే శాసనాలు చేయరాదు.

4. లెజిస్లేటివ్ కౌన్సిలులో మొత్తం సభ్యులలో మూడువంతులకు మించి మహమ్మదీయ సభ్యులుండరాదు. ఎన్నికలన్నీ జాయింటు ఎల

దాయవాదాలన్నీ అణిపోయినట్లుగానే హిందువులు పరిగణిస్తారు.

ఈ షరతుల సంప్రదింపుల గురించి స్టేట్ కాంగ్రెస్ నాయకులకు కూడా తెలియజేయబడింది.

దేశములోని యితర సంస్థానాలలో పోరాటం సాగిస్తూ వున్న ప్రజా మండలులు, స్టేట్ కాంగ్రెసులు ప్రజల ఆర్థిక పౌరత్వాలను హక్కులను పురస్కరించుకొని, పోరాటాన్ని సాగిస్తూ వాటికి పౌరస్వత్వపు హక్కులంతై పోరాటాన్ని జోడించాయి. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కూడా ఆర్థిక హక్కుల కొరకు కూడ పోరాటాన్ని సాగించాలి. అవి లేకున్నతో పోరాటానికి తగిన బలం చేకూరదు. ప్రభుత్వాన్ని లొంగదీయడం కష్టం.

పోలీసుల కాన్ఫరెన్సు.

హైదరాబాదు సంస్థానపు పోలీసు అధికారులు కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంటును, కొన్ని విషయాలను గురించి చర్చించుటకు బెజవాడలో 20 వ తేదీని సమావేశమైనారు, హైదరాబాదు సత్యాగ్రహానికి కృష్ణా జిల్లా


హైదరాబాద్ డిక్టేటర్లు



1 వ డిక్టేటరు
స్వామి రామనాథ్ తీర్థ



2 వ డిక్టేటరు
ఏ. లక్ష్మీనరసింహా రెడ్డి



3 వ డిక్టేటరు
రామచంద్రరావు. నందపూర్‌కార్
బి. ఏ. ఎల్. ఎల్. బి.

తెలుస్తుందనెటు శ్రీకృష్ణ శర్మగారు కూడా అరెస్టు చేయబడ్డారు. 17 వ తేదీని 8వ డిక్టేటరుగారు యన్. కోదండరావుగారు అరెస్టు చేయబడ్డారు. పోలీసులు ఎంత చెప్పినా చెదరిపోకుండుటచే 7 గురు అరెస్టు చేయబడ్డారు. 2 వ డిక్టేటరు అయిన శ్రీ లక్ష్మీ నరసింహా రెడ్డిగారికి 18 మాసములు కఠిన శిక్ష, 100 రూపాయలు లేకుంటే రెండు నెలలు శిక్ష విధింప బడినది.

రాంపల్లిలో పూనా నుండి వచ్చిన సత్యాగ్రహుల విచారణ జరుగుచుండగా "కేసరి" అను స్థానిక పత్రికాకరు విచారణలో మాట్లాడుచున్నారని పోలీసు మేజిస్ట్రేటుతో రిపోర్టు చేయగా ఆయన పత్రికను కోర్టునుండి బయటికి పంపివేసెను. ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ శాఖలకు మంత్రిగా పని చేస్తున్న బ్రాహ్మణుగారి అధ్యక్షం క్రిందనే సంస్థానంలో ప్రస్తుతం నిర్బంధ విధానం సాగుచున్నది.

ఇటీవల సంస్థానంలోని కొందరు హిందూ నాయకులతో సంస్థాన ప్రభుత్వం యీ దిగువ షరతుల చర్చించినట్లు తెలియు చున్నది.

క్టరేటు పద్ధతిలో వుంటాలి.

5. ప్రభుత్వ ఉద్యోగములలో మహమ్మదీయులకు మాటికి 50 కి మించి ఉండరాదు. వంశ పారంపర్యా సంక్రమించే పటేలు, పట్వారీ, ఉద్యోగాలను యీ విషయములో ప్రభుత్వ ఉద్యోగాలుగా లెక్కించరాదు. యీ దామాషా పూర్తి అయేవరకూ, హిందువులకే అన్ని వుద్యోగాలు ఇవ్వాలి.

6. (ఎ) ఇతర భాషలవారు పదవంతు విద్యార్థులుంటే ఆయా విద్యాలయాలలో వారికి వారి మాతృభాషలో బోధన జరగాలి. కాలేజీలలో హిందుస్తానీగాని, ఇంగ్లీషుగాని బోధనా భాషగా ఉండాలి. (బి) జిల్లా ఆఫీసులు, కోర్టులలో ఆయా రాష్ట్రీయ భాషనే ఉపయోగించాలి. అంతకు పైకోర్టులలో హిందుస్తానీ ఉపయోగించవచ్చును.


7. హిందూ దేవాలయాలను నిర్వహించుటకు హిందూ శాసన సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలి. అదేవిధముగా మహమ్మదీయులకు వేరే కమిటీ వుండాలి.

8. యీ షరతులలో దేనిని నిరాకరించినా

మీదుగా ఏ సహాయము రాకుండ చేయుట అనే ప్రధాన విషయాన్ని చర్చించుట కూడ. వారి సంభాషణల ఫలితంగా హైదరాబాదు సరిహద్దులలో నుండే కాంగ్రెసు వాదులకు ఉపద్రవము కలుగవచ్చును. ఇట్టివి జరుగకుండ అడ్డుచేయుటకు మద్రాసు కాంగ్రెసు మంత్రి వర్గము తగు చర్య తీసుకోవలెను.

పట్టాభిగారిని వేధించుట

అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీ మెంబరు, అఖిలభారత సంస్థాన ప్రజా మహాసభాధ్యక్షులును అగు శ్రీ బి. పట్టాభి సీతారామయ్య పంతులుగారు 17 వ తేదీని జరిగిన సంస్థాన ప్రజల మహాసభ వర్కింగు కమిటీ మీటింగుకు వెళ్ళుచుండగా మార్గ మధ్యమున హైదరాబాదు సంస్థానపు పోలీసులు ఆయనను డోర్నకల్ వద్ద కలసికొని అక్కడి నుండి వెనుకకు తిరిగి పొమ్మనిరి. ఆ విధముగ ఆర్డరును చూపవలసినదని పంతులుగారు కోరగా అది తనవద్ద లేదని చెప్పాడు. తన ప్రయాణమును మానుకొనవని పట్టాభిగారు చెప్పారు. ఫలితాను ఎవయం సికింద్రాబాద్ స్టేషన్‌లోనికి "టీ" తాగుటకై ప్రక్కనున్న హోటలుకు వెళ్ళబోగా వారిని సంస్థాన పోలీసులు అటకాయించారు. పట్టాభిగారు సంస్థానం గుండా పోవుచున్నను ప్రతి రైల్వే స్టేషనులోను



స్టేట్ కాంగ్రెసు అధ్యక్షులు
గోవిందరావు నానల్

ప్రజలు వేలకువేలు వచ్చి మహాత్మా గాంధీకి జై, కాంగ్రెస్‌కీ జై అని ఆకాశమంటేటట్లు నినాదాలు చేశారు. పట్టాభిగారి జీవితంలో "ఇట్టి ఘటనను ఎప్పుడూ అనుభవించి యుండలేదు" ఏ ఆవాంతరములు లేకుండనే పట్టాభిగారు బొంబాయి చేరగలిగారు.

తిరువాన్కూరు

తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యురాలగు అక్కమ్మ చెరియన్‌గారిని రాజద్రోహ నేరం క్రింద 2వ తేదీ రాత్రి అరెస్టు చేశారు. తరువాత 2,000 రూపాయల స్వాతంత్ర జామీను, అట్టివే ఇద్దరి జామీనులు ఇచ్చే షరతుమీద ఆమె జామీనుపై విడుదల చేయబడింది. కాని ఏదో ఉపన్యాసంలో రాజద్రోహం ఉంది అనే నేరం మీద ఆమెను తిరిగి 15 వ తేదీని అరెస్టు చేశారు. ఆమె తరఫున వకాల్తనామా తీసుకొనిన కె. టి. థామస్ బార్-ఎట్-లా గారు క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు క్రింద శిక్షింపబడినందున ఆయన న్యాయవాదిగా వుండే హక్కు 2 ఏండ్ల వరకు రద్దు అయిన కారణంచే, ఆమె తరఫున వాదించుటకు అధికారము ఇవ్వలేదు. ఇంకొకరు జామీను పిటీషను పెట్టగా జామీను నిరాకరింపబడినది.

మహాత్మా గాంధీగారితో మాట్లాడుటకు తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసుచే నియోగింపబడిన కమిటీ మహాత్మునిని కలుసుకొని మాట్లాడారు.

అల్లెప్పీ కార్మికుల జీతాలను రూపాయికి అణా వంతున హెచ్చించుటచే కార్మికులు సమ్మెను విరమించుకొన్నారు. స్టేట్ కాంగ్రెసు వీరికి సంపూర్ణ సహకారాన్ని చేసింది— లైసెన్సులేని తుపాకులున్నాయని 15వ తేదికి క్విలానులో 3- మంది అరెస్టు చేయబడ్డారు. అప్పుడే 118 తుపాకులు వశాలు చేయబడ్డాయి అందులో 100 కి లైసెన్సు లేదుట.

రాజకోట

రాజకోట సంస్థానములో సత్యాగ్రహాన్ని సాగించేటందుకు బొంబాయి నుండి 2 దళాలు వెళ్లాయి. కరాచీ కథియవార్ మొదలగు యితర ప్రాంతాలనుండి కూడ సత్యాగ్రహుల

దళాలు బయలుదేరాయి. 17 వ తేదీ నాటికి మొత్తం 204 మంది అరెస్టు చేయబడ్డారు. అరెస్టు అయిన వారిని జైళ్ళల్లో చాలా హింసిస్తున్నారు.

బొంబాయి నుండి రాజకోటకు బయలుదేరిన మొదటి దళాన్ని వల్లభాయిగారే స్వయంగా సాగనంపారు. శ్రీమతి మణిబేన్ పటేలు రాజకోట సంస్థానంలో పునన్యాసాలిస్తూ సత్యాగ్రహాన్ని శాంతి యుతంగా సాగించవలసిందని హెచ్చరిస్తున్నారు.

రాజకోట సంస్థాన ప్రభుత్వము ప్రజలపై సాగిస్తూవున్న హింసను ఖండిస్తూ సంస్థానంలోని మితవాద ప్రముఖులు ప్రకటన చేశారు. ఉద్యోగం చేస్తూవున్న ఒక పోలీసు ఇన్స్పెక్టరు అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు యీ నిర్బంధం వల్ల అసమ్మతిని తెలుపుతూ రాజీనామా ఇచ్చారు.

నవంబరు 15 వ తేదీని రాజకోట అంతటా అఖిల రాజకోట దినము జరిగింది. అనేక ప్రాంతాలలో అరెస్టులు జరిగాయి. హర్తాళ్ళు జరిగింది. ప్రతిదినమూ సభలకు హాజరవడానికి సాయంత్రం 4 నుండి 7 గంటల వరకూ హర్తాళ జరుగుచున్నది.

విదురాశ్వత్థం విచారణ

మైసూరులో విదురాశ్వత్థం పోలీసు కాల్పులను గురించిన సర్ వేపా రామేశం కమిటీవారి విచారణ రిపోర్టు బైటపడింది. ఆదుర్ఘటన కాంగ్రెసు వారి ప్రచారంవల్లనే సంభవించిందని, మైసూరు చట్టాలలో ప్రజా స్వాతంత్ర నిరోధక శాసనాలేమీ లేవనీ, పోలీసు కాల్పులు జరగడం న్యాయమేననీ దాని సారాంశం.

ఈ విచారణకోసం మైసూరు ప్రభుత్వానికి రు 40,000 లు ఖర్చుఅయింది. అందులో వేపా రామేశంగారికి రు 14,700 లు; డా॥ డి. సౌజా గారికి 19,700 లు: గవర్నమెంటు అడ్వకేటుకి 2,300; అతని అసిస్టెంటుకి 470 జస్టిస్ నాగేశ్వరయ్యరుకు ఈ 47 రోజులకి నెల 1కి 1500 చొప్పున జీతం, ముట్టాయి.

దినోత్సవాలు.

కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ యాజమాన్యాన్ని రష్యా విప్లవం యొక్క 21వ వార్షికోత్సవం యీ క్రింది ప్రదేశాలలో జయప్రదంగా జరిగింది. బహిరంగ సభలలో సోవియట్ యూనియన్‌కు జే, జేలు అర్పిస్తూ తీర్మానాలు ఆమోదింప బడ్డాయి. బెజవాడ, బందరు, కాకినాడ. రాజమండ్రి. గుంటూరు. తెనాలి. అనంతపూరు, నంద్యాల. పొట్టిపాడు. వెంకటగిరి. అబ్బూరు, బొల్లవరం, దమ్మాలపాడు. వత్తికొండ. వీరులపాడు. కొణతమాత్మకూరు.

[ఆంధ్రదేశ మంతటా. యుద్ధ ప్రతికూల దినము. కెమాల్ దినము జరిపినట్లు వార్తలు వచ్చాయి. స్థలాభావముచే ప్రచటించనందుకు విచారించుచున్నాము. —సం]

* * *

పెద్దాపురం

1-11-38 న పెద్దాపురంలో శలపాక వెంకట విభుడుగారు కన్వీన్ చేసిన విద్యార్థి సభ, సంఘాన్ని స్థాపించింది. యల్లమిల్లి వెంకటచలం బి. ఎ. బి. యల్, గారు అధ్యక్షత వహించారు. పలువురు ఉపన్యసించారు.

విద్యార్థి సంఘానికి సుందరనీడు రాజారావు గారు కార్యదర్శిగా ఎన్నుకొన బడిరి.

ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘము

ది 20-11-38 తారీఖున సాయంత్రం 3 గంటలకు కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా పొట్టిపాడు రైతాంగ విద్యాలయంలో ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ కార్యనిర్వాహక వర్గం కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ఈ దిగువ తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించినది.

1. ది 4-9-1938 నుండి 19-11-38 వరకు జమా ఖర్చుల కార్యదర్శి నివేదికను పరిశీలించి ఆమోదించడ మయినది.

2. ఎస్టేటు ల్యాండుయాక్టు సవరణల గూర్చి ఆందోళన ప్రచారపు ఏర్పాట్లను గూర్చి ముందు సమావేశములో చర్చించునట్లున్నూ, ఈలోపుగా ప్రతి జిల్లా సంఘం సమావేశమై ఆయా జిల్లాలలో గావించవలసిన ప్రచార ఏర్పాట్లను గూర్చి ఆలోచించుకొని అందులకు గూర్చి సమగ్రమైన నివేదికను ముందు జరుగబోవు రాష్ట్రీ కార్యసంఘ సమావేశమునకు పంపవలసినదిగాను తీర్మానించడమైనది.

3. డిశంబరు 18 మొదలు 25 తారీఖువరకు జమీన్దారీ రైతు రక్షణ వారమును రాష్ట్రీ మంతటను రైతు లందరును జరుపవలసి నదిగాను, ఇందులకు జిల్లా సంఘములు తీవ్ర ప్రయత్నములు చేయవలసినదిగాను తీర్మానించడమైనది.

4. శ్రీయుత వాసిరెడ్డి శివలింగప్రసాద్ గారిని ఆర్గనైజింగు కార్యదర్శిగా నియమించుటకు తీర్మానించడమైనది.

5. గుంటకల్లులో డిశంబరు 30, 31 వ తారీఖులలో జరుగనున్న అఖిలభారత కిసాను కమిటీకి పిర్యేయుటప్ప స్వామి సహజానంద సరస్వతి, ఇందులాల్ యాజ్ఞిక్, బంకిం ముఖర్జీ మొదలగు రైతు నాయకులను ఆంధ్రదేశంలో సంచార మొనర్చుటకు ఆహ్వానించుటకును వారి సంచార కార్యక్రమమును జిల్లా సంఘములతో సంప్రదించి ఏర్పాటు చేయుటకును ప్రధాన కార్యదర్శికి అధికారమివ్వబడ మయినది.

7. మద్రాసు ప్రభుత్వం జమీందారీ విచారణ సంఘ నివేదికలో సుమారు 50 లక్షల మంది ఉన్న జమీందారీ రైతు సమస్య మినహాయించ బడుననియు, ఇప్పటికే వారికి కొంచెము రక్షణ కల్గిస్తూన్న 1936 ఆక్టు 8 (మద్రాసు ఎస్టేట్సు సవరణ ఆక్టు) ఉపసంహరింప బడుననియు వచ్చే వార్తలు కమిటీవారికి భయోత్పాదం కల్గించుచున్నవి, ఇప్పటికే బిల్లు వచ్చునని భయంతో జమీందార్లు త్వరపడి అక్రమంగాను, దౌర్జన్యంగాను అనేక ప్రదేశాలలో రైతులభూములను ఆక్రమించు కోనుచు రైతుల హక్కులకు భంగము కల్గించుచున్నారు, కాబట్టి ఈ విషయాలను గుర్తించి, రాబోవు ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణ బిల్లులోకి షరతులన్నింటను జమీందారీ, అగ్రహారం రైతులకు కూడ వర్తించునట్లు శాసించవలసినదే గాని వారి విషయమును వాయిదా వేయకూడదని మంత్రి వర్గంను ఈ కమిటీవారు హెచ్చరించుచూ రాష్ట్రీ మంతటను ఈ విషయమై ఆందోళన చేయవలసినదిగా రైతు సంఘములను హెచ్చరించడమైనది.

ఇంకా కొన్ని తీర్మానాలు చేశారు.

విద్యార్థి యువజన సంఘాలు, బందరు.

2-11-38 వ తేదీన బందరు యువజన సంఘం కామ్రేడ్ మునిపల్లి రామారావుగారి ప్రోద్బలమున స్థాపించబడింది. ఈ క్రిందివారు కార్యనిర్వాహక వర్గముగా నెన్నుకొనబడిరి.

కామ్రేడ్ కాగిత సుబ్బారావు (అధ్యక్షుడు)
,, భోగాదుల వెంకట రామారావు (ప్రధాన కార్యదర్శి)
,, పమిడికాయల కృష్ణమూర్తి (సంయుక్త కార్యదర్శి)

3-11-38 వ తేదీన బందరు పట్టణ విద్యార్థి సంఘం సమావేశమై, అధికారుల ఆగ్రహానికి గురియై కాలేజీల విడిచిపెట్టిన విద్యార్థులకు సానుభూతి తెల్పుచూ తీర్మానించింది. నూతన కార్యనిర్వాహక వర్గంగా క్రింది వారిని ఎన్నుకొన్నది.

కామ్రేడ్. సి. బి. కోటేశ్వరరావు (అధ్యక్షుడు)
,, టి. హరహరరావు (ఉపాధ్యక్షుడు)
,, యం. వెంకటేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి)
,, జి. రామకృష్ణ (సహాయ కార్యదర్శి)
,, వై సుబ్బారావు (కోశాధిపతి)

కత్తిరింపులు

ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సెక్రటరీ పుచ్చలపల్లి సుందరయ్యగారు బెజవాడనుండి జిల్లా మేజిస్ట్రేటు అనుమతి లేనిదే వార్తాలేఖ (న్యూస్ లెటరు) పంపకూడదని నిషేధింపబడ్డారని తెలియుచున్నది. ఈ ఆర్డరు జిల్లా మేజిస్ట్రేటు నుండి గాక ప్రభుత్వమునుండియే వచ్చుట గమనింప తగిన విషయము. అభ్యంతర కరమైన వ్రాతలను ప్రభుత్వము నిషేధించుట, ఊహించ వచ్చును. కాని అభ్యంతర కరమైన విషయా లుంటాయేమోనని అనుమానం చేత వ్రాయుటనే నిషేధించుట, అధికార దుర్వినియోగము; కాంగ్రెసు మంత్రివర్గమే యిట్టి పనులు చేయుట ప్రజలు సహించరు. కాబట్టి ఈ దారుణమైన ఉత్తరువును ఎవరు బాధ్యులైనా జాగ్రత్త పడాలి. ఉద్యోగ స్వీకారానికి పూర్వం బ్రిటిషు వారి చేతులలో కాంగ్రెసు పొందిన నిర్బంధ విధానాన్నే తమతో విభేదించు వారిపై ప్రయోగించ గల మనుకొంటే మంత్రులు తమ గొయ్యి తామే త్రవ్వుకొంటున్నారు. లేనిచో పూర్వపు మంత్రి వర్గాలవలె పోలీసుల మిలిటరీపై ఆధారపడాలిసిన గతి వస్తుంది, అంటే కాంగ్రెసు మంత్రులు సామ్రాజ్యవాద ఛత్రాన్ని మోసే బంటులు అవుతారన్న మాట. సుందరయ్యగారికి వార్తా లేఖలు వ్రాసుకోడానికి స్వేచ్ఛ నివ్వాలని కోరుతాము. సాధ్యపడితే వారి లేఖలను కాం[illegible] లాగు చేయడానికి ఇన్ఫర్మేషన్ మంత్రిగారు సూచనలిచ్చి సాయపడ వచ్చును.

—ఇండియన్ ఎక్స్‌ప్రెస్
21—11—38

అదీ —ఇదీ —అన్నీ

వ్యాయామ శిబిరము.

ఆంధ్ర రాష్ట్ర యువజన సంఘ యాజమాన్యమున రాష్ట్రమున కంతకు ఒక "వలంటీయరు వ్యాయామ శిక్షణా శిబిరము"ను నెలకొల్పి ఆంధ్ర యువకులకు తగు శిక్షణ నివ్వవలయు ననియు, అట్టి శిబిరమును ప॥ గో॥ జిల్లా యందు ప్రారంభించుటకునూ, దానికి నన్ను అధ్యక్షుడుగా నియమించుచూ, రాష్ట్రసంఘమువారు 30-10-38 తేదీన భీమవరంలో సమావేశమై తీర్మానించిరి. డిశంబరు 1వ తేదీ నుండి శిబిరము ప్రారంభము చేయవలెననియు. శిబిరమునకు వచ్చు వలంటీయర్లు, యునిఫారం 12-0-0 లతో సహా నవంబరు 20 వ తేదీకి పంపివేయ వలయుననియు, నిర్ణయించితిమి, కాని యీ జిల్లాలో బోర్డు ఎన్నికల సంరంభములో మేమందరము చిక్కుకొని యుండుటచే శిబిరమునకు కావలసిన యేర్పాట్లు ధనము, చేకూర్చ జాలకపోతిమి. డిశంబరు 1వ తేదీ నుండియే ప్రారంభించుటకు వ్యవధి చాలా తక్కువగా నున్నది. గాన శిక్షణా శిబిరము యిదివరకు నిర్ణయము ప్రకారము డిశంబరు మూడవ వారములో ఏ తేదీన ప్రారంభింప బడేది ముందు తెలియపర్చెదము. పాత కాలకు రాగోరు వలంటీయర్లు యునిఫాం 12-0-0 లతో సహా తమ దరఖాస్తులను జిల్లా లేక తాలూకా యువజన సంఘముల సిఫార్సులలో డిశంబరు 15 వ తేది లోపున చేసినట్లు పంపవలయును. శిక్షణా శిబిరానికి రాదలచిన యువజనులు ముఖ్యముగా గమనింప దలచినది ఏమనగా తాము తమ కాలము నంతను జాతీయ సమరములో వినియోగింప కలవారును. శిక్షణా [redacted]. తమ తాలూకాకు మరలిన తర్వాత అచ్చటి యువకులకు తరిఫీదు నిచ్చుటకును సిద్ధముగా నున్నవారుగను, నుండవలెను. ముఖ్యముగా యువజనోద్యమములో పనిచేయువారుగా నుండవలెను. తాలూకాకు ఒక్కరు మాత్రమే తీసుకొనబడుదురు.

దరఖాస్తులు యీ క్రింది విళాసమునకు పంపింప కోర్తాను.

అల్లూరి సత్యనారాయణ.
తాలూకా కాంగ్రెసు ఆఫీసు.
భీమవరం, ప॥ గో॥ జిల్లా.

ఇట్లు,
అల్లూరి సత్యనారాయణ.
అధ్యక్షుడు.

* * *

కృష్ణాజిల్లా యువజన సంఘం
కార్యనిర్వాహక వర్గ సమావేశము

కృ॥ జి॥ యువజన సంఘ కార్యనిర్వాహక వర్గం 12-11-38 తేదీ 12 గం॥లకు పొట్టిపాడులో కడియాల గోపాలరావుగారి అధ్యక్షతను సమావేశమై ఈ దిగువ తీర్మానములను ఏకగ్రీవముగా ప్యాసుచేసింది.

తీర్మానములు

1. ఆం॥ రా॥ యువజన సంఘమువారిచే డిశెంబరు నెలలో భీమవరంలో అధ్యక్షుడు చేయబడే వలంటీరు వ్యాయామ శిబిరమునకు మన జిల్లానుంచి కనీసము 15 మందినైన పంపింపవలసిన అవసర మున్నందువల్ల తాలూకాల వారీగా ప్రతి కార్యనిర్వాహక వర్గ సభ్యుడు కనీసం ఒకరినైనా శిబిరమునకు పంపించుటకు తీవ్రకృషి చేయవలెనని తీర్మానింపబడినది.

2. యువజనోద్యమ వ్యాప్తికి ధ్యాంఘ్రించవలెను అవసరమనిభావించి సుమారు రు 15 ఖరీదుగల ద్యాంపు తెప్పించుటకు ఈ సంఘంవారు తీర్మానిస్తున్నారు. ఇందుకు అవసరమైన వ్యవహారాలన్నిటిని జరుపుటకు అధ్యక్షులు, కార్యదర్శి సి. రాజేశ్వరరావుగార్లను ఒక కమిటీగా నియమించడమైనది.

రామినేని పిచ్చయ్య.
సహాయ కార్యదర్శి.

* * *

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘముల సంయుక్త సమావేశము.

డిశంబరు 4, బెజవాడలో.

ది 4-12-38 వ తేది ఉదయం 8 గం॥లకు బెజవాడలో రైతు సంఘ ఆఫీసుమేడలో ఆంధ్ర రాష్ట్ర రైతు, జమీన్దారి రైతు, ఈనాందారీ రైతు, రైతు రక్షణ, కాంగ్రెసు జమీన్దారి రైతు సంఘముల సంయుక్త సమావేశము జరుగునుగాన ఆయా సంఘముల సభ్యులందరు హాజరు కావలయునని ప్రార్థన. ఈ సమావేశములో జమీందారీ రైతు విచారణ సంఘమువారి నివేదిక, సూచనలను గూర్చియు, ఎస్టేటు బ్యాంకు ఆక్టు సవరణల గూర్చి ప్రచారపు ఏర్పాటుల గూర్చి చర్చించబడును గాన తప్పక హాజరు గావలెనని ప్రార్థన.

ఇట్లు,
బెజవాడ, 21-11-38 } చలసాని వాసుదేవరావు,
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం.

* * *

కృష్ణాజిల్లా రైతాంగ విద్యాలయము

కృష్ణాజిల్లా రైతు సంఘ ఆధ్వర్యమున జరుగుచున్న రైతాంగ విద్యాలయము పొట్టిపాడులో జయప్రదంగా సాగుచున్నది. ఇప్పటి కనేకమంది ప్రముఖులు విచ్చేసి ఉపన్యాసములు గావించిరి. ఉపన్యాసకులలో ముఖ్యులు.

ఆచార్య రంగాగారు
గొల్లపూడి వెంకట చలపతిరావుగారు
కాట్రగడ్డ వెంకట నారాయణరావు M. L. A. గారు
ఘంటసాల సీతారామశర్మగారు
చెరుకుపల్లి వెంకటప్పయ్య బి. ఏ., బి. యల్. గారు
గొట్టిపాటి వెంకటేశ్వరరావు బి. ఏ. బి. యల్. గారు
కాట్రగడ్డ రాజగోపాలరావుగారు
పాతూరి నాగభూషణంగారు
నరసింహదేవర సత్యనారాయణగారు
కాశీనాధుని పూర్ణమల్లికార్జునుడుగారు
సుంకర సూర్యనారాయణ బి. ఏ. గారు
కామినేని వెంకటప్పయ్యగారు

* * *

నేషనల్ యూత్ ఒలింపిక్.

10-11-38 నుండి 14-11-38 వరకు కృష్ణా జిల్లా యువజన సంఘంవారి యాజమాన్యమున జిల్లా నేషనల్ యూత్ ఒలింపిక్ పందెములు గన్నవరం తాలూకా పొట్టిపాడులో జరిగాయి.

మొత్తం పందెములలో 190 మంది పాల్గొన్నారు. మొదటి సంవత్సరం అగుటచే చాల అప్లికేషన్లు తిరస్కరింప బడినాయి. ప్రతిరోజూ వేలకొలది ప్రేక్షకులు వచ్చేవారు. ఫైనల్సు రోజున సుమారు 700 మందితో ఊరేగింపు జరిగింది. యువజన గీతాలు, నినాదాలతో క్రీడా రంగానికి పోయారు.

ప్రతిరోజూ ఉపన్యాసాలు, చర్చల ద్వారా రాజకీయ శిక్షణ యువకుల కీయబడింది.

14-11-38 వ తేదీన అన్నె అంజయ్యగారి అధ్యక్షత క్రింద సభ జరిగింది. ప్రొఫెసర్ రంగాగారి సందేశం చదువబడింది. తర్వాత కాట్రగడ్డ నారాయణరావు, పేట బాపయ్య, సి. రాజేశ్వరరావు, కాట్రగడ్డ రాజగోపాలరావు గారలు మాట్లాడారు. ఒలింపిక్ ఉద్దేశ్యాలు, యువజనుల కుండవలసిన శక్తి, యువజన సంఘాల కృషిని గురించి ఉపన్యసించారు. తర్వాత ఆయా బహుమానాలను అధ్యక్షులు పంచిపెట్టారు.

రాత్రి 8½ గంటలకు జిల్లా యువజన సంఘాధ్యక్షులగు కామ్రేడ్ కడియాల గోపాలరావుగారి అధ్యక్షతను, యువజనుల ప్రత్యేక సమావేశం జరిగింది. పలువురు ఉపన్యసించారు.

బహుమానాలు పొందినవారు.

చెడుగుడు:-జాలీ కామ్రేడ్సు టీము బందరు మొదటి బహుమానము, యువజన సంఘం టీము ఈడుపుగల్లు రెండవ బహుమానము.

టగ్ ఆఫ్ వార్:-అప్పికట్ల

రిలేరేస్:-అప్పికట్ల

100 గజాలు పరుగు:-ఎమ్. రాఘవేంద్రరావు (2) డి. రాజగోపాలరావు

హర్డిల్సు:-ఎమ్. రాఘవేంద్రరావు (మొదటి బహుమానము) వెంటయ్య (చినముత్తేవి) రెండవ బహుమానము

లాంగ్ జంప్:- ఎమ్. రాఘవేంద్రరావు (మొదటిది) వెంకయ్య (రెండవది)

క్రికెటు బంతి విసరుట:-వెంటయ్య మొదటిది) అల్లూరి సీతారామస్వామి, చవటపల్లి (రెండవది)

రెండు ఫర్లాంగుల పరుగు:— వెంటయ్య (మొదటిది) పి. ధర్మారావు (రెండవది)

1 మైలు:- పి. ధర్మారావు (మొదటిది) ఎమ్. నీలకంఠం (రెండవది)

సైకిల్ స్లోరేస్:-కె. రాఘవరెడ్డి (మొదటిది) కె. ఆర్. చౌదరి అప్పికట్ల (రెండవది)

సమ్మెట విసరుట:- డి. రాజగోపాలరావు (మొదటిది) ఎమ్ నీలకంఠం (రెండవది)

ఈత:-జె. పురుషోత్తం (2) పి. బసవయ్య (ఆత్కూరు)

ఇట్లు
కాట్రగడ్డ రాజగోపాలరావు
ప్రధాన కార్యదర్శి
కృష్ణాజిల్లా యువజన సంఘం.

* * *

ద్వితీయ కృష్ణాజిల్లా విద్యార్థి మహాసభ.
గన్నవరము

ద్వితీయ కృష్ణాజిల్లా విద్యార్థి మహాసభ నవంబరు 5, 6 తారీఖులలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి గారైన శ్రీ బసవపున్నయ్యగారి అధ్యక్షతను గన్నవరంలో అతి వైభవముగా జరిగెను, మహాసభకు జిల్లాలోని వివిధ ప్రాంతములనుండి సుమారు వేయి మంది విద్యార్థులును, వివిధ విద్యాలయములనుండి పెక్కండ్రు ప్రతినిధులును ఆరుదెంచిరి.

5వ తేదీ మధ్యాహ్నము, 2 గంటలకు సుమారు వేయిమంది విద్యార్థులతో "హెచ్చు జీతాలు పోవాలి" "జానిన విద్యావిధానం నశించాలి" "పరీక్షా విధానం నశించాలి" "విద్యా విప్లవం రావాలి" మొదలగు నినాదములతో పట్టణ మంతయు గొప్ప ఊరేగింపు జరిగెను. ఊరేగింపు తరువాత బసవ పున్నయ్యగారి అధ్యక్షతను మహాసభ ప్రారంభమయ్యెను. ప్రథమమున ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ రామబ్రహ్మముగారు ప్రతినిధులకు, అధ్యక్షులకు స్వాగతోపన్యాస మొసగిరి.

"అనంతరం అధ్యక్షులు విద్యార్థి సంఘాల ఆశయములను గూర్చియు విద్యార్థుల సామాన్య కోర్కెలను గూర్చియూ తెలిపిరి రాత్రి 8 గంటలకు ప్రతినిధుల సమావేశం జరిగెను. వివిధ తీర్మానముల గురించి చర్చించి తీర్మానించిరి.

కలములను బట్టికాక, పేదతనమునుబట్టి, సగము జీతముల నొసగవలెననియు; పదునెండవ రూపాయలకు లోబడిన వార్షికాదాయం కలవారికి జీతము లుండకూడదనియూ; ప్రతి స్కూలు లైబ్రరీకి వార్తాపత్రికలను సప్లయి చేయవలెననియూ; అన్ని విద్యాలయములపైనను జాతీయ పతాకము ప్రతిష్ఠించవలెననియు; స్కూలుఫైనలు, యస్. ఏ., బి. ఏ., పరీక్షలలో ప్యాసులు ఎక్కువ చేయుటకై విద్యార్థియాత్ర సాగించవలసినదిగా రాష్ట్ర విద్యార్థి సంఘానికి సిఫార్సు చేయుచునూ; ప్రతి విద్యాలయంలోనూ రేడియో సెట్లను స్థాపించవలెననియూ; వయోజన విద్యావ్యాప్తికి అవసరమైన కార్యక్రమాన్ని నడిపించుటకునూ తీర్మానించిరి.

అనంతరం నూతన సంవత్సరానికి కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిగెను. పి. సత్యనారాయణ బి. ఏ, గారు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిరి. సహాయ కార్యదర్శులుగా కాట్రగడ్డ వేంకట్రాయుడు, జి. దుర్గాప్రసాదరావు గార్లును, వర్కింగు కమిటీ సభ్యులుగా రాజగోపాలరావు, మల్లికాంబ (తాడంకి) వై. సుబ్రహ్మణ్యం (గుడివాడ) శామ్యూల్‌జాన్ (అవనిగడ్డ) రామారావు (పునాదిపాడు) రావి సుబ్బారావు (చల్లపల్లి) కె. మధుసూదనరావు (నూజివీడు) యస్. వెంకటేశ్వరరావు (కైకలూరు) జె. రాఘవయ్య (గన్నవరం) పద్మావతి (బెజవాడ) గార్లను ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి. జగ్గయ్యపేట, నందిగామల నుండి యిద్దరిని కోఆప్టు చేసికొనుటకు వీరికి అధికారమిచ్చిరి. రాత్రి 2 గంటలకు ప్రతినిధుల సమావేశము ముగిసెను.

మరునాడు 6వ తేదీ ఉదయం 8 గంటలకు తిరిగి బసవపున్నయ్యగారి అధ్యక్షతను మహాసభ జరిగింది. మహా సభలో తీర్మానము లన్నియు చదివి వినిపించ బడెను. తరువాత రాజగోపాలరావు, మల్లికాంబ మొదలగువారు విద్యార్థులకు ముఖ్యమైన అనేక విషయములపై ఉపన్యసించిరి.

శ్యామలా ఆయుర్వేద ఫార్మసీ, తెనాలి.

[illegible]	[illegible] 40-0-0
[illegible]	24-0-0
శ్యామలా [illegible]	1-0-0
[illegible]	15-0-0
శ్యామలామృతం (30 [illegible]) (సమస్త జ్వరములకు)	2-0-0
శ్యామలా[illegible] ([illegible]) (రక్తశుద్ధికి)	1-8-0

[illegible] శాస్త్రి.
గాంధీ చౌక్, తెనాలి.

ప్రకటన

[illegible] 30 సం॥ నుండి [illegible] చేయుచున్న జాలేమర్తి లక్ష్మీనరసింహముగారి గ్రామమైన (జమీందారీ గవర్నమెంటు) [illegible] వరీక్షపత్రిక పుస్తకములు [illegible] కాపీరైటు హక్కులన్ని మావ [illegible] వార్తాపత్రికలలో ఎడ్వర్టయిజు చేసిన జాలేమర్తి నాగభూషణరావు నవయ పుస్తకములను అచ్చువేయించి ప్రచురణ చేయకుండా [illegible] ఇంజక్షను ఇచ్చుచూ గుంటూరు జిల్లా కోర్టువారు O. S నెం 37 సంలో 1-10-38 తేదీ స్టే యిచ్చియున్నారు. ఏమనగా నవయ పుస్తకములు వలయువారు యీ క్రింది విలాసమునకు వ్రాయవలెను.

జాలేమర్తి శేషమ్మ,
ప్రొప్రయిటరు,
పోష్టు బాక్సు నెం 36 అరండల్‌పేట,
గుంటూరు.

ఆరోగ్యసుధ

సమస్త సెగ సవాయి వ్యాధులకు

సెగవ్యాధులు జీర్ణించుట, సవాయి వ్యాధులు జీర్ణించుట, చర్మదోషములు, మూత్రనాళము నందలిమంట, మూత్రము సన్నముగ వచ్చుట, కీళ్ళ నొప్పులు, ఉదుకువ్యాధులు, శుక్లనష్టము మొదలగు వానికి దివ్యామృతము.

సుమారు 1 నెలకు 1 తు॥ రు 4-0-0 లు

సర్వసుధ

ముష్టి మైధునము, అధిక స్త్రీ సంభోగము మొదలగు వానిచే కలిగిన నపుంసకత్వమును పోగొట్టి, కండ పుష్టిని, వీర్యవృద్ధిని జవసత్త్వములను కలిగించును.

1 నెలకు 60 మాత్రలు రు. 10-0-0 లు

N B:- ఇంకను 250 రకముల ఔషధములును, మరికొన్ని అనుభూత మందులును, మాచే రచింపబడిన ప్రసిద్ధములగు ఆయుర్వేద గ్రంధములును మావద్ద దొరకును.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ.

"కానడిడ్"

ఉంగరములు లోలకులు
FAMOUS FOR
నల్లపడక ఎల్లప్పుడు శౌరివలె యుండును
దొరకుచోట్లు
[illegible]
గుంటూరు

శ్రీ చిత్తరంజన్ విలాస్ గుంటూరు.

వెన్నకాచిన నేతితో మేము,
సరుకులు తయారు చేయుదుము,
మరియు అసలు కాఫీ
దొరకు స్థలము.

ప్రొప్రైటరు—వి. సుబ్బయ్య
కొత్తపేట, గుంటూరు.

ఉడిపి శ్రీకృష్ణ భవనం హోటల్, గుంటూరు.

లాడ్జింగు అండ్ బోర్డింగు.


కాఫీ, భోజనములు, గది సదుపాయములు ఏవేళ యందైనను గలుగజేయు హోటలు కావలెంటే గుంటూరు మున్సిపల్ ఆఫీసు వద్ద యున్నది.

బోర్డింగు లాడ్జింగు చాల సౌకర్యముగా నుండును.

మంచి హోటలు కోసం

ఎక్కడెక్కడికీ, ఎక్కడెక్కడ అంటూ వెదుకుతూ ఉంటారు. స్నాన పాన సౌకర్యాలూ - శుచీ, రుచీ, ఉన్న భోజన పదార్థాలూ, కావాలంటే మా ఆంధ్ర భారతీ భవనం (అరండేల్ సత్రం పక్క, హిందూస్థాన్ బ్యాంకికి ఎదుట) కు, ఒక సారి విచ్చేయండి. మీకే బోధపడుతుంది.

యల్. వి. యస్. రావు,
ప్రొప్రయిటరు,
ఆంధ్ర భారతీ భవనం,
గవర్నరుపేట, బెజవాడ. బ్రాంచి: గుంటూరు.



పైల్‌సాల్ ఔషధము, క్యూరాల్ లేబరేటరి

(రిజిష్టర్డు)

బెంగుళూరు సిటీ వారి ఆస్తిన్నీ తయారుచూ అయి వున్నది.

పెద్ద బుడ్డి వెల రు. 5-0-0, అర్ధ బుడ్డి రు. 2-12-0, పోస్టేజి ప్రత్యేకము,

KUREALL LABORATORY BANGALORE CITY PILESOL


పైల్‌సాల్

మలల జాడ్యమునకు శత్రువు లేకనే పూర్తిగా నయమగును. గొప్ప, గొప్ప డాక్టరుల వలన ఆస్పత్రులలో మెప్పు బడసి వాడబడుచున్నది. బ్రిటిషు గవర్నమెంటు వారి వలన హిందూదేశములోను, ప్రపంచ మంతటకును రిజిష్టరు చేయబడిన ఔషధము. పైల్‌సాల్, విలువ గల, పై పూత ఔషధము. ఇది లోపల, వెలుపల, మలల కయినను, రక్తము, చీము పడుట, ఎంత తక్కువ, ఎక్కువ జబ్బులను వెంటనే కుదుర్చును.

పైల్‌సాల్ మందు చల్లగా వుండును. ఆసనమందు [illegible] మందు పూత వలననే పైకి పోవును, ఆసనమందు, జిల, మంటలను వెంటనే ఆపును. పైల్‌సాల్; సుఖ విరేచనము కలుగజేయును. ఉపయోగించు విధానము ఔషధముతో పంపబడును. అనేక యోగ్యతా పత్రములు బడసి యున్నది.

వలయువారు యీ దిగువ విలాసమునకు వ్రాయుడు.

ది మెడికల్ హోల్—గుంటూరు.



లెప్పర్ క్యూర్ (రిజిష్టర్డు)

కుష్టరోగులకు కోరికోరని వరము.

25 ఏండ్ల అనుభవముగల మా యీసంస్థచే తయారై ఎందరికో 'పునర్జన్మ' ప్రసాదించి ఎందరో గొప్పగొప్ప డాక్టర్లు పొగడిన అద్భుత ఔషధ రాజము.

లక్ష్మి అండు కంపెని,
వాత్తేరు, ఆర్. యస్. పోస్టు.
బ్రాంచీలు
బ్రా ద్వే. P. B. 137 మద్రాసు.
గాంధీనగర్, బెజవాడ.





మీ వార్తాపత్రికలు కేటలాగులు, పుస్తకములు మొదలగునవి చిత్రించుటకు కావలసిన లైనుబ్లాకులు హాఫ్‌టోను బ్లాకులు, త్రైకలర్ బ్లాకులు మేము ఆధునిక ఎలెక్ట్రిక్ యంత్రముల సహాయముతో చేసి యిచ్చెదము. ఆంధ్ర దేశములో ఆంధ్రులచే బ్లాకుల చేయు పరిశ్రమాలయ మిది యొక్కటి మాత్రమే. ఆంధ్రులందరు ఆదరించ ప్రార్థితులు.

వివరములకు ధరలకు నేడే వ్రాయండి.

కుమార్ అండ్ కంపెనీ,
ఫొటో ఆర్టిస్టులు లైన్ అండ్ హాఫ్‌టోన్ బ్లాక్‌మేకర్స్, తెనాలి.

సంవత్సర చందా 3—0—0
అర్థ సంవత్సర చందా 1—10—0
విడి ప్రతి [24 పేజీలు] అణా

నవశక్తి కార్యాలయం,
గవర్నరుపేట, బెజవాడ.

నవశక్తి

ADVERTISE
IN
NAVASAKTI
The Leading Telugu
Socialist Weekly

నవశక్తి—రష్యా సంచిక

పత్రికాభిప్రాయాలు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ పక్షాన్ని, అపూర్వ ప్రభావముగా, ఏకైక ముగా దేశసేవ చేస్తూవున్న నవశక్తి పత్రిక అమూల్యమైన ఈ ప్రత్యేక సంచికను ప్రకటించడము ఆంధ్రావనికి గొప్ప ఉపకారము....

ఈ రష్యా సంచిక రాజకీయ ప్రియులకు మంచి పరిపుష్టి నివ్వటంలోను, యువజనాళిని ఉద్రూతి బూగించటంలోను సందేహంలేదు.

— ప్రజామిత్ర.

ఈ రష్యా సంచిక ద్వారా ఆంధ్ర పాఠకలోకానికి, ఆంధ్ర పారిశ్రామిక లోకానికి నవశక్తి సేవ చేస్తున్నది. దీనిలో ....చక్కని వ్యాసాలేగాక రష్యాలో స్వయముగా పర్యటనంచేసి వచ్చిన లక్ష్మణరావు పంపయుల ఉత్తమోత్తమ వ్యాసాలు కూడా ఉన్నాయి. ఇన్ని పేజీలువేసి, ప్రముఖుల వ్యాసాలను ఇన్నింటినీ నాల్గు అణాలకే ఆంధ్రులకు సమర్పించినందులకు వారి కృషికి అభివందనాలు.

— ప్రజాబంధు.

రష్యా సాహిత్యమంతా ఈ ఒక్క సంచికలో సంగ్రహ రూపంలోనే అయినా సమగ్రముగా నిరూపింపబడింది. ఆ ఉద్యమ చరిత్రను ప్రజల్లో ప్రచారం చేయడానికి కోసమై రచయితలందరూ తమ సర్వశక్తులూ వినియోగించి చక్కటి వ్యాసాలు ప్రచురించినారు.... క్రొత్తవారికి కూడా ఇది చాలా ఉపకరిస్తుందనడానికి ఆక్షేపణలేదు. సంపాదకుల శ్రమ ఏవిధముగాను వృథాకాలేదు. అందుకు వారిని అభినందిస్తున్నాము.

— ఆంధ్ర వారపత్రిక.

నవశక్తి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రికగా ప్రజాపితములో అద్భుత ప్రచారాన్ని చేస్తూవుంది. సరిగా సంవత్సరమైనా కాలేదు. కొన్ని సంవత్సరాలనుండీ వస్తూవున్న పత్రికలాగా ప్రత్యేక సంచికను ప్రచురించారు. సంచిక చక్కగా ఉన్నది. "100 పేజీలు" వేస్తాంటని వారు ప్రకటించినప్పుడే ఆశ్చర్యం కల్గింది. సామ్యవాద పత్రికలను ప్రకటనలుకూడా ఇవ్వరే అని భయం కూడా కల్గింది. 156 పేజీలు చూచేసరికి నిర్వాహకులను ఎలా అభినందించాలోకూడా తెలియలేదు. ఇందులోని వ్యాసాలు రష్యా జీవితాన్ని ప్రతిబింపజేస్తూ ఉన్నవి. రష్యాను గురించి తెలుసుకోవాలంటే ఈ సంచిక చదివితే చాలు.

— వాహిని.

Published by M. Chandrasekhara Rao } at Navasakti Press, Governorpet, Bezwada.
Printed by Tummala Venkata Ramiah

END OF ISSUE